సంపాదకీయం:

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అరబ్బులలో అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం ప్రచారము

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము చివరి వారిని మొదటివారితో కలిపే వాగ్దాత్త ప్రవక్త వాగ్దానము మేరకు సరిగ్గా పారసీయుల నుండి ప్రత్యక్ష్యమైనారు. అల్లాహ్ తఆలా (لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ) అను వాగ్దానమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక పుత్రుడు, ప్రతిరూపము ద్వారా పూర్తి చేయవలసి యుండెను. ఈ గొప్ప కార్యమును నిర్వహించుటకు ఒక వైపు అల్లాహ్ తఆలా తన సహాయ, సహాకార వాగ్దానము చేయుచు నేను నీ ప్రచారమును భూ అంచుల వరకు చేర్చుదునని నుడివెను. మరో వైపు వివిధ జాతులు, దేశములలో వారి ప్రచారము ప్రత్యేకంగా వ్యాపించు వార్తలు కూడ అందించెను. వారు అరబి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవకునిగా, నిజమైన అభిమానిగా, ఆధ్యాత్మిక పుత్రునిగా వచ్చి యుండి అతని అరబ్ జాతి, అరబ్ నగరముల గురించి వారికి వార్తలు అందక పోవడం ఎలా సాధ్యమగును. ఆయా విషయములను పఠించి మన విశ్వాసమును ప్రకాశవంతము చేసుకుందాం రండి.

### అరబ్బులలో ప్రచారమందించు, వారు విశ్వాసము ప్రకటించు శుభవార్తలు

అరబ్బులలో ప్రచారము ఆమోదము పొందు శుభవార్త:

ఒక సత్య స్వప్నమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "గత 25, 26 సం॥ల క్రితం నేనొకసారి స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక వ్యక్తి నా పేరు వ్రాయుచుండెను. అతడు సగం పేరు అరబ్బిలో వ్రాసెను. మరో సగం ఆంగ్లములో వ్రాసెను". (అల్‌హకమ్ 9 నం.32 తేది:10 సెప్టెంబర్ 1905 పుట 3 కాలమ్ యం.3)

క్రీ.శ.1905 సం॥లో హుజూర్ అలైహిస్సలాం 25, 26 సం॥ల క్రితం నాటి సత్యస్వప్నమును ప్రస్తావించినారు. అనగా ఇది క్రీ.శ. 1880 సం॥ నాటి విషయము.

అరబ్, అరబ్బేతరులలో సమానంగా వారి నామమునకు ఆమోదము లభించునని ఇందులో సంజ్ఞ గలదని తెలుస్తున్నది. హుజూర్ అలైహిస్సలాం ఈ క్రింది ఉపదేశము కూడ ఈ సత్స్వప్న వివరణలో వారిట్లు తెలిపిరి. "ప్రస్తుతం మనపై రెండు చాలా ముఖ్యమైన కార్యములు గలవు. అరబ్బులలో ప్రచారము ఒకటి, యూరప్‌నకు సంపూర్ణ నిదర్శనము అందించుట రెండవది. ఎందుకనగా అరబ్బులు అంతర్గతంగా ఒక హక్కు కలిగియున్నారు. అల్లాహ్ తఆలా ఒక సంస్థను స్థాపించినాడని తెలియనివారు చాలా మంది వుండవచ్చును. వారికి సచామారము అందించుట మన కర్తవ్యము. అందించనిచో పాపమగును. ఒక మానవున్ని దేవునిగా చిత్రీకరించి దేవుని నుండి దూరమైనందున యూరప్ వారి తప్పిదములను బహిర్గతము చేయుటకు వారి కూడ హక్కు కలిగియున్నారు".

(మల్ఫూజాద్ సంపుటి 2పుట 253)

✡✡✡

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 1 |
| పవిత్ర ఖుర్‌ఆన్ | 2 |
| హదీస్ | 3 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 4 |
| ప్రవచనములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ | 6 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఘన కార్యములు (ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి.) | 7 |
| సర్వ ధర్మ సమ్మేళన మహా సభలో ఇస్లాం ఘన విజయము. (కూర్పు– షేక్ ముహమ్మద్ జకరియ్యా ముబల్లిఘ్, నషర్ వ ఇషాఅత్.) | 21 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, జాన్ అలెగ్జాండర్ డూయిల ఆధ్యాత్మిక పోటి. యూరప్, అమెరికాలో ఇస్లాం వైభవ విజయ ప్రతిధ్వని. (కూర్పు:తాహిర్ అహ్మద్ తారిఖ్ నాయిబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా) | 29 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా వివిధ ధర్మాలపై ఇస్లాం విజయము. (కూర్పు: లయీక్ అహ్మద్ డార్ మురబ్బి సిల్‌సిలా నష్రో ఇషాఅత్ ఖాదియాన్) | 34 |
| హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము | 39 |
| పది బైఅత్ నిబంధనలు | 40 |


## ముహమ్మద్ సల్లంపై అవతరించిన శాసనము శాశ్వతమైనది

"అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్ధన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళును. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆంహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంధము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్‌ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్‌ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి." (అల్ హకమ్ 30 ఏప్రిల్ 1903)

# ఇమామ్ మహ్ది మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాతు వస్సలాం గొప్ప కార్యము

**తమ ప్రవక్తకు మార్గదర్శనము, సత్య ధర్మమునిచ్చి దాని ద్వార సర్వమతములను గెలుచుకొనుటకు పంపినది ఆ అల్లాహ్‌యే.**

**ఒక నిరాక్ష్యరాస్య జాతి వద్దకు దానిలో నుండియే ఒక వ్యక్తిని ప్రవక్తగా చేసి నియమించిన వాడు అల్లాహ్.**

**వారికి అల్లాహ్ ఆదేశాలను వినిపించును, వారిని పరిశుభ్రపరచును. వారికి గ్రంథమును, వివేకమును నేర్పును.**

وَاِذۡ قَالَ عِیۡسَی ابۡنُ مَرۡیَمَ یٰبَنِیۡۤ اِسۡرَآءِیۡلَ اِنِّیۡ رَسُوۡلُ اللّٰہِ اِلَیۡکُمۡ مُّصَدِّقًا
لِّمَا بَیۡنَ یَدَیَّ مِنَ التَّوۡرٰىۃِ وَمُبَشِّرًۢا بِرَسُوۡلٍ یَّاۡتِیۡ مِنۡۢ بَعۡدِی اسۡمُہٗۤ اَحۡمَدُ ؕ
فَلَمَّا جَآءَہُمۡ بِالۡبَیِّنٰتِ قَالُوۡا ہٰذَا سِحۡرٌ مُّبِیۡنٌ ۞٧ وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰی
عَلَی اللّٰہِ الۡکَذِبَ وَہُوَ یُدۡعٰۤی اِلَی الۡاِسۡلَامِ ؕ وَاللّٰہُ لَا یَہۡدِی الۡقَوۡمَ
الظّٰلِمِیۡنَ ۞٨ یُرِیۡدُوۡنَ لِیُطۡفِـُٔوۡا نُوۡرَ اللّٰہِ بِاَفۡوَاہِہِمۡ وَاللّٰہُ مُتِمُّ نُوۡرِہٖ وَلَوۡ
کَرِہَ الۡکٰفِرُوۡنَ ۞٩ ہُوَ الَّذِیۡۤ اَرۡسَلَ رَسُوۡلَہٗ بِالۡہُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡہِرَہٗ
عَلَی الدِّیۡنِ کُلِّہٖ ۙ وَلَوۡ کَرِہَ الۡمُشۡرِکُوۡنَ ۞١٠

(7)మరియమ్మ కుమారుడు ఏసు తన జాతితో ఇట్లనినది జ్ఞాపకము చేసుకొనుడు. ఓ ఇస్రాయిల్ సంతతి ప్రజలారా! నేను అల్లాహ్ వైపు నుండి మీ వద్దకు ప్రవక్తగా వచ్చితిని. నారాకకు పూర్వము అవతరింపబడిన (సందేశమైన) "తౌరాత్" ను దాని భవిష్యవాణులను నేను పూర్తి చేయుదును. నా తరువాత వచ్చు ఒక ప్రవక్త వార్త కూడ అందింతును. అతని పేరు అహ్మద్. ఆ ప్రవక్త స్పష్ట సాక్ష్యాధారాలతో వచ్చినపుడు "ఇది స్పష్టమైన మోసము" అనిరి. (8) అల్లాహ్‌ను అబద్దముతో ముడి వేసి అతనిని (అహ్మద్‌ను) ఇస్లామ్ వైపు పిలుచు వాని కంటే అన్యాయుడెవరుండ గలరు. అల్లాహ్ అన్యాయులకు ఎన్నడు మార్గదర్శనము చేయడు. (9) వారు తమ నోటి శ్వాసల నుండి అల్లాహ్ జ్యోతిని ఆర్పివేయుటకు ప్రయత్నిస్తున్నారు. అవిశ్వాసులు ఇష్టపడకున్నను అల్లాహ్ తాలా జ్యోతిని ప్రకాశింపజేస్తునే ఉండును. (10) అల్లాహ్‌కు సమానులుగా చేయువారు ఎంత అసహ్యించుకున్నను తమ ప్రవక్తకు మార్గదర్శనము, సత్య ధర్మమునిచ్చి దాని ద్వార సర్వమతములను గెలుచుకొనుటకు పంపునది ఆ అల్లాహ్‌యే. (సఫ్, 7-10)

یُسَبِّحُ لِلّٰہِ مَا فِی السَّمٰوٰتِ وَمَا فِی الۡاَرۡضِ الۡمَلِکِ الۡقُدُّوۡسِ الۡعَزِیۡزِ
الۡحَکِیۡمِ ۞٢ ہُوَ الَّذِیۡ بَعَثَ فِی الۡاُمِّیّٖنَ رَسُوۡلًا مِّنۡہُمۡ یَتۡلُوۡا عَلَیۡہِمۡ اٰیٰتِہٖ
وَیُزَکِّیۡہِمۡ وَیُعَلِّمُہُمُ الۡکِتٰبَ وَالۡحِکۡمَۃَ ٭ وَاِنۡ کَانُوۡا مِنۡ قَبۡلُ لَفِیۡ ضَلٰلٍ
مُّبِیۡنٍ ۞٣ وَّاٰخَرِیۡنَ مِنۡہُمۡ لَمَّا یَلۡحَقُوۡا بِہِمۡ ؕ وَہُوَ الۡعَزِیۡزُ الۡحَکِیۡمُ ۞٤ ذٰلِکَ
فَضۡلُ اللّٰہِ یُؤۡتِیۡہِ مَنۡ یَّشَآءُ ؕ وَاللّٰہُ ذُو الۡفَضۡلِ الۡعَظِیۡمِ ۞٥

(2) భూమ్యాకాశములలో నున్నదంతయు అల్లాహ్‌ను సుత్తించును. అతడు సర్వాధికారి, పరిశుధ్రుడు, సర్వ గుణ సంపన్నుడు. శక్తి వంతుడు, వివేకవంతుడు. (3) ఒక నిరాక్ష్యరాస్య జాతి వద్దకు దానిలో నుండియే ఒక వ్యక్తిని ప్రవక్తగా చేసి నియమించిన వాడు అల్లాహ్. ( అతడు నిరాక్ష్యరాసుడైనను) వారికి అల్లాహ్ ఆదేశాలను వినిపించును. వారిని పరిశుధ్రపరచును. వారికి గ్రంథమును, వివేకమును నేర్పును. వారు ఇంతకు పూర్వము స్పష్టమగు దుర్మార్గములో నుండిరి. (4) వీరే గాకా, వీరితో ఇంత వరకు కలియని మరొక జాతిలో కూడ అతడు ఇతనిని పంపును. అతడు శక్తిమంతుడు. వివేకవంతుడు. (5) ఇది అల్లాహ్ అనుగ్రహము. కోరిన వారికి ఒసంగబడును. అల్లాహ్ అపార దయామయుడు. (జుమా: 2-5)

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی
الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ ۪ وَلَیُمَکِّنَنَّ لَہُمۡ دِیۡنَہُمُ
الَّذِی ارۡتَضٰی لَہُمۡ وَلَیُبَدِّلَنَّہُمۡ مِّنۡۢ بَعۡدِ خَوۡفِہِمۡ اَمۡنًا ؕ یَعۡبُدُوۡنَنِیۡ لَا
یُشۡرِکُوۡنَ بِیۡ شَیۡـًٔا ؕ وَمَنۡ کَفَرَ بَعۡدَ ذٰلِکَ فَاُولٰٓئِکَ ہُمُ الۡفٰسِقُوۡنَ ۞٥٦

మీలో నుండి విశ్వసించువారిలో, పరిస్థితుల కనుకూలముగా కర్మలు చేయువారితో, ఇంతకు పూర్వపు మానవులను ఉత్తారాదికారులుగా నియమించిన విధముగా వారిని భూమిలో ఉత్తరాదికారులుగా నియమించునని అల్లాహ్ వాగ్దానము చేసి వున్నాడు. వారి కొరకు ఇష్టపడి ఎన్నుకొనిని ధర్మమును అతడు వారి కొరకు స్థిరపర్చును. వారి భయస్థితిని వారి కొరకు అతడు శాంతి స్థితిగా మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. దేనిని నాకు సమానముగాచేయరు. దీనిని తరువాత కూడ నిరాకరించువారు అవిధేయులలో పరిగణించబడుదురు. (నూర్: 56)

---

1) ఈ సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లంను గూర్చిన భవిష్యవాణిని గలదు. బర్‌బనాస్‌కు చెందిన బైబిల్‌లో నేటికి ఈ భవిష్యవాణి గలదు. క్రైస్తవులు ఈ బైబిల్‌ను విశ్వాసరహిత బైబిల్‌గా పేర్కొందురు. అయిన కూడ ఈ బైబిల్ పోప్ గారి గ్రంధాలయములో ఉన్నది. అంతేగాకా వారి విశ్వాసభరిత బైబిల్‌లో "ఫారీ ఖలీత్" ను గూర్చిన భవిష్యవాణి గలదు. "ఫారీ ఖలీత్" అనగా "ముహమ్మద్ " అని అర్థము. మొత్తానికి ఈ సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి పరోక్షముగా ప్రస్తవించగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి చాయను ప్రత్యక్షముగా ప్రస్తావించడం జరిగినది.

2) ఈ సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి చాయను గూర్చి ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చడం జరిగినది. ఆ భవిష్యవాణి ప్రత్యక్షముగా ఉన్నప్పటికి కూడ ప్రజలు వారిని ఇస్లాం వైపు ఆహ్వానించెదరు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ప్రపంచమును ఇస్లాం వైపుకు ఆహ్వానించిరి.

3) ఈసూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను వారి (స) అనుచరులు ఓ సందేశహరుడా! ఈ చివరి సమాజం వారు ఎవరు? అని ప్రశ్నించిన ఉల్లేఖనం వైపు శ్రద్ధను కల్పించడమైనది. అందుకు సమాధానముగా వారు (స) హజ్రత్ సల్మాన్ ఫారసి (ర) గారి భుజంపై తమ హస్తమును వేసి, " లౌ కానల్ ఈమాన్ ముఅల్లఖున్ బ్బి స్సురయ్యా లనా లహు రజులున్ అవ్ రిజాలున్ మిన్ హావులాయి" (బుఖారి) అనగా ఒకవేళ ఒక సమయంలో విశ్వాసం కృతికా నక్షత్రం వరకు వెళ్ళిన కూడా దానిని ఈ ఫార్సి వంశస్థులలో ఒక్కరు లేదా కొందరు వ్యక్తులు మరల క్రిందికి తీసుక వచ్చెదరు. ఇందులో వాగ్ధాత మహ్ది గూర్చిన భవిష్యవాణి గలదు. ✡✡

# ఇమామ్ మహ్ది మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాతు వస్సలాం గొప్ప కార్యము

**విశ్వాసము కృతికా నక్షత్రము వరకు చేరినను అనగా భూమిపై నుండి కనుమరుగైనను దానిని మసీహ్ మౌవూద్ తిరిగి తీసుకొచ్చును**

**మహ్దికి నాతో సమీప సంబంధముండును. అతడు క్రూరము, హింసంతో నిండియున్న ప్రపంచమును నీతి, నిజాయితితో నింపివేయును**

**మసీహ్ మౌవూద్ సిలువను పగల గొట్టును, పందులను సంహరించును, పన్ను విధానాన్ని రద్దు చేయును, దజ్జాల్‌ను నాశనము చేయును**

❁ عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ کُنَّا جُلُوْسًا عِنْدَ النَّبِیِّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ اِذْ نَزَلَتْ عَلَیْهِ سُوْرَةُ الْجُمُعَةِ فَلَمَّا قَرَأَ وَاٰخَرِیْنَ مِنْهُمْ لَمَّا یَلْحَقُوْا بِهِمْ . قَالَ رَجُلٌ مَّنْ هٰؤُلَآءِ یَارَسُوْلَ اللهِ؟ فَلَمْ یُرَاجِعْهُ النَّبِیُّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ حَتّٰی سَأَلَهٗ مَرَّةً اَوْ مَرَّتَیْنِ اَوْ ثَلَاثًا قَالَ وَفِیْنَا سَلْمَانُ الْفَارِسِیُّ قَالَ فَوَضَعَ النَّبِیُّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ یَدَهٗ عَلٰی سَلْمَانَ ثُمَّ قَالَ: لَوْ کَانَ الْاِیْمَانُ عِنْدَ الثُّرَیَّا لَنَالَهٗ رِجَالٌ مِنْ هٰؤُلَآءِ۔

హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో కూర్చోని ఉన్నాము. ఇంతలోనే వారి (స) పై జు:మా అధ్యాయము అవతరించినది. ఆ తరువాత వారు (స) "وَاٰخَرِیْنَ مِنْهُمْ لَمَّا یَلْحَقُوْا بِهِمْ" దాని అర్థం "కొందరు తరువాత వచ్చు వారు కూడ అనుచర వర్గంలో పరిగణించ బడుదురు, కాని ప్రస్థుతం వారు ఈ అనుచర వర్గంలో కలువ లేదు." పఠించగా, ఒక వ్యక్తి ఓ దైవ సందేశహరుడా! అనుచరుల స్థాయిన కల్గిన వారైనను, ఇంకా వీరిలో కలువని ఆ వర్గియులు ఎవరని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం సమాధానం ఇవ్వలేదు. అందుకు ఆ వ్యక్తి మూడు సార్లు ఈ విధముగానే ప్రశ్నించెను. ఉల్లేఖించు వారు ఇట్లు తెల్పిరి: ఆ సమూహంలో హజ్రత్ సల్మాన్ ఫార్సి (ర) గారు కూడ కూర్చోని యుండిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి (ర) భుజంపై తన చేతిని వేసి, ఒకవేళ విశ్వాసం కృతికా నక్షత్రం వరకు చేరుకున్నను అనగా భూమిపై నుండి కనుమరుగైనను, వీరి వంశస్థులలో నుండి కొందరు దానిని మరల తీసుక వచ్చెదరు. (అనగా చివరి వర్గీయులు అనగా పార్షి వంశస్థులు. వారిలో నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించును. వారిని విశ్వసించిన వారు అనుచర వర్గపు స్థానమును పొందెదరు.) (బుఖారి, కితాబు త్తఫ్సిర్ సూరాయే జుమా, వ ముస్లిం. హదీకతుస్వాలెహీన్ ఆధారముగా, హదీస్ నెం 941)

❁ عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ عَنِ النَّبِیِّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ قَالَ اَلْاَنْبِیَآءُ اِخْوَةُ الْعَلَّاتِ اَبُوْهُمْ وَاحِدٌ وَاُمَّهَاتُهُمْ شَتّٰی وَاَنَا اَوْلَی النَّاسِ بِعِیْسَی ابْنِ مَرْیَمَ لِاَنَّهٗ لَمْ یَکُنْ بَیْنِیْ وَبَیْنَهٗ نَبِیٌّ وَاِنَّهٗ نَازِلٌ فَاِذَا رَاَیْتُمُوْهُ فَاعْرِفُوْهُ فَاِنَّهٗ رَجُلٌ مَرْبُوْعٌ اِلَی الْحُمْرَةِ وَالْبَیَاضِ سَبْطٌ کَأَنَّ رَأْسَهٗ یَقْطُرُ وَاِنْ لَمْ یُصِبْهُ بَلَلٌ بَیْنَ مُمَصَّرَتَیْنِ فَیَکْسِرُ الصَّلِیْبَ وَیَقْتُلُ الْخِنْزِیْرَ وَیَضَعُ الْجِزْیَةَ وَیُعَطِّلُ الْمِلَلَ حَتّٰی یُهْلِكَ اللهُ فِیْ زَمَانِهِ الْمِلَلَ کُلَّهَا غَیْرَ الْاِسْلَامِ وَیُهْلِكُ اللهُ فِیْ زَمَانِهِ الْمَسِیْحَ الدَّجَّالَ الْکَذَّابَ وَتَقَعُ الْاَمَنَةُ فِی الْاَرْضِ حَتّٰی تَرْتَعَ الْاِبِلُ مَعَ الْاَسَدِ جَمِیْعًا وَالنُّمُوْرُ مَعَ الْبَقَرِ وَالذِّئَابُ مَعَ الْغَنَمِ وَیَلْعَبَ الصِّبْیَانُ وَالْغِلْمَانُ بِالْحَیَّاتِ لَا یَضُرُّ بَعْضُهُمْ بَعْضًا فَیَمْکُثُ مَا شَآءَ اللهُ اَنْ یَّمْکُثَ ثُمَّ یُتَوَفّٰی فَیُصَلِّیْ عَلَیْهِ الْمُسْلِمُوْنَ وَیَدْفِنُوْنَهٗ۔

హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. ప్రవక్తల పరస్పర అనుబంధము మరుతల్లి సోదరుల వలె ఉండును. అనగా తండ్రి ఒక్కడే అయినను తల్లులు వేరు, వేరు. ఇతర ప్రవక్తల కన్న మరియమ్మ కుమారుడైన ఏసుతో నాకు చాలా సన్నిహిత సంబంధము గలదు. ఎందుకనగా మా ఇరువురి మధ్యలో మరొక ప్రవక్త అవతరించ లేదు. (ఈ ఆధ్యాత్మిక సన్నిహిత సంబంధము వలన అతడు నా ప్రతి చాయగా తప్పక అవతరించును) ఒకవేళ మీరు అతని గూర్చి విన్నచో అతని రూపు రేఖల ఆధారముగా మీరు అతనిని గుర్తించుము. అతడు మధ్య స్థాయి ఎత్తును కల్గి యుండును. తెలుపు, ఎరుపు రంగుల కలయికలతో ఉండును. చక్కని తల వెంట్రుకలు, తడి చేయకున్నను తల నుండి నీరు కారుచున్నట్లు కనిపించును. అనగా వారి వెంట్రుకలు మెరుస్తుడడం వలన తల నుండి నీరు కారుచున్నట్లు తలపించును. అతడు ప్రకటితుడై సిలువను పగలుగొట్టును. అనగా క్రైస్తవ ధర్మపు కల్పిత సిద్ధాంతాలను ఖండించును. పందులను సంహరించును. అనగా పందుల తత్వం గల మానవుల నాశానానికి కారణమగును. వారి వలన క్రైస్తవ ధర్మ విజయాలు, చెడు స్వభావం గల వ్యక్తులు అంతరించిపోవును. ఇతర ధర్మాలపై గల పన్నులను రద్దు చేయును. అనగా వారి కాలంలో ధార్మిక యుద్ధాలు పరి సమాప్తి చెందును. వారి కాలంలో అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మమునకే ప్రీతి పాత్రుడై ఇతర ధర్మాలను ఆధ్యాత్మికముగా, ప్రపంచ పరంగా నాశనం చేయును. అసత్య మసీహ్ దజ్జాల్‌ను సంహరించును. వారి కాలంలో ఎంతగా శాంతి, సామరస్యములు ఏర్పడుననగా ఒంటే సింహంతో, పులి ఆవులతో, తోడేల్లు గొర్రెలతో మేత మేయును. పిల్లలు, పెద్దలు పాములతో ఆటలు ఆడకుందురు. మొత్తానికి అల్లాహ్ తాలా ఆదేశాను సారం అల్లాహ్ ఆశించినన్ని సంవత్సరాలు మసీహ్ భూమిపై జీవితం కొనసాగించును. ఆ తరువాత వారు పరమపదించెదరు. ముస్లింలు వారి జనాజ నమాజ్ చదువెదరు. వారిని చివరికి సమాధి చేయుదురు.

(అబూ దావూద్, కితాబుల్ ములాహిం, బాబ్ ఖురూజె దజ్జాల్, పుట 594. మసన్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 437. హదీకతు స్వాలెహీన్ ఆధారముగా హదీస్ సంఖ్య 945)

❁ عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ عَنِ النَّبِیِّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ قَالَ لَا تَقُوْمُ السَّاعَةُ حَتّٰی یَنْزِلَ عِیْسَی بْنُ مَرْیَمَ حَکَمًا مُقْسِطًا وَاِمَامًا عَدْلًا فَیَکْسِرُ الصَّلِیْبَ وَیَقْتُلُ الْخِنْزِیْرَ وَیَضَعُ الْجِزْیَةَ وَیُفِیْضُ الْمَالَ حَتّٰی لَا یَقْبَلَهٗ اَحَدٌ

హజ్రత్ అబీహురైర (ర) ఇట్లు ఉల్లేకించిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: మరియమ్మ కుమారుడైన ఏసు తన స్వభావ రీత్య న్యాయబద్ధుడైన న్యాయమూర్తిగా, సమన్యాయం కల్గిన నాయకుడిగా అవతరించనంత వరకు ప్రళయ కాలం రాదు. (అతడు ప్రకటితుడైన తరువాత) అతడు సిలువను పగల గొట్టును, పందులను సంహరించును, జిజియా పన్ను విధానాన్ని రద్దు చేయును, అతడు సంపదను పంచుటకు సిద్ధముగా నున్నను ఆ సంపదను తీసుకొను వారు ఎవ్వరు లేకుండును. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ ఫతన్. బాబ్ ఫిత్‌నతు దజ్జాల్ వ ఖురూజ్ మసీహ్ ఇబ్నే మరియం. వ ఖురూజ్ యాజూజ్ వ మాజూజ్. హదీకతుస్వాలిహీన్ ఆధారముగా హదీస్ సంఖ్య 949)

❁ عَنْ اَبِیْ سَعِیْدِنِ الْخُدْرِیِّ رَضِیَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ : اَلْمَهْدِیُّ مِنِّیْ أَجْلَی الْجَبْهَةِ أَقْنَی الْاَنْفِ یَمْلَأُ الْاَرْضَ قِسْطًا وَّعَدْلًا کَمَا مُلِئَتْ ظُلْمًا وَّجَوْرًا۔

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (ర) ఇలా ఉల్లేఖించిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: మహ్దితో నాకు సన్నిత సంబంధము ఉండును. వారి నొసలు కాంతి వంతముగా, వారి ముక్కు పొడువుగా, ఎత్తుగా ఉండును. వారి రాకకు పూర్వం అది అన్యాయము, అధర్మముతో నిండి ఉన్నట్లుగా, వారు భూమిపై న్యాయాన్ని, ధర్మాన్ని స్థాపించెదరు. (సునన్ అబూదావూద్ కితాబుల్ మహది. హదీఖతుస్వాలిహీన్ ఆధారముగా హదీస్ సంఖ్య 955) ✡✡

**నన్ను గుర్తించిన వారికి శుభములు చేకూరును**
**దైవ మార్గాలన్నింటిలోను నేను చివరి మార్గమును**
**అతని తేజస్సులోని చివరి వెలుగును నేను**
**నన్ను విశ్వసించని వారు దురదృష్టవంతులు ఎందుకనగా నేను లేని చోట అంధకారమే యుండును**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**మసీహ్ నామముపై ఈ భవదీయుడు పంపబడినాడు. తద్వారా సిలువ సిద్ధాంతాలను ముక్కలు ముక్కలు చేయబడును గాకా!**

నేను బరాహీనే అహ్మదియ్యాలో వివరముగా పేర్కొనట్లుగా ఈ భవదీయుడికి ఇతర సత్పురుషుల స్వాభావికంతో పాటు హజ్రత్ మసీహ్ స్వాభావికంతో కూడ ఒక ప్రత్యేక పోలికను అనుగ్రహించడమైనది. ఆ స్వాభావికపు పోలిక వలనే మసీహ్ నామముపై ఈ భవదీయుడు పంపబడినాడు. తద్వారా సిలువ సిద్ధాంతాలను ముక్కలు ముక్కలు చేయబడును గాకా!. కావున నేను వాస్తవానికి సిలువను పగలగొట్టడానికి, పందులను చంపడానికే పంపబడినాను. నా కుడి, ఎడుమలలో ఉన్న దైవదూతలతో నేను ఆకాశము నుండి అవతరించాను. అనుక్షణం నా వెన్నంటు ఉండే నా అల్లాహ్ నా కార్యములను సఫలీకృతం చేయుటకు సహృదయు లందరిలోకి వారిని పంపిస్తున్నాడు. ఇకపై కూడ పంపును. ఒకవేళ నేను మౌనంగా ఉన్నా, నా కలము వ్రాయటంను వీడిన కూడ నా వెంట వచ్చిన ఆ దైవదూతలు తమ కార్యమును కొనసాగిస్తూనే ఉంటారు. వారికి పెద్ద పెద్ద చర్చీలను కూలగొట్టి, మానవ ఆరాధన విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేయు కార్యము వారికి అప్పగించబడినది. (ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 11. అనుబంధము)

**దేవుడు నన్ను అవతార పురుషునిగా ఈ ప్రపంచమునకు అవతరింప జేసిన నాటి నుండి ప్రపంచములో ఒక గొప్ప విప్లవము కొనసాగుతంది.**

దేవుడు నన్ను అవతరింపజేసిన కార్యమేమనగా! దైవం మరియు అతని ప్రాణకోటిలో గల అనుబంధములో ఏర్పడిన వైశమ్యాలను దూరం చేసి, ప్రేమాభిమానాల అనుబంధాన్ని మరల స్థిరపర్చెదను. మరియు సత్యాన్ని అవలంభిస్తూ యుద్ధాలను అంతం చేసి సంధికి పునాది వేయుదును. ప్రపంచ కనులలో నుండి కనుమరుగైన ధార్మిక వాస్తవాలను మరల బహిర్గత మొనర్చెదను. తుచ్ఛ కోరికల క్రింద నలిగిపోతున్న ఆధ్యాత్మికతకు ఒక ఉదాహరణగా నిలుచుదును. అదే విధముగా మానవునిలో అంతర్లీనమై ప్రత్యేక శ్రద్ధను కనబర్చు లేదా దుఆల వైపు ఆసక్తిని పెంచుకున్నప్పుడు బహిర్గతమయ్యే దైవ శక్తులను, కేవలం మాటలలోనే గాకా నేడు కూడ బహిర్గతమొనర్చి వాటి వాస్తవికతను గూర్చి వివరించెదను. అన్నింటిని మించి ప్రపంచము నుండి కనుమరుగైన స్వచ్ఛమైన, తేజోవంతమైన మరియు అన్ని రకాల విగ్రహారాధనల నుండి పవిత్రమైన ఏకేశ్వరో పాసనంను మరల సమాజంలో శాశ్వతముగా సుస్థిర పర్చెదను. ఈ పనులన్ని నా శక్తి సామర్థ్యాలతో గాకుండా భూమ్యాకాశములలో సర్వ శక్తివంతుడైన దైవ శక్తులతోనే పూర్తియగును. ఒకవైపు అల్లాహ్ తాలా తన హస్తముల ద్వార నాకు శిక్షణనిస్తూ, తన సువార్తల ద్వారా నా హృదయంలో ఇలాంటి కార్యముల కొరకు నిలబడు ఉత్తేజమును కల్పించడంను నేను చూస్తున్నాను. మరో వైపు నా ఉపదేశములను ఆచరించుటకు సహృదయులను కూడ సిద్ధము చేయుచున్నాడు. అంతేగాకా దేవుడు నన్ను అవతార పురుషునిగా ఈ ప్రపంచమునకు అవతరింప జేసిన నాటి నుండి ప్రపంచములో ఒక గొప్ప విప్లవము కొనసాగడంను నేను చూస్తున్నాను. యూరప్, అమెరికాలలో హజ్రత్ ఈసాను దైవంగా భావించే ఎందరో ప్రజలు పరిశోధనలు జరిపిన తరువాత వారు ఆయా సిద్ధాంతాలను వీడుచున్నారు. తాత ముత్తాతల నుండి విగ్రహారాధన చేయువారు, దేవతలను పూజించు వారు, విగ్రహాలలో ఎలాంటి సామర్థ్యం లేదని గ్రహించ గలుగుచున్నారు. మరి కొందరికి ఆధ్యాత్మిక వాస్తవికత తెలియకున్నను కేవలం నామ మాత్రముగా ఆ పదాలను పట్టుకొని కూర్చున్నారు. కాని వారు వేలాది విధి విధానాలను, విగ్రహారధనలను వీడి, ఏకేశ్వరో పాసనపు ద్వారము వరకు చేరుకున్నారు. కొంత కాలం తరువాత దైవానుగ్రహము వలన వారిలోని అనేకులను ఒక అదృశ్య హస్తము ముందుకు నెట్టుచు స్వచ్ఛమైన, సంపూర్ణమైన ఏకేశ్వరో పాసనపు శాంతి ప్రదమైన గృహములోకి పరిపూర్ణమైన అభిమానం, దైవభీతి, వివేకంలతో అనుగ్రహింపబడి ప్రవేశింపజేయునని నేను విశ్వసిస్తున్నాను. ఇది కేవలం అంచనాలతో కూడిన విశ్వాసం కాదు. దైవ సువార్త ద్వారా నాకు శుభ సందేశమును అందించడమైనది. ఈ దేశములో అతి త్వరగా అనేక జాతుల వారిని ఒక జాతిగా మార్చుటకు, వారి మధ్య సఖ్యతను కుదుర్చుటకు, శాంతిని నెలకొల్పుటకు దైవ వివేకం తన కార్యరూపం దాల్చినది. జాతులన్ని తప్పకుండా ఒకే జాతిగా మారు ఒక రోజు తప్పక వచ్చుననే సువాసన ప్రతి ఒక్కరికి వస్తున్నది.

(లెక్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 181)

**విశ్వాసంను పటిష్ఠ పర్చుటకు మరియు దైవ ఉనికిని ఆధారాలతో ప్రజలకు చూపించుటకు నేను అవతరింపబడినాను.**

విశ్వాసంను పటిష్ఠ పర్చుటకు మరియు దైవ ఉనికిని ఆధారాలతో ప్రజలకు చూపించుటకు నేను అవతరింపబడినాను. ఎందుకనగా అన్ని జాతుల వారి విశ్వాసపు స్థాయి చాలా బలహీన స్థితికి పడిపోయినది. ప్రళయ కాలంను కేవలం ఒక గాథ వలే భావించుకొనుచున్నారు. ప్రతి ఒక్కరు తమ ఆచరణల ద్వారా ప్రపంచము మరియు గౌరవ మర్యాదలపై ఉన్న నమ్మకం, ప్రపంచ విలాసవంతమైన వస్తువులపై ఉన్న విశ్వాసం అల్లాహ్ తాలాపై, ప్రళయ కాలంపై ఏ మాత్రం లేదని నిరూపిస్తున్నారు. ప్రసంగాలు అధికముగా చేయుదురు, కాని వారి హృదయాలలో ప్రాపంచిక ప్రేమ నిండి యుండును. హజ్రత్ మసీహ్ కూడ యూదులను ఈ స్థితిలోనే పొందాడు. విశ్వాస బలహీనతల వలన యూదుల ప్రవర్తనలు అధమ స్థాయిలో ఉండెను. కావున విశ్వాసము, సత్యముతో కూడిన కాలం మరల తెచ్చుటకు, హృదయాలలో భక్తిని నెలకొల్పుటకు నేను పంపబడినాను. కావున ఈ కార్యములే నా ఉనికి ముఖ్య లక్ష్యాలని నాకు తెలుపబడమైనది. భూమ్యాకాశముల మధ్య చాలా దూరం ఏర్పడి నందున, మరల ఆకాశము నేలకు సమీపంలోకి వచ్చుటకు సిద్ధముగా ఉన్నందున నేను ఈ కార్యములను పున:రుద్దరించాలి. ఈ కార్యములను నెరవేర్చుటకే

నేను అవతరింపబడినాను. (కితాబుల్ బరియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 291, అనుబంధము)

"ధర్మ నిష్ఠాపరుల పక్షమును సిద్ధము చేయుట అనగా దైవభీతి గల వారిని ఒక సంస్థలో సమావేశ పరచుటయే ఈ బైఅత్ పరంపర ఉద్దేశము. ఇటువంటి నిష్ఠాపరుల ఒక పెద్ద సమూహము ప్రపంచముపై ప్రభావము చూపును. వారి ఐక్యత ఇస్లాం శుభము, గొప్పదనము, సత్ఫలితములకు కారణమగును. వారు ఏకత్వ కలిమాపై ఏకమైన శుభము వలన ఇస్లాం పవిత్ర, పరిశుద్ధ పనులకు త్వరగా ఉపయోగపడెదరు. సోమరి, లోభి, నిరుపయోగ ముస్లిం కాకూడదు. తమ విభేదము, అనైక్యత వలన ఇస్లాంకు ఘోర నష్టము జరిగినది. దాని అందమైన ముఖమునకు తన పాపిష్టి స్థితులతో మచ్చ అంటించిరి. ఇస్లాం అవసరాల పట్టింపు లేని నిర్లక్ష్యముగా మూలకు కూర్చున్న వృద్ధుల వలె కాకూడదు. తమ సోదరుల సానుభూతి పట్టదు. మానవ జాతి పట్ల ఎలాంటి ఉత్సాహము లేదు. వారు పేదలకు రక్షణగా నుండు జాతి సహాయకులు కావలెను. అనాథలకు తండ్రులుగా మారవలెను. ఇస్లాం కార్యములను నిర్వర్తించుటకు త్యాగ స్వభావము గల ప్రేమికుల వలె సిద్ధముగా నుండవలెను. వారి సాధారణ శుభములు ప్రపంచములో వ్యాపించవలెనని అన్ని విధాలా కృషి చేయవలెను. అల్లాహ్ ప్రేమ, మానవ సేవ, అల్లాహ్ పవిత్ర చెలిమ ప్రతి హృదయము నుండి వెలువడి ఒక చోట చేరి ఒక నది రూపంలో ప్రవహించునట్లు కనిపించవలెను......తన గొప్పతనమును బహిరంగపరచుటకు తన శక్తిని చూపుటకు అల్లాహ్ ఈ పక్షమును పుట్టించి, అభివృద్ధి పరచదలచెను. తద్వారా దైవ ప్రేమ, సంపూర్ణ పశ్చత్తాపము, పవిత్రత, నిజమైన పుణ్యము, శాంతి, సామర్థ్యము, మానవ సేవను వ్యాపింపచేయును. ఈ పక్షము అతని ప్రత్యేక పక్షమగును. తన ఆత్మతో వారికి శక్తినిచ్చును. వారిని మలినము నుండి శుభ్రపరచును. వారి జీవితములో పవిత్ర మార్పు కలిగించును. తను తన పవిత్ర భవిష్యవాణీలలో వాగ్దానము చేసినట్లు ఈ పక్షమును ఎంతో పెంచును, వేలాది సత్యవంతులను ఇందులో చేర్చును. తుదకు వారి ఆధిక్యత, శుభము చూపరులను ఆశ్చర్యపరచును. ప్రపంచ నలుమూలలలో తన కాంతిని వ్యాపింపజేయును. ఇస్లామీ శుభములకు ఆదర్శముగా నుందురు. అతడు ఈ పరంపర సంపూర్ణ అనుయాయులకు ప్రతి రకమైన శుభములో ఇతర పరంపర వారిపై విజయము నొసంగును. ఆమోదము, సహాయము అందించబడు వారు ప్రళయ దినము వరకు వారిలో జన్మింతురు. గొప్ప పోషకుడు ఇటులనే తలచెను. అతడు సర్వాధికారుడు కోరినదే చేయును. ప్రతి శక్తి, సామర్థ్యము అతనికే కలదు".

(తబ్లీఘె రిసాలత్ సంపుటి 1 పుట 150-155)

"నాలుకతో లాఇలాహ ఇల్లల్లాహ్ ప్రకటించుచు హృదయములో వేలాది విగ్రహాలు గుమికూడుట ఏకత్వ వాదము కాదు. ఎందుకనగా ఒకరు అల్లాహ్‌కివ్వవలసిన గౌరవము తన కార్యము, కుట్ర, మోసము, ఉపాయముకు ఇచ్చినచో, లేదా అల్లాహ్‌ను నమ్మవలసినంత ఒక మానవునిని నమ్ముట, లేదా అల్లాహ్‌కు సమానముగా తన మనస్సుకు గౌరవమిచ్చినచో ఇవన్ని సందర్భాలలో అల్లాహ్ దృష్టిలో అతడు విగ్రహారాధకుడగును. బంగారము, వెండి, రాగి లేదా రాయితో సిద్ధము చేసి, వాటిని నమ్ముట మాత్రమే విగ్రహారాధన కాదు, అల్లాహ్‌కు సత్సమానముగా గౌరవమివ్వబడు ప్రతి మాట, కార్యము కూడ అల్లాహ్ దృష్టిలో అన్యారాధనే అగును........మోక్షముతో కూడిన అంగీకారము లేదా మనము అంగీకరించాలని అల్లాహ్ కోరు స్వచ్ఛమైన ఏకత్వ వాదము ఏమనగా అల్లాహ్ ఉనికిని ప్రతి భాగస్వామి, విగ్రహము, మానవుడు, సూర్య చంద్రాదులు లేదా మన మనస్సు లేదా ఉపాయము, కుట్ర, మోసముతో పవిత్రమైనదిగా భావించవలెను. అతనికి ఎదురుగా ఎవరిని శక్తిమంతుడిగా ఊహించకూడదు. ఎవరిని ఆహారమిచ్చు వాడిగా నమ్మకూడదు. గౌరవమిచ్చువాడు, అగౌరవపర్చు వాడు అని ఎవరిని భావించరాదు. సహాయకుడు, ఆసరానిచ్చువాడిగా ఒప్పుకోకూడదు. మరొకటేమనగా తన ప్రేమను అతనికే అంకితం చేయవలెను. తన ఆశలను అతనితోనే ప్రత్యేకించవలెను. అతనితోనే భయపడవలెను. ఈ మూడు రకాల ప్రత్యేకతలు తప్ప మరో ఏకత్వ వాదము లేదు. **ఒకటి** ఉనికి పరంగా ఏకత్వము. అనగా అతని ఉనికి ముందు మిగతా వాటన్నిటిని శూన్యము, నాశనమగు, అవాస్తవమైనవిగా భావించవలెను. **రెండవది** లక్షణముల పరంగా ఏకత్వము. అనగా పోషణ, ఆరాధన లక్షణములను అతనికి మాత్రమే ఒప్పుకొనవలెను. బాహ్య రూపములో కనిపించుచున్న వివిధ పోషకులు, లబ్ధిచేకూర్చు వారిని అతనే ఏర్పరచిన వ్యవస్థగా నమ్మవలెను. **మూడవది** తన ప్రేమ, సత్యము, స్వచ్ఛత పరంగా ఏకత్వ వాదము. అనగా ప్రేమానురాగము మొ॥ ఆరాధన మర్యాదలలో ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా అంగీకరించక అతనికే అంకితమగుట." (సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలోంకా జవాబ్ - రూహానీ ఖజాయిన్ సంపుటి 12, పుట 349, 350)

"ఒక సారి దైవికముగా ఇట్లు జరిగెను. దురూద్ షరీఫ్ చదువుట అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుటలో ఒక కాలము వరకు నాకు చాలా ఆసక్తి యుండెను. ఎందుకనగా దైవ మార్గములు చాలా సూక్ష్మమైనవి. అవి నబీ కరీం సల్లం మాధ్యస్థము లేనిదే లభించవని నాకు నమ్మకముండెను. అల్లాహ్ కూడ ఇట్లు నుడివెను. "وَابْتَغُوْا اِلَيْهِ الْوَسِيْلَةَ" అప్పుడొక సుదీర్ఘ కాలము తర్వాత నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఇద్దరు కుండలు మోయువారు అనగా ఒకడు లోపటి దారి నుండి మరొకడు బయటి దారి నుండి నా ఇంట్లో ప్రవేశించిరి. వారి భుజాలపై జ్యోతి కుండలున్నవి. వారిట్లందురు. "هٰذَا بِمَا صَلَّيْتَ عَلٰى مُحَمَّدٍ"

(హఖీఖతుల్ వహీ, హాషియా పుట 128, రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 131 హాషియా)

"దురూద్ షరీఫ్ వలన.....నేనిట్లు చూచెదను. అల్లాహ్ శుభములు విచిత్ర జ్యోతి రూపములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు పోవును. అక్కడికి వెళ్ళి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యదలో కలిసి పోవును. అనంతరం అక్కడి నుండి వెళ్ళి అనంత కాలువలుగును. స్థోమత ప్రకారము ప్రతి భాగ్యునికి అందును. నిశ్చయముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధారముగా లేనిదే ఎటువంటి శుభము ఎవరికి లభించదు. దురూద్ షరీఫ్ ఏమిటి ? ఈ కాలువలు వెలువడే రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆస్థానమును కదిలించుటయే. అల్లాహ్ అనుగ్రహము, శుభమును పొందగోరువాడు అధికంగా దురూద్ షరీఫ్ చదవవలెను. తద్వారా ఆ అనుగ్రహములో కదలిక ఏర్పడును".

(అల్‌హకమ్ - దివి 28 ఫిబ్రవరి 1903, పుట 7)

"మానవుడు వాస్తవానికి బానిసే. యజమాని ఆజ్ఞాపించిన దానిని పాటించుటయే బానిస పని. కావున మీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభములను పొందగోరినచో తప్పక అతనికి బానిసలగుము. అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఇట్లు నుడివెను. "قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ" ఇక్కడ దాసులనగా బానిసలే, మానవులు కాదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బానిసగుటకు వారిపై తప్పక దురూద్ పంపుము. వారి ఏ ఆజ్ఞ పట్ల అవిధేయత వహించకుము. ఆజ్ఞలన్నిటిని పాటించుము".

(అల్‌బదర్ సంపుటి 2 నంబర్ 14, తేది 24 ఏప్రిల్ 1903, పుట 109)

# హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రవచనములు

ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్యా జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్యా జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నప్పుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్యా జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించు చున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము వెళ్లుచున్నాము. ఇప్పుడీ క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్యా జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్చర్యము కలుగును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్దీ తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చాత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు.

జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علیٰ کل شیءٍ قدیر అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నియమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్)

✡ ✡ ✡

# హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం ఘన కార్యములు

ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు.
అనువాదము: ముహమ్మద్ అక్బర్ ఉపసంపాదకులు తెలుగు వార పత్రిక బదర్

హుజూర్ గారు ఆలె ఇమ్రాన్ అధ్యాయము యొక్క 191వ సూక్తి నుండి 196 వ సూక్తి వరకు పఠించి, ఈ విధముగా తెలిపిరి. ఈ రోజు మీ ముందు నేను ప్రస్తావించే అంశం, నేను పఠించిన ఈ సూక్తులలో గలదు.

ఈ అంశం జమాఅత్‌తో ఎంతగా ముడిబడి యున్నదనగా, దానిని జీవన్మరణ పోరాటముగా చెప్పుకోవచ్చును. ఈ అంశంను నేను తెల్పినట్లుగా జమాఅత్ సభ్యులు అవగాహన చేసుకున్నచో దేవుని కృపానుసారం ప్రచారంలో మనకు చాలా మేలు కలుగును.

నేను చాలా ఆలోచించాను. చివరికి గ్రహించిన దేమనగా సత్యాన్ని ముక్కలు ముక్కలు చేసి ప్రపంచము ముందు పెట్టినచో దాని ప్రభావం ఒకే కేంద్రీకృతము వలె చూపదు. ఒక్కసారి గమనించండి! ఒకవేళ ఎంతో అందమైన ముక్కును కోసి, ఈ ముక్కు ఎంత అందముగా నున్నదో చూడమని అనినచో దాని అందమును ఎవరు అంగీకరించరు. అదే విధముగా ఒక అందమైన వ్యక్తి చెవిని కోసుకొని వెళ్ళి ఇతరులకు చూపుచు ఈ చెవి ఎంత అందముగా ఉన్నదో చూడుమని తెల్పినచో ఆ చెవి అందమును ఎవరు అంగీకరించరు, కాని అవయవాలన్ని కలసి ఉన్నచో వాటి ప్రభావం తప్పకుండా హృదయంపై పడును. కావున మనము హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానముల విషయంలో కూడ ఏకాభిప్రాయమును కల్గి యుండాలి. ఆ తరువాత హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం దైవం నుండే అవతరింపబడినాడా? లేదా? అనే సత్యాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

నేటి వరకు జమాఅత్‌లో ఈ విషయం పట్ల చాలా అశ్రద్ధను కనబర్చుడం, నన్ను కలిచివేస్తుంది. అంతేగాకా హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం కార్యముల పట్ల విశ్లేషన్మాతకముగా ఏనాడు ఆలోచించలేదు. మిర్జా గారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశమేమిటి ? అని ఎంతో మంది ఇతరులను అడుగుటను నేను కనులారా చూసాను.

మిర్జా గారు ఏ కార్యమును చక్కబెట్టారు ? అని ప్రశ్నించినపుడు, ప్రశ్నించే వారు సహజముగా ఆధ్యాత్మికముగా కాకుండ ప్రాపంచికముగా ఏదేని బలమైన ఆధారమును కొన్ని సందర్భాలలో ఆశిస్తుంటారు. లేదా మరికొందరు సమయానికి ముందే ఫలితమును తెలుసుకొనుటకు ప్రయత్నిస్తుంటారు. సమయము రాకున్నను ఫలితము ఎలా ఉండును? అని ప్రశ్నించెదరు.

ఏదేని కార్యమునకు ఒక సమయమును నిర్ధారించినప్పుడు, ఆ సమయం రాక ముందే దాని ఫలితమును ఆశించడం పొరపాటు అవును. వాస్తవానికి ఇలా ప్రశ్నించే వారు సహజముగా రెండు రకాల తప్పులు చేస్తుంటారు. అందులో వారు చేసే మొదటి తప్పు ఏమిటనగా వారు ప్రాపంచిక నిదర్శనమును ఆశిస్తుంటారు. ఉ దా।। వారు ఈ విధముగా ప్రశ్నిస్తుంటారు. ముసల్మానుల రాజ్యాలు ఎక్కడెక్కడ స్థాపించబడినాయి?, లేదా ఎంత మంది అవిశ్వాసులను హతమార్చారు?. ఎంత మంది ముస్లిమేతరుల రాజుల రాజ్యాలను ఓడించి స్వాధీనం చేసుకున్నారు?. ఈ విధముగా వారు వెండి, బంగారము లేదా శవాల గుట్టను చూడదల్చుకున్నారు. రెండవ పొరపాటు ఏమిటనగా వారు సమయం కాని సమయంలో ఫలితాలను ఆశిస్తుంటారు.

హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం ఏ కార్యమును సాధించినాడని మేము వారిని విశ్వసించాలని ప్రశ్నించేవారితో మేము తెల్పునది ఏమనగా కేవలం హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం గారే అవతార పురుషులు, ప్రవక్తలు కారు. వారి అలైహిస్సలాం కన్న ముందు కొన్ని వేల మంది అవతార పురుషులు ఈ ప్రపంచములోకి వచ్చారు. వారి అవతరణ గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంధాలలో పేర్కొనడం జరిగినది. సుమారు 24 మంది పేర్లు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు. అందులో ఇద్దరు, ముగ్గురును వీడి మరెవరిపై కూడ ఎలాంటి ధర్మశాసనం అవతరించబడలేదు.

ప్రవక్తలందరి జీవితమును మనము కూలంకుశంగా పరిశీలించినచో ప్రాపంచికముగా మనకు కనిపించని ఎన్నో అతి సూక్ష్మమైన ఆధ్యాత్మిక ప్రభావాలను వారు ఈ ప్రపంచములో వదిలి వెళ్లినట్లు మనకు ఆనవాళ్ళు లభించును. కాని క్షుణ్ణముగా వివేకంతో పరిశీలించినచో వారు ఒక గొప్ప ఆధ్యాత్మిక ఫలితమును చేకూర్చు నిదర్శనమును వదిలి వెళ్ళినారని అర్థమవుతుంది.

వాస్తవానికి ప్రవక్తల ఉదాహరణను చాలా కాలం వరకు వేచి ఉండి ఒక్కసారిగా కురిసే వర్షంను పోలినట్లుగా ఉండునని చెప్పుకోబడును. వర్షాలు లేనిచో కాళ్ళు చేతులు పగులుతుంటాయి, చెట్లు, మొక్కలు ఎండిపోతుంటాయి. కాని వర్షం కురియగానే స్వయంగా చేతులు సున్నితముగా తయారవుతుంటాయి. పచ్చదనం మొలకెత్తుతుంది. ఎన్నో చిత్ర విచిత్రాలు మనకు కనివిందు చేయును.

కావున ఫలాన ప్రవక్త ఆరంభకాలంలో ఏ కార్యమును చక్కబెట్టెనని ప్రశ్నించడం చాలా సున్నితమైన అంశం. విశ్వాసులు చాలా క్షుణ్ణముగా ఈ విషయాలపై అవగాహనను పెంచుకోవాలి. ఒకవేళ ఒక ప్రవక్త ఆరంభ సమయంలో ఒక వ్యక్తికి ప్రాపంచిక నిదర్శనము లభించనందున అతడు ఆ ప్రవక్తను తిరస్కరించినచో, అతి పెద్ద మార్పు, విప్లవం కనిపించని పక్షంలో అతడు ప్రవక్తలందరిని విశ్వసించడం వీడాలి. ఎందుకనగా ఒకవేళ అతని ప్రామాణికము సరైనదే అయినచో గత ప్రవక్తలను కూడ వారు పరిశీలించాలి. ఆ విధముగా వారిని కూడ వారు వదిలి వేయవలెను. కాని ముసల్మానులు ప్రవక్తలు సత్యవంతులని విశ్వసించెదరు, కావున ప్రవక్తల జీవితంను పరిశీలించి నప్పుడు అతి సూక్ష్మముగా పరిశీలించవలెను.

ఇప్పుడు హజ్రత్ మసీహ మౌవూద్ అలైహిస్సలాం కార్యములను నేను మీ ముందు ప్రస్తావించెదను. కాని వీటికన్న ముందు గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమిటనగా ప్రవక్తల ఆధ్యాత్మిక కర్తవ్యమే వారి ముఖ్య కార్యము. వాటిని గూర్చి నేను ఏమి ప్రస్తావించను. ఎందుకనగా ఒకవేళ నేను ఆధ్యాత్మిక కార్యమును ప్రస్తావించినచో ఒక అహ్మదియేతరుడు అది కేవలం మీ వాగ్దానము మాత్రమే, మేము ఎలా దానిని విశ్వసించగలమని ప్రశ్నించవచ్చును. ఉదా।। ప్రవక్త యొక్క ముఖ్యోద్దేశము దైవంతో మానవున్ని అనుసంధానం చేయడం. కావున మిర్జా గారు తమను విశ్వసించే వారిని అల్లాహ్‌తో అనుసంధానం చేసినారని నేను ప్రకటించినచో దానిని మేము ఎలా విశ్వసించగలమని ఒక అహ్మది

యేతరుడు ప్రశ్నించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించని వారు ఈ అంశంను ఏ విధముగా స్వీకరించగలరు. అందువలన నేను ఆయా ప్రస్తావనలను వీడుచున్నాను. కాని ఇతరులు స్వీకరించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ముఖ్యమైన అంశాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ కార్యము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ కార్యము మేమనగా, ఒక ప్రవక్త దేవుని నిదర్శనమును అతని సర్వ సుగుణాల ఆధారముగా నిరూపించును. ఈ కార్యములో ప్రవక్తలందరు భాగస్వాములే, దేవుడు గోప్యతను పాటించును. ప్రవక్తలు అతని లక్షణాల ద్వారనే అతని ఉనికికి నిదర్శనమును ప్రదర్శించెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన సమయంలో దేవుడు కూడ ప్రజల దుష్ట కర్మల వలన గోప్యమైపోయేను. ప్రజలతో ఏ మాత్రము సత్యానుబంధము లేనంతగా గోప్యమైనాడు.

హజ్రత్ మిర్జాగారు నిదర్శనమును ప్రదర్శిస్తూ, దేవున్ని తన పూర్తి గుణగణాలతో ప్రపంచమునకు పరిచయం చేసాడు. ఉదా॥ హజ్రత్ గారికి వారి అవతరణ ప్రారంభ కాలంలో ఒక దైవవాణి అందించడం జరిగినది. అదేమనగా “ ప్రపంచమునకు ఒక భయపెట్టు వాడు వచ్చెను, ప్రపంచము అతనిని స్వీకరించలేదు, కాని దైవం అతనిని స్వీకరించినది, ఎంతో గొప్ప నిదర్శనాలతో అతని సత్యాన్ని బహిర్గతము చేయును”.

తన చుట్టు ప్రక్కల వారికి కూడ తన గూర్చి తెలియని కాలంలో హజ్రత్ మిర్జా గారు ఈ దైవవాణిని ప్రచురించిరి.

ఇందులో ఎంత గొప్ప నిదర్శనము తెలుపబడినదో మీరే చూడండి, ఒక మానవుడు మరో మానవునిపై గల నమ్మకంతో ఇంత గొప్ప ఉపాయమును రచించ గలడా ?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు పూర్వమే ఈ దైవవాణి అవతరించినది. ఇందులో ఒక భవిష్యవాణి కూడ గలదు. అదేమనగా వారు అలైహిస్సలాం జీవించే యుందురు, అవతార పురుషుడనని వాగ్ధానము కూడ చేయుదురు. ఇందులో గల రెండవ భవిష్యవాణి ఏమిటనగా వారు అవతార పురుషడనని ప్రకటించుకోగానే ప్రజలు వారి అలైహిస్సలాం ని తిరస్కరించెదరు. మూడవ భవిష్యవాణి ఏమిటనగా, ప్రజలు కేవలం తిరస్కరించడమే గాకుండా చాలా పెద్ద ఎత్తున దాడులు కూడ చేయుదురు. నాలుగవ భవిష్యవాణి ఏమిటనగా దైవం వారి దాడులను అడ్డుకొనును. దాడులు చేయు వారిని శిక్షించును. ఐదవ భవిష్యవాణి ఏమిటనగా చివరికి వారి సత్యత బహిర్గతమును.

సమయం కన్న ముందు, అది కూడ బాహ్య పరిస్థితులన్ని వారికి భిన్నముగా ఉన్న సమయంలో దైవవాణిని ప్రకటించడం సాధారణ విషయం కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రారంభము నుండే ఆరోగ్యపరంగా చాలా బలహీనులు. కొన్ని సందర్భాలలో వారి అనారోగ్య స్థితిని చూసి వారి చుట్టు ప్రక్కల కుర్చున్న వారు హుజూర్ గారు చనిపోయారని భావించేవారు. అయినా కూడ వారు అవతారులుగా ప్రకటించు కొందురని, ప్రజలు వారిని తిరస్కరించి, వ్యతిరేకించెదరని ముందుగానే తెలుపటం అందరికి సాధ్యము కాదు.

వ్యతిరేకత మాటల వరకే పరిమితమై ఉండాలి. కాని హజ్రత్ మిర్జా గారి విషయంలో వ్యతిరేకతను గూర్చి అల్లాహ్ తాలా మూడవ భవిష్యవాణిలో తెలుపడం జరిగినది. ఆ వ్యతిరేకతను అడ్డు కోవడం కోసం అల్లాహ్ తాలాయే స్వయముగా ఎదురుకొనుటకు సిద్దముగా ఉండును. అనగా అత్యంత భయంకరమైన వ్యతిరేకతై ఉండవచ్చును. ఎన్నో రకాలుగా ఉండవచ్చును. ఎన్నో వర్గాల వారి నుండి ఈ వ్యతిరేకత ఎదురవును. దీని ద్వారా తెలిసినదేమనగా శత్రువులు కూడ చాలా పెద్ద ఎత్తున వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించెదరు. ఎన్నో రకాలుగా దాడులు చేయుదురు. అందుకు భిన్నముగా అల్లాహ్ తాలా వారికి తగిన రీతిలోనే సమాధానములు ఇచ్చును. చివరకి వ్యతిరేకులు వారి అలైహిస్సలాం పై ఎన్నో రకాలుగా దాడులు చేసిరి. ఈ వ్యతిరేకత ఎంతగా పెరిగినదనగా ఒక ప్రక్క ప్రభుత్వం వారి అలైహిస్సలాంని బందించి జైలులో పెట్టుటకు సిద్దము కాగా, మరో ప్రక్క అధికార దాహం కల్గిన మౌల్వీలు, ముల్లాలు వారి అలైహిస్సలాంని చుట్టు ముట్టి హతమార్చాలనే పన్నాగాలు వేయసాగిరి. సాధారణ ముస్లింలు కూడ వారి అలైహిస్సలాం పట్ల సానుభూతిని చూపించలేక పోయిరి. వారి అలైహిస్సలాంకి వ్యతిరేకముగా ఎత్తులు వేయసాగిరి. హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, ఇతర ధర్మాల వారందరు కలసి వారిని హతమార్చాలని వారి శక్తి సామర్ధ్యాల వరకు ప్రయత్నించిరి. వారిని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారు. వారిపై నిందలు మోపసాగిరి. వారి గౌరవ మర్యాదలు, కీర్తి, ప్రతిష్టలు, వారి దైవభీతి, పావనమైన జీవితంపై, వారి మంచి తనం, న్యాసముపై ఆరోపనలు చేయసాగిరి. అయినా కూడ చివరికి వ్యతిరేకులు వారి ప్రయత్నంలో విఫలమైనారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గౌరవం పెరుగుతూ పోయినది. నాలుగవ భవిష్యవాణి ఏమిటనగా వారి దాడులకు, ప్రతి దాడులు అల్లాహ్‌తాలా చేయును. చివరికి ఆ విధముగానే జరిగినవి. ఎవరు ఏవిధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దాడులు చేసిరో వారిని అల్లాహ్‌తాలా ఆ విధమైన దాడులతోనే పట్టుకొనెను. ఐదవ భవిష్యవాణిలో అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను నిరూపించుతానని పేర్కొనెను. అందుకు నిదర్శనముగా మనము ఈ జల్సాను చెప్పుకోవచ్చును. నేడు ప్రపంచములో వారిని విశ్వసించేవారు అధిక సంఖ్యలో గలరు. అమెరికా, ఆఫ్రికా, యూరప్, ఆసియా వంటి ఖండాలలోని అనేక దేశాలలో అహ్మదీయులు గలరు. నేడు ప్రపంచములో అహ్మదీయులు అల్ప సంఖ్యాకులుగా ఉన్నా కూడ అతి సల్ప ప్రయత్నముతోనే వారు అమెరికా వాసులను ముస్లింలుగా మార్చినంతగా, ప్రపంచములో ఉన్న సమారు 40 కోట్ల (నాటి ప్రకారం) మంది ముస్లింలు వారిని ముస్లింలుగా మార్చలేకపోవడం ఆశ్చర్యమును కల్గిస్తుంది?. నేడు ఒక అమెరికన్ ముస్లింకు భిన్నముగా వందల సంఖ్యలో అహ్మదీయ అమెరికన్ ముస్లింలు గలరు. అంతేగాకా ప్రపంచములోని కొన్ని దేశాలలో ఉన్న ముస్లింల కన్న అధికముగా అహ్మదీయులు ఒకే ప్రాంతములో నివసిస్తున్నారు. ఇది ఎంత గొప్ప నిదర్శనము. ఇంత భారి స్థాయిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను నిరూపించడం, ఇది నిదర్శనము కాదా?.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై “నేను నీ ప్రచారమును భూమండలపు అంచుల వరకు చేరవేయుదును” అనే దైవవాణి అవతరించినది.

కావున నేడు ప్రపంచములో చూసినచో అధిక ప్రాంతాలలో అక్కడి ప్రాంతీయులు గాకా కేవలం అహ్మదియులే మనకు

కన్పించెదరు. ముస్లింలు మనకు కనబడరు. దీనిని మించి వారి అలైహిస్సలాం ప్రచారం ప్రపంచ నలుమూలలకు చేరినదనడానికి మరో పెద్ద నిదర్శనం ఏమి ఉంటుంది.

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన పిదప 5 నుండి 7 గురు వ్యక్తులు వాగ్దానములు కూడ చేసిరి. ఉదా॥ జహీరుద్దీన్, అబ్దుల్లతీఫ్, మౌల్వీ ముహమ్మద్ యార్, అబ్దుల్లా తిమ్మాపూరి, నబి బక్ష్, వీరు తమను గూర్చి తాము ప్రచారం చేసుకున్న అవతారులు, వీరే గాకా చిన్న చితక స్థాయిలో కూడ అవతారులమని వాగ్దానము చేసినవారు చాలా మంది గలరు. కాని వారిలో ఎవ్వరిని వ్యతిరేకించ లేదు. వారికి ఇలాంటి స్థాయి లభించలేదు. అసత్య వాగ్దానము చేసేవారికి వ్యతిరేకత ఉండదని అలా వారు నిలబడి చూపిరి. అయినా కూడ వారు మిర్జా గారిని వ్యతిరేకిస్తున్నారు, కావున వారు సత్యవంతులు కారని నిర్ధారిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని వేల భావిష్యవాణులు గలవు. వాటిని వారి గ్రంధాలలో పేర్కొనిరి. మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా తన లక్షణాలను బహిర్గత పర్చినాడు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి**
**రెండవ కార్యము**

అవతార పురుషులు కార్యచరణను నిర్వహించు ఒక సంఘమును ఏర్పాటు చేస్తారు. మన జమాఅత్ యొక్క బలహీనతలు ఆర్ధిక పరంగా, సంఖ్యా పరంగా మనకు కనిపించును. కాని అందుకు భిన్నముగా వారు నిర్వహించే విశృత కార్యచరణను చూసినచో, జమాఅత్ అహ్మదియ్య చేస్తున్న సేవలను మరే జాతి చేయలేరని వారు స్వీకరించకుండా ఉండలేరు. కార్యాచరణను కొనసాగించు జమాఅత్ కేవలం అహ్మదియ్య జమాఅతే అని అహ్మదియేతరులు పత్రికలలో ఆవేధనను వ్యక్త పరుస్తుంటారు. రష్యా, ఫ్రాన్స్, హాలెండ్, ఆస్ట్రేలియా, అమెరికా, ఇంగ్లాండ్ మొ॥ దేశాలలో మన జమాఅత్ పరంగా ఇస్లాం ప్రచారం కొనసాగుచున్నది. హిందువులలో కూడ ధనవంతులు గలరు. ఒకవేళ వారు చందా ఇవ్వదలచినచో మన అహ్మదీయులందరు కలసి సంవత్సారమునకు చెల్లించు చందాను కేవలం వారిలో ఒక్కరే చెల్లించగలరు. ఇలాంటి వారు ఒక్కరిద్దరు మాత్రమే కాదు, చాలా అధిక సంఖ్యలో ఉన్నారు. అయినా కూడ హిందువు లందరు కలసి మల్కాన ప్రాంత వాసులపై దాడి చేసిరి. ఆ సమయంలో మన ముబల్లిఘ్ అక్కడికి చేరుకోగానే వారందరు పారిపోయిరి. ఆ సమయంలో దిల్లీలో “సంధి చేసుకుందాము రండి” అనే హిందు ముస్లింల ఒక సమావేశము నిర్వహించబడినది. ఆ సమావేశమును నిర్వహించు వారులో హకీం అజ్మల్ ఖాన్ గారు, డాక్టర్ అన్సారి గారు, మౌల్వీ ముహమ్మద్ అలి గారు, మౌల్వీ అబుల్ కలాం ఆజాద్ గారు ముస్లింల వైపు ప్రాతినిథ్యం వహించగా, శ్రద్ధానంద్ వంటి మొ॥లగు వారు హిందుల వైపు నుండి ప్రాతినిథ్యం వహించిరి. మనపట్ల ముస్లిం పండితుల (ఉలమాల) ధోరణి ఎల్లప్పుడు ఒకేలా ఉంటుంది. అందుకే నిర్వాహకులు మనలను కూడ ఆహ్వానించ దలచగా అహ్మదీయులు ఎందుకు మనమే సందికి సంబంధించిన నిబంధనలను వ్రాసుకుందామని ముస్లిం పండితులు (ఉలమాలు) సమాధానం ఇచ్చిరి. అందుకు శ్రద్ధానంద్ గారు అహ్మదీయులు కూడ ఈ ప్రాంతములో సేవలందిస్తున్నారు కావున వారిని కూడ ఆహ్వానించినచో బాగుటుందని తెల్పిరి. ఫలితముగా నా తరపున ఒక ప్రతినిధిని పంపమని హాకీం అజ్మల్ ఖాన్, డాక్టర్ అన్సారి, మౌలానా అబుల్ కాలం ఆజాద్ ల నుండి నాకు టెలిగ్రామ్ వచ్చినది. అందుకు నేను మన వారిలో కొందరిని ఆ సమావేశమునకు పంపుతూ, సంధి చేసుకునే సమయంలో మల్కాన వారిని గూర్చిన ప్రస్తావన తప్పకుండా వచ్చును, అప్పుడు హిందువులు హిందువలే, ముస్లింలు ముస్లింలవలే జీవనం కొనసాగించెదరు కావున ఈ విషయంలో చర్చించ వలసిన అవసరం లేదని హిందువులు సమాధానం ఇచ్చెదరు. ఆ సమయంలో మీరు హిందువులు 20 వేల మల్కానులు మత భ్రష్టులను చేసారు, కావున మమ్ము 20 వేల మంది మల్కానులను కల్మాను చదువుకోనిచ్చే అవకాశమును కల్పించుము. అప్పుడే ఆ నిబంధనలను మేము అంగీకరించి సందికి ఒప్పుకొందుము, లేనిచో ఒక మల్కాన కూడ కల్మా చదువకుండా మిగిలినచో మేము అక్కడి నుండి వెళ్ళిపోమని సమాధానం ఇవ్వమని నేను మన వారికి నచ్చజెప్పి పంపినాను. ఆ తరువాత మన వారు సమావేశంలో చేరుకోగానే ముందుగా ఈ విధముగానే వారు ప్రశ్నించడం ప్రారంభించిరి. నేను తెల్పినట్లుగానే వారు సమాధానంను ఇచ్చుచుండిరి. దాంతో మౌల్వీలు అహ్మదీయులతో మాకు పనేమిటి, వారి వదిలి వేయండి, మన ఇరు వర్గాలు కలసి సంధి కుదుర్చుకుందాము రండని హిందువులను మౌల్వీలు ప్రేరేపించ సాగిరి. దాంతో శ్రద్ధానంద్ గారు మీరు 5 పదుల సంఖ్యలో ఉన్నా మాకు ఎలాంటి అభ్యతంరం లేదు. కాని అక్కడ ఒక్క అహ్మదీయుడు ఉన్నా కూడ ఈ సంధి కుదురదని, అహ్మదీయులను ముందుగా ఆ ప్రాంతము నుండి వెడలగొట్టుము. ఆ తరువాతయే సంధి గూర్చి ఆలోచించెదమని సమాధానం ఇచ్చెను.

మొత్తానికి అహ్మదీయుల కార్యదీక్షత గూర్చి అహ్మదియ్యత్‌ను స్వీకరించని వారికి, ఇస్లాం శత్రువులకు కూడ తెలిసిపోయినది. దైవానుగ్రహం వలన ధార్మిక ప్రపంచములో మన జమాఅత్ ఒక చెరగని ముద్రను వేసుకున్నది. దాంతో ప్రపంచీకులందరు జమాఅత్ పట్ల భయము కల్గియున్నారు. ఇదంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ వలనే సాధ్యమైనది. వారి ఈ కార్య దీక్షతను ఎవరు కూడ తిరస్కరించలేరు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి**
**మూడవ కార్యము**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మూడవ కార్యమేమనగా, అల్లాహ్ తాలా యొక్క లక్షణాలను గూర్చి ప్రజలలో గల విభిన్న కథనాలను వారు సంస్కరించి వాస్తవమును ప్రపంచము ముందు ఆధారలతో నిరూపించిరి. ధార్మిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత గల ఉనికి కేవలం దైవానిదే. అయినా కూడ అతని ఉనికిని గూర్చియే ముసల్మానులలో మరియు ఇతర ధర్మాల వారిలో అనేక రకాల అంధవిశ్వాసములు గలవు. వివేకం స్వీకరించని ఎన్నో విషయాలను వారు ప్రస్తావించడం జరుగుతుంది, వాటి వలన ప్రజలు దేవుని వాస్తవ ఉనికినే విశ్వసించలేక పోవుచున్నారు. ఈ దురదృష్ట వాతావరణమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

అల్లాహ్ తాలాను గూర్చి ఈ తప్పుడు కథనాలు వ్యాపించడం జరిగినది. (1) ప్రత్యక్ష మరియు పరోక్ష అన్యారాధనలలో ప్రజలు మునిగిపోయారు. (2) కొందరు ఏకముగా అల్లాహ్ తాలా శక్తులను గూర్చి అవి పరిమితమైన శక్తులుగా భావించుచుండిరి. అతడు సర్వశక్తి వంతుడనే విషయమును వారు అంగీకరించ లేక పోవుచున్నారు. అంతేగాకా యంత్రాలు నడిచిన విధముగానే దేవుని

ద్వారా ఈ ప్రపంచ కార్యములు నడుస్తున్నాయని భావించుచుండిరి. (3) మరి కొందరు ఏకముగా ఈ విశ్వము స్వయంగా ఏర్పడినది. ఇది చాలా పురాతనమైనదని విశ్వసించు చుండిరి. దేవుని పని కేవలం కలపడం, విడగొట్టడం మాత్రమే, అంతకు మించి ప్రపంచముతో అతనికి ఎలాంటి సంబంధము లేదని కూడ వారు భావిస్తుండిరి. కొందరు ముస్లింలు కూడ వారి ఈ ఆలోచనలకు బలైపోయిరి. (4) కొందరు ఏకముగా దేవుని కరుణా స్వభావంనే తిరస్కరించుచుండిరి. అందుకే వారు దేవునిలో కరుణా స్వభావం లేదు, ఒక వేళ ఉన్నచో అది న్యాయ బద్ధతకు వ్యతిరేకమైనదని ప్రచారం చేయుచుండిరి. (5) మరి కొందరు దైవ మహాత్యములను పనికి మాలినవిగా పరిగణించుచుండిరి. వారు దేవుని మహాత్యములను కేవలం కొన్ని వేల సంవత్సారాల వరకే పరిమితము చేసారు. అంతేగాకా దేవుని శక్తులన్ని కేవలం ఆ పరిమిత సంవత్సారాల వరకే పని చేస్తాయని విశ్వసించడం ప్రారంభించారు. ఒకవేళ ఈ విశ్వాసము కొన్ని లక్షల సంవత్సారాల క్రితం ఏర్పడినదని తెల్పినచో ఆ విషయమును విశ్వసించెదరు కాని దేవుని శక్తులను మాత్రం ఆ పరిమిత వ్యవధి వరకే భావించుచుండిరి. (6) మరి కొందరు దేవుని మహిమలను తప్పుగా చిత్రీకరించుచు, దేవుడు అబద్ధము ఆడునని, దొంగతనం చేయునని, ఒకవేళ అలా చేయడని తెల్పినచో అలా అయినచో దేవుడు సర్వ శక్తిమంతుడు కాదని విశ్వసించేవారు కూడ ఈ ప్రపంచములో గలరు. (7) మరి కొందరు దేవుడు సృష్టి ధర్మమును ప్రారంభించిన తరువాత నిరుపయోగముగానే ఉంటాడని భావించసాగిరి. అందువలనే ప్రార్థించడం వృధా అని ప్రచారం చేస్తుంటారు. ఒకసారి దేవుని సృష్టి ధర్మము ప్రారంభమైన పిదప ఫలాన కార్యము ఆ విధముగా జరుగవలెనని నిశ్చయించు కున్నచో అలాగే జరుగును, కాని దుఆలు చేయడం వలన ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించెదరు. దుఆల వలన ఆ సృష్టి ధర్మములో ఎలాంటి మార్పు సంభవించదు. (8) అంతేగాకా దేవుడు ఇన్ని లక్షణాలను కల్గి యున్నప్పుడు వాటినన్నింటిని ఒకేసారి ఏవిధముగా కార్యరూపంలో దాల్చుననే విషయం ఏ ఒక్కరికి కూడ అర్థం కాకుండ ఉండెను. కఠినంగా శిక్షించే లక్షణము, అనుగ్రహించు లక్షణములు గల దేవుడు, ఏ విధముగా ఒకే సమయంలో ఈ రెండు లక్షణములను ప్రదర్శించగలడని అర్థం చేసుకోలేక పోవుచుండిరి. అంతేగాక వారు మానవునిలో క్రోదం, లోభితనం ఉన్నవనినచో విశ్వసించెదము కాని, దేవునిలో క్రోదం, కరుణ రెండు ఎలా ఉండునో అర్థం కావడం లేదని వారు ఉదాహరణలు ఇవ్వసాగిరి. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా రెండు భిన్నమైన గుణాలను ఒకే చోట ప్రస్తావించబడడం వలన వారు ఆశ్చర్యమునకు గురి అవుచుండిరి. (9) కొందరు, దైవం అన్ని చోట్ల, అన్ని వస్తువులలో ఉన్నాడని ప్రచారం చేయగా, మరి కొందరు మాత్రం కేవలం దేవుడు ఒక ఆస్థానంపై కూర్చొని యున్నాడు. దానిపై నుండే అధికారమును చెలాయించునని తెలుపుచున్నారు. (10) దేవుని గూర్చి ఎవరికి శ్రద్ధ లేకుండెను. అయినా కూడ ఎవరి గృహమైన లేదా భవనమైన నిర్మానుష్యంగా ఉన్నచో ఆయా చోట్లలో కేవలం దేవుడే ఉన్నాడని, లేదా ఏ వ్యక్తి వద్దనైన ఏమియు లేకున్నచో అప్పుడు కేవలం అతని వద్ద దేవుడు ఒక్కడే ఉన్నాడని నమ్మడం ప్రారంభించారు. దీని అర్థం దేవుడు కేవలం ఒంటరిగానే ఉంటాడని భావిస్తున్నారు. దేవుని ప్రేమను పొందాలనే ఆలోచన, అభిమానం రెండు కనుమరుగై పోయాయి. జిన్నాతులు, దెయ్యాలతో కలుసుకోవడాలు, చేత బడులు, పూజలు పురస్కారాల వైపు ఆసక్తిని కల్గి యుండిరి గాని, దేవుని ప్రీతిని పొందాలనే ఆలోచన మాత్రం ఏ ఒక్కరికి లేకుండెను.

ఈ విభేధాల కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి, ఈ దుష్కార్యముల నుండి ధర్మమును పరిశుద్ధ పరిచిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుని ఉనికి విషయంలో ఒక ప్రత్యేక కార్యమును చేసి చూపిరి. అదేమనగా, ప్రజల శ్రద్ధను దేవుని వైపు మళ్ళించెను. వారిలో దేవుని స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను స్థిరపర్చిరి. కొన్ని లక్షల మందిని దేవుని ప్రీతిని పొందువారిగా తీర్చిదిద్దిరి. వారిని గూర్చి తెలియని వారి శ్రద్ధను కూడ వారు దేవుని వైపు మళ్ళించిరి. వారి వాగ్దానమునకు పూర్వంలో వారిలో ఈ శ్రద్ధ ఏ మాత్రం లేకుండెను.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**
**నాలుగవ కార్యము**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిచూపిన నాలుగవ కార్యము ఏమనగా వారు పవిత్ర ఖుర్ఆన్ యొక్క వాస్తవికతను బహిర్గతపర్చిరి. ఈ దైవ గ్రంధమును గూర్చి ప్రజలలో ఉద్భవించిన తప్పుడు ఆలోచనలను వారు ఖండించి రి. దైవవాణిని గూర్చి ఎన్నో అనుమానాలు ప్రజలలో కలుగసాగెను. ప్రజలలో రేకెత్తిన ఆలోచనలు ఈ విధముగా గలవు.. (1) దైవవాణి దేవుని నుండి లేదా దెయ్యం నుండి అవతరించును. (2) దైవవాణి కేవలం ప్రవక్తలపై మాత్రమే అవతరించును. (3)దైవ వాణి పదాలలో కాకుండ కేవలం హృదయంలో ఉన్న కాంతి వలనే గ్రహించిన విజ్ఞానాన్నే దైవవాణి అంటారు. (4) మరి కొందరు ఏకముగా దైవవాణి, స్వప్నములు రెండు మేధస్సుతో ప్రభావితమై ఉన్నవే. (5) మరికొందరు పదాలలో దైవవాణి అవతరించినచో దాని అర్థం వారి మేధస్సు వృద్ధి చెందినదని భావం. (6) మరి కొందరు దైవవాణి ముగిసినదని ఇకపై ఎవ్వరిపై అవతరించదనే తప్పుడు ఆలోచనలను కూడ కల్గి యున్నారు. ఈ విధమైన మరికొన్ని అంశాలలో వారు ధార్మిక సిద్ధాంతాలకు భిన్నమైన కథనాలను ప్రచారం చేసిరి. వాటినన్నింటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సవరించిరి.

(హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ఆధారముగా ఆకాశవాణిలోని రకాలను గూర్చి వివరిస్తు ఇలా తెల్పిరి: ఆకాశవాణి రెండు రకాలుగా ఉండును, ఒకటి సత్యవాణి , రెండవది అసత్యవాణి. ఇందులో కూడ రెండు రకాలు గలవు. ఒకటి దైవవాణి, రెండవది దెయ్యపు వాణి. దైవవాణిలో వారు (అ) ఎన్నో రకాలను పేర్కొనిరి. ఉదా॥ ప్రవక్తలపై అవతరించు సందేశం, దైవజనులపై అవతరించు సందేశము, విశ్వాసులపై అవతరించు సందేశం, అవిశ్వాసులపై అవతరించు సందేశం, ప్రతి ఛాయగా అవతరించు సందేశం. మొ॥నవి. అదే విధముగా దెయ్యపు వాణిలలో కూడ రకాలు గలవు. మనో వాంచల వలన కల్గే వాణి, వివేకవంతులకు కల్గే వాణి, మేధస్సు మలినము కావడం వలన కల్గే వాణి, అంతేగాకా మేధస్సు మలినము కావడం వలన వచ్చే స్వప్నాలు, కోరికలు, ఆకాంక్షలు మొ॥నవి వాటిని గూర్చి వివరించిరి.)

**పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం**

దైవగ్రంథాలలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్‌పైనే అధికముగా తప్పుడు ఆలోచనలు ప్రజలలో వ్యాపించాయి. హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం వాటిని కూడ దూరం చేసిరి.

(1) ఉదా॥ కొందరు పవిత్ర ఖుర్‌ఆన్ లో మార్పులు, చేర్పులు జరిగినవని, కొన్ని భాగాలు ప్రచురించబడలేదని తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి. వాటిని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

(2) రెండవ తప్పుడు ప్రచారం పవిత్ర ఖుర్‌ఆన్ గూర్చి ఏమి జరిగినదనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక భాగము ఆచరణ యోగ్యము కాదని భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందుకు సమాధానంను చాలా వివేకంతో ఇచ్చిరి. వారు ఏ ఏ సూక్తులను ఆచరణయోగ్యము కాదని ప్రచారము చేయసాగిరో వాటి వాస్తవికతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడమర్చి తెల్పిరి. ఫలితముగా శత్రువులు కూడ ఆ వాస్తవమును ఎంతో ఆశ్చర్యముతో స్వీకరించిరి. ఈ విధముగా వారు నిరూపించిన ఆధారముగా చివరికి పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ సూక్తి కూడ రద్దుచేయబడినది కాదని విమర్శకులు కూడ అంగీకరించిరి.

(3) పవిత్ర ఖుర్‌ఆన్ విషయంలో ప్రజలలో ప్రచారము జరిగిన మూడవ తప్పిదము ఏమిటనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని వాస్తవాలన్ని గత కాలంలోనే పూర్తి అయినవి. భవిష్యత్తును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏమిలేదని ఆలోచించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి రచనల ఆధారముగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములు కేవలం గతం వరకే పరిమితము కావు. నేడు కూడ ఆ గ్రంథము నుండి ఎన్నోవిషయాలు బహిర్గత మవుచున్నవి. ఇక ముందు కూడ బహిర్గతమవునని నిరూపించిరి.

(4) ప్రజలకు కల్గిన నాలుగవ పొరపాటు ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల విషయాలు క్రమబద్ధముగా లేవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి పొరపాటును కూడ సవరించిరి.

(5) ముస్లింలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్ లోని భావాలు సరిగా లేవని, అవి పదే పదే పేర్కొనబడ్డాయనే ఆలోచనలు కల్గినవి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలా అనవసరముగా పదే పదే ఒకే అంశం పేర్కొనబడలేదని నిరూపించిరి.

(6) పవిత్ర ఖుర్‌ఆన్ గుణపాఠం నేర్పడం కొరకే గత ప్రవక్తల స్మృతులను పేర్కొనడం జరిగినదని ముస్లింలు భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవి కేవలం గుణపాఠం కొరకే పేర్కొనబడలేదని వాటిలో కూడ ముస్లిం సమాజాన్ని గూర్చి భవిష్యవాణులు గలవని నిరూపించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వాక్యాల రూపంలో పేర్కొనినట్లుగానే రాబోయే కాలంలో అలాంటి సంఘటనలు ఎదురవుతాయని అందుకు వారి ఘటనలను ఎంచుకొని తెలుపడం జరిగినదని తేల్చి చెప్పిరి.

(7) ముస్లింలలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాక్యలన్ని చరిత్రకు భిన్నముగా ఉన్నవని సందేహాలు కలిగినవి.

అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సర్వజ్ఞానుడని, అతడు వివరించిన విషయాలే సత్యవంతమైనవని ప్రపంచానికి తేల్చి చెప్పిరి.

(8) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కొన్ని సంధర్భాలలో అతి చిన్న విషయాలను గూర్చి తెలుపడం జరిగినది. అలా తెలుపడం వలన మానవుని విజ్ఞాన, వివేకములు, మేథస్సు యొక్క పెరుగుదలలో నష్టము వాటిల్లునని ప్రజలు అభిప్రాయం పడుచుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏ విషయమును కూడ వృధాగా తెలుపలేదు. ప్రతి విషయం ఎంతో ప్రావీణ్యతతో కూడిన విషయములని నిరూపించిరి.

(9) మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల వాగ్ధానాలు చాలా వరకు నిరాధారమైనవని, వాటిని ఆధారాలతో నిరూపించలేమని తప్పుడు ప్రచారం చేయుచుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తాలా యొక్క గ్రంథమని, అందులో పేర్కొనబడిన విషయాలన్నింటిపై విశ్వాసంను కల్గి యుంటామని ప్రకటించు కుంటారు. అందులో అవసరం రాని విషయాలు ఎన్నో ఉన్నాయని వాటిని మేము ఎలా విశ్వసించగలమని తెల్పుచుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాగ్ధానములన్నియు ఆధారాలతో కూడినవేనని, అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ తన ప్రతి వాగ్ధానమునకు ఒక ఆధారమును తానే స్వయముగా చూపునని, ఈ వ్యత్యాసమే పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంథాలకు గలవని తెల్పిరి.

(10) ప్రజలు నమ్మకాన్ని కల్గిన విషయాలను పవిత్ర ఖుర్‌ఆన్ రద్దు చేస్తుంది, ప్రజల ఆలోచనలకు అందని విషయాలను వివరిస్తుందని ప్రజలు తమ అభిప్రాయమును కల్గి యుండిరి. వారి ఈ చెడు అభిప్రాయమును కూడ వారు అలైహిస్సలాం దూరం చేసిరి. అంతేగాకా పవిత్ర ఖురాన్ ఒక్కటే దేవుని కార్యములను, మానవ స్వభావంను గూర్చి చాలా విపులీకరంగా వివరిస్తుందని, వాటి ప్రాముఖ్యతను వెల్లడిస్తుందని తెల్పిరి. అంతేగాకా దైవ గ్రంథములో పేర్కొనబడిన విషయాలు మానవుని స్వభావంలో ఆది నుండే ఉన్నాయని కూడ ఆధారాలతో నిరూపించిరి. కావున పవిత్ర ఖుర్‌ఆన్ వివేకవంతమైన విషయాలను ఖండిస్తుందనేది అవాస్తవము. దేవుని వాక్యములు, దేవుని కర్మలు ఏనాడు భిన్నముగా ఉండవు.

(11) పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్లేషించడంలో చాలా వరకు పొరపాట్లు చేసిరి. వారు విశ్లేషించుటకు ఏర్పాటు చేసుకున్న నిబంధనలు ఊహాకందని రీతిలో గలవు.

(12) పవిత్ర ఖుర్‌ఆన్ హదీసులపై ఆధారడి యున్నదని ప్రజలు ఒక తప్పుడు నమ్మకాన్ని కల్గి యుండిరి. అంతేగాకా హదీసులు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను రద్దు చేయగలవని కూడ విశ్వాసాన్ని కల్గి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ తప్పిదమును వారు ఇలా దూరం చేసిరి: "పవిత్ర ఖుర్‌ఆన్ న్యాయధికారి. హదీసులు ఖుర్‌ఆన్‌కు అనుగుణముగా ఉండును. పవిత్ర ఖుర్‌ఆన్‌కు అనుకూలంగా ఉన్న హదీసులనే మేము విశ్వసించెదము. అలా లేనిచో మేము వాటిని అంగీకరించము. అంతేగాకా హదీసులు కూడ సృష్టి ధర్మానికి అనుకూలంగా ఉన్నప్పుడే మేము వాటిని విశ్వసించెదము. ఎందుకనగా దేవుని కర్మలు మరియు అతని వాక్యములలో ఏనాడు విభేదాలు ఉండవు.

(13) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కేవలం పెద్ద పెద్ద విషయాలను గూర్చియే వివరించడం జరిగినది. గుణగణాలు, జీవనశైలినిగూర్చిన సమాజపు విషయాలు ఏమియు ఇందులో లేకుండెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ ఒక సంపూర్ణ గ్రంథమని, అందులో ఆధ్యాత్మికత, ప్రాపంచిక, జీవనశైలి, రాజకీయం, గుణగణాలు అన్నింటిని గూర్చి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు కావలసిన మార్గాలన్నియు అందులో ఉన్నాయని, వాటన్నింటిని నేను మీకు చూపెదనని కూడ వారు తెల్పిరి.

(14) పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు కేవలం తాత్కలికమైనవే, అవి నాటి అరబ్బుల స్థితిగతులను ఉద్దేశించి

బోధింపబడినవి. కావున నేటి కాలానికి అనుగుణముగా వాటిని మార్చుకోవాలని కొందరు తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఆలోచనలను అన్నింటిని ఖండించిరి. పైగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు సరైనవని, అవి తాత్కాలికము కావని, ఆ గ్రంధము తెలుపే విషయాలు వివిధ సమయాలకు అనుగుణంగా ఆదేశాలుగా భావించవలెనని వారు అలైహిస్సలాం తెల్పిరి.

(15) పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం ఒక శాసన గ్రంధము వలె భావించుచుండిరి. రోజు వారి కార్యక్రమాలకు అనువైనదిగా భావించలేకుండిరి. ఫలితముగా దాని పారాయణం వైపు గాని, లేక దాని అర్థంను గ్రహించుట వైపు ప్రజలలో శ్రద్ధ తగ్గిపోయినది. అంతేగాకా అందమైన ఒక గుడ్డ సంచిలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను మడిచిపెట్టి జాగ్రతగా దాచుకోవడం. లేదా కేవలం పదాలను మాత్రమే చదువుకొనుచు సంతోషించడం మాత్రమే జరుగుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను బోధించడమే మానివేసిరి. చివరికి ఆ దైవగ్రంధపు అనువాదమును కూడ చదువే వారు లేకుండిరి. అనువాదము కొరకు విశ్లేషణలే ఆధారము. కాని ఆ కాలంలో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఖ్యాతిని పవిత్ర ఖుర్‌ఆన్‌కు అందించిరి. అనువాదమును కూడ పఠించాలని వారు పదే పదే సూచించిరి. వారి కన్నా ముందు పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం న్యాయస్థానాలలో ప్రమాణం చేయుటకే ఉపయోగించు చుండిరి. లేదా మరణించిన వారిపై పఠించేవారు. లేదా ఒక అందమైన తొడుగును తొడిగి పరిశుభ్రముగా అలమారిలో భద్రపరిచేవారు.

కవులు అల్లాహ్ తాలాపై, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని పొగుడుతు ఎన్నో కవితలు వ్రాసారు, కాని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పొగుడుతు ఒక్క కవిత్వం కూడ రాయలేకపోవడం ఆశ్చర్యమును కల్గించడం లేదా?. కేవలం హజ్రత్ మిర్జా గారే మెట్టమొదట పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి ఒక పద్యమును వ్రాసిరి.

జమాలో హుస్నె ఖుర్‌ఆం నూరే జాం నె ముసల్మాం హై,
ఖమర్ హై చాంద్ ఔరోంకా, హమారా చాంద్ ఖుర్‌ఆం హై.

ప్రజలు అల్లాహ్ తాలాను కొనియాడదలచినచో వారికి పద్యాలు లభించును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కీర్తి ప్రతిష్టలను పాడదలచినచో వారికి పద్యాలు లభించును. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌ను కొనియాడ దలచినచో వారికి మాత్రం పద్యాలు లభించవు. ఎంతో కఠినత్వం గల శత్రువైనను చివరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యాలును చదువేవారు. పైగా మిర్జా గారు చెడ్డవాడైనను, పద్యము మాత్రము చాలా ఉత్తమముగా వ్రాసెను అని అంటూ ఉండేవారు. మరల వారి పద్యాలను చదువే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను కృతికా నక్షత్రం నుండి తీసుక వచ్చారని ఈ విధముగా నిరూపితమైనది.

**దేవదూతలను గూర్చి తప్పుడు అభిప్రాయం**

దైవదూతలను గూర్చిన తప్పుడు అభిప్రాయాలను దూరంచేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన 5వ కార్యమును కూడ నెరవేర్చిరి.

1), మానవ అంతర్గత శక్తులను కొందరు దేవదూతలుగా భావించుకునేవారు. దేవునికి దేవదూతల అవసరం ఎందుకు వచ్చును. అని ప్రశ్నించుకునే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు ఊహా రూపంలో ఉండరని, వారు ఈ ప్రపంచ వ్యవస్థలో ఒక ప్రయోజనం చేకూర్చు ఉనికి గల వారని తెల్పుచూ వారి అనుమానాలను కూడ దూరం చేసిరి.

2), దేవదూతలు కూడ మానవుల వలే నడుస్తూ, పరుగెడుతూ, తమ బాధ్యతలను నెరవేర్చుదురని ప్రజలు భావించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు కేవలం ప్రభావ శక్తితో పనులు చేయుదురు కాని ప్రాంతాలు మార్చుకుంటూ పనులు చేయరని నిరూపించినారు.

3), దేవదూతలు కూడ తప్పిదాలు చేస్తారనే ఆలోచనలు కూడ మానవులు ఆలోచించసాగిరి. ఆధమ్ సంఘటనను గూర్చి ఈ విధముగా చెప్పుకొనుచున్నారు. ఆధమ్‌ను పుట్టించవలసిన అవసరం ఏమిటని దేవదూతలు అల్లాహ్‌ను ప్రశ్నించినారు. అదే విధముగా కొందరు దేవదూతలు ప్రపంచములోకి వచ్చి వ్యభిచారి ప్రేమలో పడిపోయినారని, అందుకు వారిని అల్లాహ్ తాలా శిక్షించి, చాఏ బాబుల్ వద్ద నేటికి బందించి ఉన్నాడని కథలు చెప్పుకుంటున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలపై చేయబడిన ఆరోపణలన్నింటిని దూరం చేసి వారి పవిత్రతను కొనియాడిరి.

4) మరి కొందరు ఏకముగా దేవదూతలను పనికిమాలిన ప్రాణులుగా భావించుచుండిరి. అంతేగాకా గొప్ప గొప్ప చక్రవర్తులు తమతో పాటు కొందరిని వెంట పెట్టుకున్నట్లే, దేవుడు కూడ దేవదూతలను వెంట పెట్టూకున్నాడని కథలు చెప్పుకునేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కథనాలను ఖండిస్తూ, ఈ ప్రపంచ వ్యవస్థలన్నియు వారి ఆధీనంలో నడుస్తున్నాయని, అంతేగాకా, వారు తమ కర్తవ్యముగా మానవుని హృదయాలలో సత్కార్యములు చేయు కోరికలను కల్గించెదరని, మరియు మానవుడు వారితో అనుబంధమును కొనసాగించినచో వారి ఆధ్యాత్మిక విజ్ఞానం వృద్ధి చెందునని తెలుపడమైనది.

**ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను కూడ వారు దూరం చేసిరి**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన 6వ కార్యము ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను దూరం చేయడం.

1). ప్రవక్తలను గూర్చిన మొదటి తప్పుడు భావం ఏమిటనగా, సున్నీ ముస్లింలు దైవజనులను, సూఫీలను, వారికి సంబంధించిన కొన్ని వర్గాల వారిని తప్ప మిగిలిన వారిని అనగా ప్రవక్తలను అగౌరవంగా తలచుకునేవారు. కొందరు అనుమానంను మాత్రమే వ్యక్త పర్చేవారు, కానీ కొందరు తెలిసి కూడ ప్రవక్తలు పాపములు చేసినారని ప్రచారం చేసేవారు, అలా ప్రచారం చేయడంను కూడ వారు పాపంగా భావించేవారు కాదు. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంను గూర్చి మూడు చోట్ల అబద్ధం ఆడినట్లు ప్రచారం చేసేవారు. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం దొంగతనం చేసినాడని సగర్వంగా తెలుపుకునేవారు. హజ్రత్ ఇల్యాస్ అలైహిస్సలాం దేవునితో కోపగించు కున్నట్లు ప్రచారం చేసేవారు. దావూద్ అలైహిస్సలాం ను గూర్చి వారు మరొకరి భార్యపై వ్యామోహం పడినట్లు , ఆమెను సొంతం చేసుకొనుటకు ఆమె భర్తను యుద్ధానికి పంపి యుద్ధములో మరణించుటకు కారణమైనట్లు అతి దారుణంగా తెలుపేవారు. వారి ఈ జబ్బు కేవలం పూర్వపు ప్రవక్తల వరకే పరిమితం గాకుండా మన ప్రవక్త, ఆధమ్ సంతానానికే కారకుడు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

గారిపై కూడ ఆరోపణలు చేయడం ప్రారంభించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ ఆలోచనలన్నియు, కథనాలన్నియు వాస్తవం కాదని, అందుకు తగిన ఆధారాలు లేవని, ప్రవక్తలు తప్పిదాలు చేయరని నిరూపించడం జరిగినది.

2), ప్రవక్తలను గూర్చిన రెండవ తప్పుడు కథనం ఏమిటనగా, ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటనగా ఒకవైపు ప్రవక్తలు పాపులని ప్రచారం చేస్తూనే మరోవైపు ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు అని మరో అభిప్రాయమును కల్గి యుండడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను విజ్ఞాన అంశంగా పేర్కొనడం జరిగినది. అంతేగాకా ప్రవక్తలతో అప్పుడప్పుడు పొరపాట్లు జరగాలని కూడ వారు నిశ్చయముగా తెల్పిరి, ఎందుకనగా ఆ తప్పిదాల వలన వారిపై అవతరించే సువార్త వాణి వారు స్వయముగా ఏర్పాటు చేసినది కాదు, అల్లాహ్ తాలా నుండి అవతరించబడినదని ప్రజలకు తెలియును.

మరో విషయం ఏమిటనగా ప్రవక్తల నుండి తప్పిదాలు జరగవు, అల్లాహ్ తాలాయే వారి నుండి కావాలని తప్పిదాలు జరిపిస్తాడు. ఫలితముగా ప్రవక్త యొక్క స్థాయి పెరుగును. అందుకు ఉదా॥ హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం యొక్క స్వప్నం. వారి అలైహిస్సలాం కి తన కుమారుడిని వదించుచున్నట్లు స్వప్నంలో చూపినప్పుడు దాని అర్థం తన కుమారుడిని నిజముగా వదించడం కాదు. ఒకవేళ కుమారుడిని వదించుటయే అసలు అర్థమైనచో, కుమారుడిని వదించుచున్నప్పుడు అల్లాహ్‌తాలా మరల ఎందుకు నివారించెను.

3). మూడవ తప్పిదము ఏమనగా, ప్రవక్తలు ప్రళయకాలంన చేయు సిఫార్స్ గూర్చి, ఇవి రెండు భాగాలు. మొదటి భాగము, మనము ఏమి చేసినను తప్పులేదు. మన తప్పులన్ని ంటిని గూర్చి ప్రవక్తలు సిఫార్స్ చేసినప్పుడు అల్లాహ్ తాలా వాటినన్నింటిని మన్నించివేయును. పాప విముక్తులను చేసి మోక్షమును ప్రసాదించును అనే అభిప్రాయమును కల్గి యున్నారు. ఈ విషయంపైనే ఒక కవి ఇలా తెలుపెను.

**ముస్తహిఖ్-ఏ- షిఫాఅత్ గునాc గారాc అంద్**

అనగా షిఫాఅత్ చేయబడుటకు అసలైన అర్హులు పాపత్ములు మాత్రమే.

రెండవ భాగము: మరి కొందరు పై వారికి భిన్నమైన అభిప్రాయమును కల్గి యున్నారు. అనగా సిఫార్స్ చేయుంచుకోవడం కూడ ఒక విధమైన అన్యారాధనయేనని, ఇలా సిఫార్స్ చేయించుకునే వారంటే అల్లాహ్‌తాలా ఇష్టపడడని భావిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ రెండు సిద్ధాంతాలను రద్దు చేసిరి. అంతేగాకా సిఫార్స్ యొక్క వాస్తవికతను వారు ఈ విధముగా వివరించిరి. సిఫార్స్ అనునది ఒక ప్రత్యేక సమయంలో మాత్రమే చేయబడుతుంది. అది కూడ అల్లాహ్ తాలా ఆదేశాను సారమే చేయబడుతుంది. అందుకే సిఫార్స్ చేయబడుననే అభిమతంపైనే నమ్మకం పెంచుకొని తప్పులు చేయడం సరికాదు. మానవుడు తన శక్తి సామర్థ్యములతో పూర్తిగా ప్రయత్నం చేసినా కూడ విముక్తిని పొందలేని సమయంలో అల్లాహ్ తాలా సిఫార్స్ చేయమని ప్రవక్తలను ఆదేశించును. మానవుడు కూడ సిఫార్స్ చేయబడుటకు కూడ అర్హతను సాధించుకోవాలి, అంతేగాని ఆ అర్హతను కోల్పోకూడదు. ఎందుకనగా షఫి అనగా జంట అని అర్థం. కావున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో అనుబంధమును ఏర్పరుచుకోనంత వరకు సిఫార్స్ ద్వారా క్షమించబడలేము. సిఫార్స్‌ను విగ్రహారధన తో సమానంగా భావించేవారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ అధికారికముగా సిఫార్స్ చేసినచో, అనగా ఒక వేళ సిఫార్స్ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా చేసినచో అది అన్యారాధనగా భావించబడును. కాని ఇక్కడ అతని ఆదేశాను సారమే సిఫార్స్ చేయబడునని అల్లాహ్ తాలా స్వయముగా తెలుపుచున్నాడు. అనగా మేము స్వయముగా అనుమతినిచ్చి ప్రవక్తల నుండి ఈ పనిని చేయించెదము. అప్పుడు ప్రవక్త సిఫార్స్ చేయును. ఈ చర్య అన్యారాధాన క్రిందికి ఏ మాత్రం రాదు. ఇందులో దేవునితో సమానమైన భావన రాదు, అతని గుణాలు ఇతరుల నుండి కనుమరుగు కావు.

4). ప్రవక్తలను గూర్చి మరో తప్పుడు అభిప్రాయము ఏమిటనగా, ప్రత్యేకించి ముస్లింలు ఏసు క్రీస్తు ప్రవక్తను గూర్చి భిన్నాభిప్రాయాలు కల్గియున్నారు. ఏసు క్రీస్తు జీవితమంతయు తప్పిదాలతో నిండి యుండున్నట్లుగా చేసారు. ప్రజలు కూడ వారిని గూర్చి అపోహలలో మునిగి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటినన్నింటిని దూరం చేసిరి.

అన్నింటికన్న ముందు ఏసు క్రీస్తు జననంను గూర్చి ప్రథమ ఆరోపణ చేసిరి. ఏసు క్రీస్తు జననం మానవ జననం కన్న అత్యంత ఉన్నతమైనదని ముస్లింలు, ముస్లిమేతరులు అందరు విశ్వసించ సాగారు. అంతేగాకా వారు దేవుని ఆత్మతో జనించారని, దేవుడు అతనితో సంభాషించేవాడని, ఈ విధముగా వారికి సమానముగా మరొకరు లేరని కూడ ప్రజలు నమ్మకాన్ని కల్గియుండేవారు. వారి ఈ ఆలోచనలు అన్యారాధనకు దారులు తెరచినవి. ప్రవక్తలందరిలో దేవుని ఆత్మ ఉంటుందని, అందరితో దేవుడు మాట్లాడుతాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తేల్చి చెప్పిరి. అంతేగాకా ఏసుక్రీస్తు అక్రమ సంతానికి చిహ్నమని వాదించే యూదుల నోరు మూయించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో వారిని గూర్చి ప్రత్యేకముగా దైవాత్మ గలవాడని, దైవము అతనితో సంభాషించునని తెలుపడమైనదే గాని, వాస్తవానికి ప్రవక్త లందరు దైవాత్మ కలవారని, వారితో దేవుడు సంభాషణలు కొనసాగించాడని కూడ తేల్చి చెప్పటం జరిగినది. పవిత్ర ఖుర్ఆన్‌లో సులైమాన్ ప్రవక్త అవిశ్వాసుడు కాదని పేర్కొనడం జరిగినది. అంత మాత్రమునే సులైమాన్ ప్రవక్త గాకుండా మిగిలిన వారందరు అవిశ్వాసులని దాని అర్థం కాదని కూడ వారు అలైహిస్సలాం నిరూపించిరి. వారు అవిశ్వాసుల కోవకు చెందిన వారని వారిపై ఆరోపణలు చేసినందునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా వారిపై గల ఆరోపణలను ఖండించెను. ఇతర ప్రవక్తలపై ఇలాంటి ఆరోపణలు చేయబడలేదు కావున వారి విశ్వాసంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో చర్చించ బడలేదు. ఖండించ బడలేదు. (సయ్యద్‌నా హజ్రత్ ముస్లే మౌవూద్ (రెండవ ఖలీఫాగారు) రజియల్లాహ్ అనుహూ ఏసు క్రీస్తు గూర్చి ముస్లింలలో, ముస్లిమేతరులలో ఉన్న తప్పిదాలనన్నింటిని విపులంగా చర్చించిరి).

**మహత్యములను గూర్చి తప్పుడు సిద్ధాంతాలు**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఏడవ కార్యమేమనగా మహత్యములను గూర్చి గల చెడు అభిప్రాయాలను వారు అలైహిస్సలాం సవరించిరి. ప్రాపంచీకులు మహత్యములను రెండు రకాలుగా విభజించుకొనిరి. ఒకరు మహత్యమునలు పూర్తిగా వ్యతిరేకించే వారు. మరి కొందరు ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారు. మహత్యములను పూర్తిగా

వ్యతిరేకించేవారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆధారాలను చూపడమే గాకుండా, వారు స్వయముగా వారి ద్వారా బహిర్గతమయ్యే మహత్యములను కూడ వారికి చూపించి వారి నోరును శాశ్వతముగా మూసివేసిరి.

ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారికి మహత్యము ఒక అదృశ్య శక్తి వలన బహిర్గతమయ్యే ప్రక్రియ పేరు అని, ఆ అదృశ్య శక్తి ప్రదర్శనను తిలకించుటకు, అపారమైన సామర్థ్యము ఉండాలని కూడ తెల్పిరి. అంతేగాకా వారు అలైహిస్సలాం విశ్వసనీయమైన మహత్యములకు ఈ క్రింది నిబంధనలను వివరించిరి. 1) దైవ గ్రంథములో పేర్కొనబడిన మహత్యము లేదా అసాధారణమైన చారిత్రక నిదర్శనాలు గల మహత్యములు. 2) చూడడానికి ఆశ్చర్యమును కల్గించిన కూడ అవి దైవ సాంప్రదాయమునకు విరుద్ధమైనవి కాకూడదు. ఉదా॥ ఈ ప్రపంచములో ఏ మృతజీవి కూడ సజీవం కాదని దేవుడు తెల్పుచున్నప్పుడు, ఫలానా ప్రవక్త, ఫలానా దైవజనుడు మృత జీవులను సజీవం చేసేవాడని పేర్కొనడం పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశానికి విరుద్ధముగా ఉన్నందున దానిని మనము విశ్వసించలేము. ఎందుకనగా మహత్యములు ప్రదర్శించే అస్థిత్వమే మృత జీవులు సజీవం కాలేవని నిశ్చయముగా తెలుపుచున్నాడు.

3). మహత్యములలో ఒక వంతు గోప్యత చాలా అవసరం. ఒకవేళ గోప్యత లేనిచో ఆ మహత్యము వలన వృద్ధి చెందే విశ్వాసం వృధా అయిపోతుంది. ఉదా॥ ఒకవేళ ఇజ్రాయిల్ దేవదూత ప్రత్యక్షమై మీరు ఫలానా ప్రవక్తను విశ్వసించండి, లేనిచో మీ ప్రాణాలు తీసుకెళ్ళెదనని హెచ్చరించినచో ప్రజలు తప్పకుండ ఆ ప్రవక్తను విశ్వసించెదరు. అలాంటి విశ్వాసము యొక్క ప్రయోజనము ఏమిటి?. అందుకే మహత్యములలో గోప్యత అవసరం. ఎందుకనగా మహత్యములు విశ్వాసం కొరకే ప్రదర్శించబడుతాయి.

**ధర్మ శాసన వైభవమును స్థిరపర్చుట**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎనిమిదవ కార్యము ఏమిటనగా ధర్మ శాసన వైభవమును స్థిరపర్చిరి. ధర్మ శాసనపు వైభవము ముస్లింలలో, ముస్లిమేతరులలో తగ్గిపోయినది. వారి అలైహిస్సలాం ద్వారా మరల స్థిరపర్చబడినది.

1) ప్రజలు ధర్మ శాసనంను భారముగా భావించుచుండిరి. ఏసుక్రీస్తు ప్రజలను ధర్మ శాసనం నుండి రక్షించుటకే వచ్చినాడని క్రైస్తవులు ప్రచారం చేస్తుండిరి. అనగా వారి దృష్టిలో ధర్మ శాసనంను భారమైనదిగా, అందుకే వారిని కాపాడుటకు ఏసు క్రీస్తు అవతరించాడని భావించేవారు. వాస్తవానికి ధర్మ శాసనం మార్గ దర్శనం చేయును, ఏ వ్యక్తి కూడ మార్గదర్శనంను భారంగా భావించడు. ఒకవేళ ఎవరైన ఒకరికి సరైన మార్గమును చూపినచో అతడు దానిని భారముగా ఎందుకు భావించును. ముస్లింలు కూడ ధర్మ శాసనంపై ఆచరించుటను భారంగానే భావించేవారు. ఎందుకనగా వారు ఫలానా దైవాదేశము నుండి ఏ విధముగా బయటపడాలని ఆలోచించేవారు. కొందరు ఏకంగా "దైవాదేశముల నుండి బయటపడు మార్గములు" అనే పేరుతో పుస్తకాలు కూడ వ్రాయడం జరిగినది. ఒకవేళ వారు ధర్మ శాసనంను భారంగా భావించనిచో వారు దానిని నుండి దూరముండవలెనని ఎందుకు ప్రయత్నించెదరు. వహాభిలు కొంత వరకు ధర్మ శాసనంపై ఆచరించుటకు ప్రయత్నించేవారు, కాని ఇతర ముస్లింలు ధర్మ శాసనం నుండి ఎలా బయటపడాలని ఎన్నో చిత్ర, విచిత్రమైన సాకులను అన్వేషించేవారు. ఉదా॥ ఒక పేరు గాంచిన చట్ట శాసనపు పుస్తకాలలో ఇలా వ్రాసి యున్నది. పండుగా నమాజ్ తరువాత ఖుర్బానీ ఇవ్వడం సాంప్రదాయం. కాని ఒకవేళ ఎవరైన నమాజ్ కన్న ముందే ఖుర్బానీ ఇవ్వదలచినచో, వారు తమ పట్టణానికి సమీపంలో గల ఒక గ్రామములో మేకను బలి ఇచ్చి, అక్కడి నుండి మాంసమును తెచ్చుకోవలెను. ఎందుకనగా పండుగ నమాజ్ పట్టణాలలో చేయబడుతుంది. కావున పట్టణములో నమాజ్ తరువాత ఖుర్బానీ ఇవ్వాలని నిబంధన గలదు.

2) మరి కొందరు ఏకముగా ధర్మ శాసనంతో తనకు ఎలాంటి సంబంధము లేదని, మన ముఖ్య ఉద్దేశం కేవలం అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకోవడమేనని భావించసాగిరి. కావున దేవుని ప్రీతి పొందినచో ధర్మ శాసనంపై ఆచరించవలసిన అవసరం మనకు ఉండదు కదా? అనేది వారి ఆలోచన.

ప్రజలలో జనించిన ఇదొక భయంకరమైన వ్యాధి, సూఫీలుగా గుర్తింపు పొందిన వారే ధార్మిక శాస్త్రంను అనుసరించడంను వీడినారు. మీరు ఎందుకు ధర్మ శాస్త్రమును అనుసరించడము లేదని సాధారణ ముస్లింలు వారిని ప్రశ్నించినచో మేము దైవ సామిప్యమును పొందినామని, అలాంటి స్థితిలో ధర్మ శాస్త్రమును అనుసరించవలసిన అవసరము మాకు లేదని సమాధానం ఇచ్చేవారు.

3). మూడవ అంశం ఏమిటనగా, కొందరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆచరణలన్నియు ధర్మ శాస్త్రముగానే భావించేవారు. అందుకే ఏ వ్యక్తిదైన పైజామా కనికాళుకు క్రింది వరకు ఉన్నచో వెంటనే మౌల్వీలు అతడు అవిశ్వాసుడనే ఫత్వాలు జారి చేసేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిలో గల ఈ దురాచారాలను కూడ దూరం చేస్తూ ఈ విధముగా తెల్పిరి: ప్రవక్త గారి జీవన శైలి ఎన్నో విభాగాలుగా విభజించ బడినది. అందులో ఒక భాగం ప్రవక్త గారు ఎల్లప్పుడు చేయుచు ఇతరులను కూడ వాటిని అనుసరించవలెనని ఆదేశించిన పనులు. వాటిని అనుసరించడం తప్పనిసరి. మరో భాగం ఏమిటనగా ప్రవక్త గారు అప్పుడప్పుడు కొన్ని పనులు చేయుచు, వాటిని కూడ అనుసరించమని ఇతరులకు హితోపదేశం చేయు పనులు. వాటిని సాంప్రదాయ కరమైన పనులందురు. మరో భాగం ఏమిటనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన పనులను మీరు కూడ ఆచరించినచో భాగుండునని తెల్పినవి, వాటిని ఆచరించడం కూడ ఉత్తమమే. నాలుగవ రకం ఏమిటనగావారు సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన పనులను ఏ రకముగానైన ఆచరించిటకు అవకాశం కల్గినవి. ఐదవ రకము ఏమిటనగా, అన్న పానియాలకు సంబంధించిన ఆచరణలు, వాటిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం అరబ్ సాంప్రదాయము ప్రకారము అచరించినను, వాటిని ఆచరించమని ఇతరులకు సూచించనివి, ప్రోత్సహించనివి. ఆ ఆదేశాలలో ప్రతి దేశ ముస్లిం తమ దేశ సాంప్రదాయం ప్రకారం ఆచరించుటకు అనుమతి కల్గినవి.

4). కొందరి దృష్టిలో ధర్మ శాస్త్రము కేవలం దైవ గ్రంథముగానే గుర్తించబడి యున్నది. ఆ ధర్మ శాస్త్రముతో వారికి ఎలాంటి ఆసక్తి ఉండేది కాదు. చక్డాల్వి వర్గమునకు చెందిన వారు ఈ విధముగానే భావించుదురు. ఈ అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి. ధర్మ శాస్త్రము రెండు భాగాలలో కలదు. 1) మొదటి భాగంలో ధర్మమునకు చెందిన అంశములు గలవు, అవి ధార్మిక, ప్రవర్తనలు,

సామాజిక, రాజకీయ అంశాలకు సంబంధించిన విషయాలుగా పేర్కొనబడినాయి. 2). రెండవ భాగములో కొన్ని భాగాల విశ్లేషణలు, విజ్ఞాన అంశాలకు సంబంధించిన ఎన్నో విషయాలు గలవు. ఈ పనులను అల్లాహ్ తాలా ప్రవక్తల ద్వారా ఆచరించి చూపును. తద్వారా తన ప్రాణ కోటి అనుబంధము తన ప్రవక్తలతో పటిష్టము కావలెనని, ఫలితముగా ప్రజలకు ఆదర్శవంతులుగా నిలుచునని అల్లాహ్ ఆశించెను. కావున ధర్మ శాస్త్రములో ప్రవక్త విశ్లేషణలు కూగ భాగస్వామ్యమగును.

### ఆరాధనలో సంస్కరణ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తొమ్మిదవ కార్యము ఆరాధనలను సంస్కరించడం. ఈ అంశంలో ప్రజలకు ఆరాధనలు కేవలం హృదయమునకు సంబంధించినవని, వాటికి శారీర కృత్యాలకు ఎలాంటి సంబంధము లేదనే ఆలోచనలు కల్గినాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆలోచనలను ఖండిస్తూ, ఆరాధనల బంధము ఆత్మతో ముడిబడి యున్నదని, ఆత్మ శరీరముతో అనుసంధానం చేయబడినదని, ఒకవేళ శరీరమును మనము ఇందుకై ఉపయోగించనిచో ఆరాధనల పట్ల హృదయంలో ఆసక్తి, భక్తి కలుగవని, అందుకే ఆరాధనలలో శారీర కృత్యాల అవసరము లేదని భావించడం సమంజసం కాదని, అలాంటి ఆలోచనలు సన్మార్గం నుండి మనషులను దారి మళ్ళించునని, అందుకే వాటిని కూడ ఆరాధనలలో భాగములుగానే గుర్తించాలని తెల్పిరి.

2). ప్రజలలు చేసే మరో తప్పిదము ఏమిటనగా, వారు నమాజ్‌లలో దుఆలు చేయడం మానివేసిరి, నమాజ్‌ను వారు ఒక ప్రయాణంగా భావించుచుండిరి. వారు ఆ ప్రయాణం నుండి బయటకు వచ్చిన పిదప చేతులు ఎత్తి దుఆ చేయడమే భావ్యమని భావించుచుండిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్‌లోనే దుఆలు చేయవలెనని, ఆ దుఆలను కూడ తమ మాతృభాషలోనే చేయవలెనని, అప్పుడే దుఆ చేయుటలో ఉత్తేజం కలుగునని తెల్పిరి.

3) మరి కొందరు కేవలం బాహ్యమైన నమాజ్‌లే అనగా కేవలం చేతిలో తస్బి మాలను పట్టుకొని కూర్చున్నచో చాలునని భావించ సాగిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బాహ్య ఆరాధనలు ఆధ్యాత్మిక పవిత్రతకు మూల కారణమగునని, అందువలనే వాటి ద్వారా హృదయ పవిత్రతను ఏర్పర్చుకొనుమని, అదే మానవుని ఆరాధన ముఖ్యోద్దేశమని హితోపదేశించిరి.

### ధర్మ శాస్త్రపు సంస్కరణ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదవ కార్యము ధర్మ శాస్త్రపు సంస్కరణ. ధర్మ శాస్త్రములో పేరుకబోయిన అసత్య కథనాలను, అందులో గల విభేధాలను దూరం చేయుటకు వారు అలైహిస్సలాం ఎన్నో విలువైన మార్గదర్శకాలను సూచించిరి. అంతేగాకా ధర్మ శాస్త్రపు పునాది ఈ క్రింది అంశాలపై ఆధారపడి యుండునని కూడ తెల్పిరి:

1) పవిత్ర ఖుర్‌ఆన్, 2) ప్రవక్త గారి సాంప్రదాయము, 3) హదీసులు, పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త గారి సాంప్రధాయము మరియు వివేకమునకు విరుద్ధమైనవిగా ఉండనివి. 4) ధార్మిక అవగాహనలతో కూడిన అంశాలు, 5) పరిస్థితులకు అనుకూలమైన వివిధ అంశాలు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్వహించిన కార్యాలలో ఇది ఎంతో ఘనమైన కార్యము. ఎందుకనగా వారు ప్రవక్త సాంప్రదాయమును, హదీసులను వేరు వేరు చేసి ముస్లిం సమాజంపై ఎనలేని మేలు చేసిరి. అంతేగాకా వాటిని వర్ణించుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. సాంప్రదాయమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి, ఇతరులను కూడ ఆచరించమని ప్రోత్సహించిన కార్యములు, కాని వారు బోధించిన ఉపదేశముల కూర్పునే హదీసులుగా నామకరణం చేయడమైనది.

### మహిళలకు వారి హక్కులను చెల్లింపజేయుట

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి 11వ కార్యము మహిళలకు వారి హక్కులను చెల్లించుటకు తగిన ఏర్పాట్లు చేయుట. వారి అవతరణకు పూర్వం వరకు కనుమరుగైన మహిళల హక్కులను వారు స్థిరపర్చిరి. అవి ఈ విధముగా గలవు. 1) వారికి ఆస్తిలో భాగం ఇచ్చేవారు కాదు, 2) వారిని పరదాలకే పరిమితం చేసి ఇంట్లో నుండి బయటకు వెళ్ళనిచ్చేవారు కాదు. 3) విద్యను నేర్చుకునే అవకాశాలు లేకుండ చేసిరి. 4) వారితో సత్ప్రవర్తనతో మెలిగేవారు కాదు. 5) వివాహంలో వారి అనుమతిని తీసుకునేవారు కాదు. 6) విడాకుల సమయంలో కఠినత్వం ప్రదర్శించేవారు. 7) చివరికి వారిని మానవతా దృక్పథంతో కూడ చూసేవారు కాదు. వారు (అ) వీటి అన్నింటిలో సంస్కరణలు చేసి వారి హక్కులను వారికి చెల్లించునట్లుగా పటిష్టమైన చర్యలు తీసుకొనిరి.

### మానవ కర్మల సంస్కరణ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 12వ కార్యము మానవ కర్మల సంస్కరణ. వాటిపైనే మానవుని మోక్షము ఆధారపడి యున్నది. క్రైస్తవులు పాపముల పరంపర యొక్క కథనమును ప్రచారము చేస్తూ, మానవునికి పాపములు వారసత్వంలో లభిస్తున్నందున ఏ మానవుడు కూడ ఆ పాపముల నుండి స్వయముగా విముక్తి పొందలేడని ప్రజలలో నమ్మకాన్ని పెంచుచుండిరి. అనగా వారు తమ దృష్టిలో మానవుని కర్మలు సంస్కరణ రహితమని భావించుకోసాగిరి. అందుకే ఆ సంస్కరణ రహిత కర్మలను సంస్కరణ యోగ్యముగా మార్చుటకు ఏసు క్రీస్తు చిందించిన రక్తముపై విశ్వాసం తీసుకరావలెననే ఒక క్రొత్త సిద్ధాంతమును కనుగొనిరి.

హైందవ ధార్మికులు మానవుని కర్మల సంస్కరణ అసాధ్యమని, అందుకు ఫలితముగా మానవుడు ఎన్నో జన్మలు ఎత్తి, అతడు చేసిన పాపములకు శిక్షను అనుభవించ వలెననే నూతన విధానమును కనుగొనిరి.

యూదులు మూర్తిగా కర్మల సంస్కరణను వ్యతిరేకించుచుండిరి. వారి దృష్టిలో అవతార పురుషులు కూడ పాపములు చేయుదురు. చేసినారు. వారు ఎంతో ఆనందముతో ప్రవక్తల పాపములను లెక్కించెదరు. అలా ప్రవర్తించడం తప్పు అని కూడ భావించరు. వారి దృష్టిలో మోక్షమునకు మార్గము ఒక్కటే. అదేమిటనగా దైవమే స్వయముగా ఎవరో ఒకరిని తన ప్రియమైన వానిగా స్వీకరించి, అతనితోనే విముక్తిని అనుసంధానం చేయును. ఇలా యూదులు మోక్షమును ఒక దైవక్రియగా భావిస్తారు. అంతేగాకా వారు తమకు తాము ఇబ్రాహీం అలైహిస్సలాం సంతతికి మరియు మూసా అలైహిస్సలాం సమాజానికి చెందిన వారమని అందుకే తమకు మోక్షము లభించునని సంతృప్తితో ఉన్నారు. అంతేగాని వారు తమ కర్మల సంస్కరణ వలన మోక్షము పొందగలమని ఏనాడు భావించలేదు.

ముసల్మానులు కూడ దేవదూతలకు, ప్రవక్తలకు

పాపములను అంటగట్టుచు యూదుల అడుగుజాడలలో నడస్తూ తమ లక్ష్యమును మరిచిపోసాగిరి. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులందరికి సిఫార్స్ చేయుదురు, అందరికి మోక్షము లభించుననే ఒక నూతన అభిమతాన్ని ప్రచారం చేసిరి. అన్నింటిని మించిన క్రోధమైన విషయమే మిటనగా ముసల్మానులు కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనే గాకా అనేక మంది సూఫీలను తమ సిఫార్స్ దారులుగా నియమించు కోసాగిరి. వారు కూడ మీరు చింతించ వలసిన అవసరం లేదు, మేమే స్వయముగా మిమ్ములను స్వర్గంనకు తీసుక వెళ్ళెదమని ముసల్మానులకు తెల్పసాగిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఈ తప్పుడు అభిమాతాలను అన్నింటిని కూకటి వ్రేళ్లతో సహా పెకిలించి, వాటిని శాశ్వతంగా ఎండగట్టి, మోక్షము పొందుటకు గల రహస్యమును పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా చూపిరి. ఈ విధముగా వారు అలైహిస్సలాం మానవ కర్మల సంస్కరణలకు ఒక సంపూర్ణమైన, సమగ్రమైన మార్గమును చూపి మోక్షమునకు అర్హులను చేసిరి.

మరల వారు అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. మానవ స్వభావం పాపభరితమైనదనే విషయంను నమ్ముటలో వాస్తవానికి అన్ని జాతుల వారితో పొరపాటు జరిగినది. కొందరికి పాపములు వారసత్వంగా వస్తాయని విశ్వసించడం వలన, మరి కొందరికి పూర్వీకుల ఫలములు వారసులకు చేరుననే విశ్వాసం వలన, మరి కొందరికి మానవుడు బలహీనతలతో సృష్టించబడ్డాడని విశ్వసించడం వలన, మరి కొందరికి బ్రహ్మ రాతలు మారవనే విశ్వాసం వలన. సత్యమేమనగా, క్రమశిక్షణ వంటి అంశాల ప్రభావం వారసత్వముగా సంక్రమించినను మానవుడు ఎల్లప్పుడు సత్కార్యపు స్వభావంతో జన్మించును. మానవుని స్వభావం బలహీనతగా ఉన్నప్పటికి అతనిలో ఆకర్షణ శక్తి, సత్కార్యపు ఆకాంక్షను కూడ పుట్టించడం జరిగినది. మిగిలిన వాటికి త్రుప్పు పట్టే గుణం ఉన్నందున అవి పైపైకి వచ్చును. అందుకు ఉదా॥ ఏమిటనగా దుష్టులు కూగ సత్కార్యములు అధికముగా చేస్తుంటారు. ఒకవేళ ఒక వ్యక్తినిగూర్చి ఎవరైన అతడు అసత్యకోరుడని ప్రచారం చేసినచో అతడు ఒక రోజుకు ఎన్నో మార్లు అబద్ధమాడినను, అంతకు రెట్టింపుగా నిజాన్ని పలుకును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: చెడులకు మూల కారణం మానవుని హృదయం నుండి పరిశుద్ధత కనుమరుగు కావడం. అంతేగాకా తన దృష్టిలో తానే స్వయముగా పడిపోవడం. మానవున్ని పదే పదే ధౌర్భాగ్యుడవని నిందించడం వలన మానవుడు చివరికి అలాగే మారిపోవును. ఏ బాలుడినైన పదే పదే నీవు అబద్ధము ఆడుచున్నావని నిందించినచో కొన్ని రోజుల తరువాత ఆ బాలుడు అబద్ధము పలకడం ప్రారంభించును. మానవుడు పావనమైన స్వభావంతోనే జన్మిస్తాడని వారు (అ) తెల్పిరి. చెడు కేవలం త్రుప్పు వంటిది. ఏ కనిజపు స్వభావంతో మానవుడు జన్మించునో ఆ స్వభావమే పావన దృక్పథం. వారిలో ధైర్యం చేకూర్చి, నిరాశను తరిమి వేయుటకు వారికి ఈ వాస్తవాన్ని తెలుపవలెను. వారిని వారి పావనమైన జీవిత లక్ష్యము వైపు దారి మళ్ళించుము. ఫలితముగా వారు స్వయముగా సత్కార్యముల వైపు ఆకర్షితు లగుదురు.

### ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధికి దిశా నిర్దేశం

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 13వ కార్యము ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధికి దిశా నిర్దేశం చేయడం. అవి ఈ విధముగా గలవు.

1) ఇస్లాం ప్రచారం చేయడం: ఎన్నో సంవత్సరాలుగా పడకేసిన ఇస్లాం ప్రచారమును మరల పున: ప్రారంభించిన ఘనత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకే దక్కినది. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం ముస్లింలు ఇస్లాం ప్రచారమును పూర్తిగా మరచిపోయిరి. అప్పుడప్పుడు తమ చుట్టు ప్రక్కల వారికి కొందరు ఇస్లాంను గూర్చి తెలుపేవారు గాని, ఒక ప్రణాళిక బద్ధముగా ఇస్లాం ప్రచారానికి తగిన ఏర్పాట్లు చేయాలనే ఆలోచనయే వారి మేధస్సులో జనించలేదు. అంతేగాకుండా క్రైస్తవ దేశాలలో ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం అసాధ్యమని భావించేవారు. కాని వారు అలైహిస్సలాం 1870 సమీపంలో ఈ కార్యము వైపు ఆసక్తి కనబర్చిరి. ఇందుకు ముందుగా ఉత్తరముల ద్వారా, ఆ తరువాత ప్రకటణల ద్వారా యూరప్ ప్రజలకు ఇస్లాంను స్వీకరించమని ఆహ్వానం పంపిరి. అంతేగాకా ఇస్లాం ధర్మము ఉపకారము లో ఇతర ధర్మముల కన్న ఎంతో ఉన్నతమైనదని, ఒకవేళ ఈ విషయంలో ఏ మతానికి చెందిన వారికైన పోటి పడ గల సామర్థ్యం ఉన్నచో వారు పోటికి రావచ్చునని కూడ సందేశం పంపిరి. వారి అలైహిస్సలాం ప్రయత్నముల వలనే అమెరికాకు చెందిన ప్రముఖ వ్యక్తి మిష్టర్ అలెగ్జాండర్ వెబ్ ఇస్లాంను స్వీకరించి, మిష్నరీగా కూడ సేవలందించిరి. వారి అలైహిస్సలాం ని కలుసుకొనుటకు వారు భారతదేశమునకు కూడ వచ్చిరి. కాని మీరు మిర్జా గారిని కలుసుకొనుటకు వెళ్ళినచో ఇతర ముస్లింలు మిమ్ములను వ్యతిరేకించెదరని, మీ పనులకు సహాయం అందించరని వారికి కొన్ని కథలు చెప్పి అమెరికాకు తిరుగు ప్రయాణం చేయించిరి. వారు అమెరికాకు వెళ్ళిన తరువాత తన తప్పును తెలుసుకొని ఎన్నోసార్లు తాను చేసిన తప్పుకు పాశ్చాత్తాపం చెందుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి ఉత్తరాలు వ్రాసిరి. నేడు కూడ ప్రపంచములో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మిష్నరీలు మాత్రమే ఇస్లాం ప్రచారం చేయుచున్నారు. అన్నింటి కన్న ఆశ్చర్యకరమైన విషయము ఏమిటనగా, నేటికి 60 సంవత్సరాలైనను కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్ ఇస్లాం ప్రచారం చేయుచున్నది.

2) రెండవ అంశం ఏమిటనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జీహాద్ యొక్క వాస్తవ బోధనలను ప్రపంచానికి చాటి చెప్పిరి. కాని ప్రజలు మాత్రం ఆ బోధనలను అర్థం చేసుకోలేక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముస్లింలను జీహాద్ నుండి నిలువరిస్తున్నారని ప్రచారం చేసిరి. వాస్తవానికి వారు అలైహిస్సలాం ఎవరిని కూడ జీహాద్ చేయకూడదని అడ్డుకోలేదు. కాని ముస్లింలు చేయవలసిన వాస్తవమైన జీహాద్‌ను మరిచిపోయారని ప్రకటించారు. కాని ప్రజలు మాత్రం ఖడ్గంతో చేయు యుద్ధమునే అసలైన జీహాద్ అని భావించసాగిరి.

ఒకవేళ ముస్లింలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసి చూపిన ఈ జీహాద్ వాస్తవాన్ని తెలుసుకున్నచో నేడు ముస్లింలకు ఈ చెడు రోజులను చూడవలసి వచ్చేది కాదు. మానవుడు సత్కార్యముల కొరకు, దైవభక్తి కొరకు చేయు ప్రతి ఒక్క పని జీహాదే అనబడుతుంది. ఈ జీహాద్ ఖడ్గంతో చేయవచ్చును, కర్మల సంస్కరణల వలన చేయవచ్చును, ఇస్లాం ప్రచారం ద్వారా చేయవచ్చును, ధనము ద్వార కూడ చేయవచ్చును. మొత్తానికి అనేక మార్గాల ద్వారా వివిధ రకాల జీహాద్ చేయవచ్చును. ఒకవేళ వారు ఈ భావాన్ని అర్థం చేసుకున్నచో ఇస్లాం బాహ్యంగా విజయము సాధించుచున్న ఆ వేళలో జీహాద్‌ను అడ్డుకుంటున్నారనే ఆలోచనయే

వారికి వచ్చేది కాదు. పైగా వారు కేవలం ఒక రకమైన జీహాద్ మాత్రమే రద్దు చేయబడినదని, మరో నూతనమైన జీహాద్ నేటి నుండి ప్రారంభమైనదని, ఆ నూతన జీహాద్ ఇస్లాం ప్రచారమేనని భావించినచో నేడు కేవలం ముస్లిం దేశాలలో ఉన్న ఇతర మతస్థులు ఇస్లాంను స్వీకరించేడమే గాకుండా యూరప్ దేశాలకు చెందిన వారు కూడ ఇస్లాంను స్వీకరించి ముస్లింలుగా మార్చేవారు. ఆ అభివృద్ధి వలన ఏనాడు ఇస్లాం ఇలా దీన స్థితికి చేరేది కాదు. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాద్ యొక్క రకాలను ప్రపంచానికి వివరించిరి. వారు అలైహిస్సలాం ఖడ్గంతో చేయు జీహాద్ రద్దు చేయబడినదని ప్రకటించకుండా ధర్మ శాసనం ప్రకారం ఈ కాలనికి అనువైన జీహాద్‌ను వారు అలైహిస్సలాం ఎంచుకొని, ఎంతో ధైర్యముగా ఆ జీహాద్‌ను ప్రారంభించిరి. ఆ విధముగా ప్రపంచమంతయు ఇస్లాం ప్రచారం చేసిరి. ఒకవేళ ముస్లింలు ఈ జీహాద్‌ను ప్రారంభించినచో నేడు కూడ విజయము సాధించెదరు. ఒకవేళ ముస్లింలు ఈ విషయమును అర్థం చేసుకున్నచో వారు అలైహిస్సలాం చేసిన కార్యము ఒక ఘనత గల ఇస్లాం సేవయని ఆమోదించెదరు.

3). ఇస్లాం అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టిరి. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం ధార్మిక యుద్దాలు, గోరిల్లా యుద్ధాన్ని తలపించేవి. ఏదో ఒక అంశంను తీసుకొని అన్ని ధర్మాల వారు పోటి పడేవారు. తమ శత్రువును తలదించుకునేలా చేయుటకు (ఓడించుటకు) ప్రయత్నించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధానాన్ని రద్దుచేస్తూ, ధార్మిక సత్యాన్ని గ్రహించుటకు ఈ క్రింది నిబంధలను ప్రకటించిరి.

1). స్వచ్ఛతపై: అనగా ప్రతి ధర్మము ఏ లక్ష్య సాధన కొరకు ఈ ప్రపంచములో అడుగిడినదో ఆ లక్ష్య సాధనకై నేడు కూడ పని చేయుచున్నాదా? నిరూపించవలెను. అనగా ఆ ధర్మమును అనుసరించు వారు దాని సిద్ధాంతాలపై నడుచుకొనుచు ఆ లక్ష్య సాధనకు కృషి చేయుచున్నారా? లేదా?. ఉదా॥ దేవుని ప్రీతి పొందడమే ఒక ధర్మపు లక్ష్యమైనచో, ఆ ధర్మమును అనుసరించు వారు దేవుని ప్రీతిని పొందుచున్నారని వారు నిరూపించాలి.

2) సాక్ష్యాధారాలు: ధార్మిక సమావేశాలు, చర్చలు కొనసాగించుటకు వారి దైవ గ్రంథము నుండి వారు ప్రకటించే అంశంనకు సాక్ష్యాధారాలు చూపాలని వారు అలైహిస్సలాం నిబంధనను ఏర్పాటు చేసిరి. ఈ విధముగా ధార్మిక ప్రపంచీకుల దృష్టిని వారు అలైహిస్సలాం ఈ నిబంధన వైపు మళ్ళించిరి. ఆ కాలంలో ఒక విచిత్రమైన ఆనవాయితి కొనసాగేది. ప్రతి వ్యక్తి తన ఆలోచనలను తన ధర్మానికి చెందినవని తెల్పుచు వాటిపై చర్చలు ప్రారంభించే వారు. చివరికి వచ్చే ఫలితము ఏమిటనగా, ఒక్కరు విజయము సాధించేవారు కాదు, వారి ధర్మము విజయము చెందేది కాదు. అలా కానిచో అతడు ఓటమి చెందే వాడు కాదు, అతని ధర్మము ఓటమి చెందేది కాదు. ఈ విధముగా ప్రజలు అనవసరముగా తమ సమయాన్ని వృధా చేసుకునే వారు. కావున ఎవరు ఏ విషయమును గూర్చి చర్చించ దలచిరో వారు ముందుగా తమ దైవ గ్రంథములో ఆ విషయము ఉన్నదని సాక్ష్యాధారాలతో నిరూపించాలి. అంతేగాకా చర్చించు సమయంలో ఆధారాలు కూడ వారి ధార్మిక గ్రంథము నుండే చూపించాలి. ఎందుకనగా దైవ గ్రంథము ఆధారాలు లేకుండా ఉండరాదు. కాని తమ వాగ్దానాలకు సహాయముగా తమ ధర్మమునకు చెందిన ఇతర గ్రంథాల నుండి కూడ ఆధారములు చూపవచ్చును. వారి అలైహిస్సలాం ఈ నిబంధన ధార్మిక ప్రపంచములో ఒక అలజడిని సృష్టించినది.

3). వారు (అ) ప్రకటించిన మూడవ నిబంధన ఏమిటనగా, అంతర్జాతియ ధర్మముగా చెప్పుకోబడుచున్న ధర్మముల వారు కేవలం వారి ధర్మములలో ఉత్తమమైన బోధనలు ఉన్నాయని చూపించడమే గాకుండా, అంతర్జాతియ స్థాయికి చెందినట్లుగా అందరి మనస్సులను సంతృప్తి పరచు విధముగా, అందరి అవసరాలను తీర్చుటకు అనువైన బోధనలు ఉన్నట్లుగా కూడ నిరూపించాలి.

4). ఇస్లాం మరియు ముస్లిం అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన నాలుగవ కార్యమేమనగా, భారతదేశములోనే ఎంతో ఉత్సాహ వంతులుగా పేరు గాంచిన సిక్కు మతస్థులను ఇస్లాం ధర్మమునకు సమీపం వరకు తీసుక వచ్చిరి. అంతేగాకా సిక్కు ధర్మ స్థాపకుడు బాబా నానక్ రహ్మతుల్లా అలైహి ముస్లిం సూఫీలతో సాధారణంగా, బాబా ఫరీద్ రహ్మతుల్లాహ్ తో ప్రత్యేకమైన అభిమతాన్ని, ప్రేమాభిమానాలను కల్గి యుండేవారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరిత్రకు చెందిన గ్రంథాల ద్వారా, సిక్కు ధార్మిక గ్రంథాల ద్వారా నిరూపించిరి. ఈ పరిశోధన ఎంత ప్రయోజనకరమైన పరిశోధన అనగా సిక్కు ధర్మమునకు చెందిన ఒక వర్గము వారు ఈ సత్యాన్ని చూసి ప్రభావితులైరి. త్వరలోనైన, ఆలస్యముగానైన ఈ పరిశోధన ఒక గొప్ప ఫలితమును చేకూర్చును.

5). ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన 5వ కార్యము ఏమనగా, అరబ్బీ భాషను అన్ని భాషలకు మూలాధరమని నిరూపించిరి. అంతేగాకా ముస్లింలు అరబ్బీ నేర్చుకోవాలని చాలా వరకు ప్రోత్సహించిరి. కాని ముస్లింలు నేటి వరకు ఈ విషయపు గొప్పధనాన్ని కనుగొనలేక పోయారు.

6), ఇస్లాం మరియు ముస్లిం అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తలపెట్టిన 6వ కార్యమేమనగా, ఇస్లాంనకు ఆధారముగా నిలుచు ఒక గొప్ప సాక్ష్యాధారాల సంపదను ప్రోగుచేసిరి. వారు ప్రోగు చేసిన ఆ సంపద వలన నేడు అన్ని ధర్మాల వారికి, అన్ని మతాల వారికి నూతన అన్వేషణల ద్వారా అక్రమ మార్గములో ప్రయోజనం పొందదలచినచో కల్గే నష్టాలను గూర్చి, మరియు వాటిని ఎదురించుటకు కావలసిన సామాగ్రిని గూర్చి ఆ సంపద (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచించిన గ్రంథాలు) ద్వారా సులువుగా తెలుసు కోవచ్చును.

7). ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేపట్టిన 7వ కార్యమేమనగా, ఇస్లాం అభివృద్ధిని గూర్చి ముసల్మానుల హృధయాలలో కనుమరుగైన ఆకాంక్ష, మరల జనించుటకు కారణమయ్యిరి. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వము ముస్లింలు ఇక ఇస్లాం అంతరించి పోవుచున్నదని పూర్తిగా నిరుత్సాహం చెందిరి. కాని వారు అలైహిస్సలాం అవరించిన తరువాత ఇస్లాం నా ద్వారానే అభివృద్ధి చెందుతుందని బహిరంగముగానే ప్రకటించిరి. అంతేగాకా ఇస్లాం ముందుగా తన నిదర్శనాల ద్వారా విజయము పొందునని, ఆ తరువాత ప్రచారం ద్వారా విజయము సాధించునని, చివరికి శక్తి వంతమైన జాతులు ఇస్లాంను స్వీకరించడం వలన రాజకీయముగా కూడ ఇస్లాం విజయము సాధించునని కూడ ప్రకటించిరి. ఈ విధముగా వారు అలైహిస్సలాం పగిలిన హృదయాలను మరల

జోడించిరి, వంగిన వెన్నుముకకు తోడుగా నిలిచిరి. ముడుచుకొని రాలిపోవుటకు సిద్దముగా ఉన్న పుష్పాలను చిగురింప జేసిరి. ఒక్కసారి నమ్మకం ఏర్పడిన తరువాత, అది కూడ పటిష్టమైన నమ్మకం, అన్ని ఎదుర్కొనుటకు సిద్ధమవుతుంది. నమ్మకంతోనే త్యాగాల స్ఫూర్తి చిగురిస్తుంది. ముస్లింలలో నమ్మకం లేకుండెను. అందుకే వారిలో త్యాగాల స్ఫూర్తి చిగురించలేదు. కాని అహ్మదీయులలో నమ్మకం ఉన్నది, అందుకే త్యాగాల స్ఫూర్తి వారిలో గలదు.

**ప్రపంచ శాంతి స్థాపన**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేపట్టిన 14వ కార్యము ఏమనగా, ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేసిరి. అందు కొరకు వారు ఈ క్రింది కొన్ని విధానాలను సూచించిరి.

1). ప్రపంచములో అశాంతి గల మూల కారణం ప్రజలు పరస్పరం తమ ధార్మిక గురువులను దూషించుకోవడం. ఒక ధర్మపు ప్రత్యేకతలను, విశిష్టతలను మరొక ధర్మము వారు అంగీకరించక పోవడం. వాస్తవానికి సర్వ లోకాల సంరక్షుడైన ఆ సృష్టి కర్త కేవలం ఒకే ఒక ధర్మమును మార్గ దర్శనం కొరకు ఎంచుకొని, మిగిలిన ధర్మాలను వదిలి పెట్టినాడనే విషయమును ఎవరి మనస్సు కూడ అంగీకరించదు. మనస్సు అంగీకరించక పోయిన కూడ పై ఆలోచనే అందరిలో వ్యాపించినది. ఫలితముగా ఎన్నో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి, అట్టి పరిస్థితులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచపు అన్ని ధర్మాలలో ప్రవక్తలు అవతరించారని, ప్రపంచము ముందు ఒక నిదర్శనాన్ని బహిరంగముగా చూపించెను. ఈ విధముగా వారు అలైహిస్సలాం ప్రపంచము నుండి అశాంతిని దూరం చేయుటకు విత్తనం నాటిరి.

2). మరి కొందరు మాత్రం వారి అవతార పురుషుడు వచ్చిన తరువాతనే ప్రపంచమునకు మార్గదర్శనపు ద్వారములు తెరుచుకున్నాయని, వారి అవతార పురుషుడు రాక ముందు ప్రపంచములో మార్గ దర్శనపు ద్వారములు తెరుచుకోలేదని ప్రచారం చేసుకోసాగిరి. క్రైస్తవుల దృష్టిలో కేవలం మార్గదర్శనం ఏసు క్రీస్తు రాకతోనే ప్రారంభమైనదని భావించేవారు.

3). కొందరు మాత్రం మోక్షము కేవలం వారి ధర్మము వారికే ప్రత్యేకమని, కాని కొన్ని ఇతర జాతులలోని ప్రత్యేకత గల వారికి, వారి ప్రత్యేకతల వలన మోక్షము లభిస్తుందని, అందుకు వారు చాలా శ్రమించాలనే అభిమతమును కల్గి యున్నారు. సనాతన్ ధర్మము వారి అభిమతము కూడ ఇలానే ఉండును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ విషయంలో స్పష్టముగా వివరించినను ముస్లింలు మాత్రం తమ అభిప్రాయాలను అందుకు అనుగుణంగా మార్చుకోలేక పోయారు.

ఇలాంటి అభిప్రాయాలను కల్గి యుండడం వలన అనేక జాతుల వారిలో సంధి కుదరడం లేదు. అంతేగాకా మొండిపట్టుతో కూర్చొని కేవలం మా ధర్మస్థులే మోక్షమును పొందెదరు, ఇతర ధార్మికులెవరు కూడ మోక్షమును పొందలేరని వాదించుకోసాగిరి. మరి కొందరు ఇతర ధర్మాల వారి అవతార పురుషులను గౌరవించేవారు, కాని అవతార పురుషులుగా కాకుండా కేవలం వారి వివేకం, విజ్ఞత, అభివృద్ధి చెందిన విధానం వలన. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన తరువాత ఈ విధానాన్నే మార్చి వేసిరి.

➤. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూర్యుడిని, సూర్యుని కిరణాలను, నీటిని, దాని ప్రభావమును వీక్షించి ఇట్లు తెల్పిరి: ఏ సృష్టికర్త వీటినన్నింటిని మానవులందరికి సమానముగా ప్రయోజనం పొందే అవకాశమును కల్పించినప్పుడు, మార్గదర్శనం పొందు విషయంలో ఎందుకు పక్షపాత ధోరణి అవలంభించును?. ఈ సిద్ధాంతము ప్రకారము అన్ని ధర్మాలలో ప్రవక్తలు అవతరించి ఉండాలి. అందుకే వారు అలైహిస్సలాం శ్రీ కృష్ణుడిని కూడ ప్రవక్తగా స్వీకరించిరి. వారు అలైహిస్సలాం శ్రీ కృష్ణుడిని కేవలం వారి ఘనత వలన స్వీకరించలేదు. కేవలం వారు అలైహిస్సలాం దేవుని లక్షణాలను శ్రద్ధగా పరిశీలించిన పిదప సర్వ లోకాల సంరక్షకుడు హిందువులకు మార్గదర్శనం చూపకుండా ఏ విధముగా మర్చిపోగలడు.

➤. రెండవది, వారు అలైహిస్సలాం మానవుని స్వభావంను, అతని శక్తులను గూర్చి కూలంకుశంగా అధ్యాయణం చేసిరి. ఈ ముత్యం వృధా చేయబడదని నిర్భయముగా తెల్పిరి. దేవుడు తప్పక స్వీకరించును. వారికి వెలుగును ప్రసాదించే మార్గములను కూడ చూపునని ప్రపంచము ముందు ప్రకటించిరి.

మొత్తానికి వారి ఆలోచనలు భిన్నమైనవేమి కావు. వారి ఆలోచన కేవలం కొంత మందిపై అధికారం చెలాయించాలనే ఆలోచన కాదు. ఆ ఆలోచన అల్లాహ్ తాలా వైభమును, అతని శక్తి సామర్థ్యములు, అతని పవిత్రతకు చిహ్నాలు.

ప్రస్థుతం సంధికి పునాది పడినది. ఏ హిందువైన ఒకవేళ ఇస్లాంను స్వీకరించినచో వారు తమ అవతారులపై ఆరోపణలు చేయవలసిన అవసరము ఏమియు ఉండదు. ఎందుకగా ఇస్లాం కూడ వారిని అవతార పురుషులుగానే భావిస్తుంది. వారు ఇస్లాంను స్వీకరించినందున ఈ సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోవలసి వచ్చును.

➤. ప్రపంచ శాంతి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిరి. అదిఏమనగా ప్రతి ధర్మము వారు తమ తమ ధర్మాల విశిష్టతలను ఇతరులకు తెలియజేసుకోవాలి. అంతేగాని ఇతర ధర్మాలపై ఆరోపణలు చేయకూడదు. ఎందుకనగా ఇతర ధర్మాల లోపాలను ఎత్తి చూపినంత మాత్రమున వారి ధర్మము సత్యమైనదని తెలియదు. పైగా ఇతర ధర్మాల వారిలో ఉద్రేకము, శత్రుత్వం వంటివి ప్రారంభమగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచ శాంతి కొరకు చేపట్టిన మూడవ కార్యము ఏమనగా, దేశ అభివృద్ధి అల్లరులు, గొడవలు చెలరేగినచో సక్రమముగా జరుగదు, అందుకే దేశ పురోగతి కొరకు సంధి, శాంతి సామరస్యాల ద్వారా ప్రభుత్వానికి సహాయమును అందించుచూ దేశ అభివృద్ధికి పాటు పడాలి. సహాయము అనగా వారికి వత్తాసు పలకడం కాదు. వత్తాసు పలకడం, సహాయం చేయడం రెండు వేరు వేరు అంశాలు. ఈ అంశంను వివేకం, విజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరు దీని వాస్తవము ఖచ్చితమగా అర్థము చేసుకోగలరు. బహుమానముల రూపంలో ఇచ్చి పుచ్చుకోవడం వంటివి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయును. బహుమానాలు మనవున్ని బానిసగా చేసినచో, సహాయం మాత్రము కేవలం స్వతంత్రము వైపు తీసుకెళ్ళుతుంది.

**పరలోక జీవితంను గూర్చిగల ఆలోచనలలో సంస్కరణలు**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేపట్టిన 15వ కార్యము ప్రతిఫలములు, శిక్షలను మరియు ఇతర విషయాలలో గల తప్పుడు ఆలోచనలను సంస్కరించి ఒక పరిశోధనాత్మక ఫలితమును ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిరి. ఈ ఆలోచనల

కన్న మరో ఉన్నతమైన ఆలోచనలు గలవని ఏ వివేక వంతుడు కూడ అంగీకరించడు. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం వివిధ ధర్మాలలో చిత్ర విచిత్రమైన ఫలితాలు, శిక్షలు ఉండేవి. వాటి కారణముగా ప్రపంచము వాటి పట్ల శ్రద్ధ చూపించడమే మరచిపోయినది. పరలోక జీవితమును కేవలం ఒక భ్రమగా భావించుచుండిరి. పరలోక జీవితమును గూర్చి అనేకులు అనేక రకాల సిద్ధాంతాలను కల్గి యుండిరి.

1). కొందరు మోక్షమును కేవలం ఒక భ్రాంతివలే స్వీకరించెదరు. బుద్ధులు స్వీకరించినట్లు.

2). మరి కొందరు మోక్షమనగా దైవంలో లీనమైపోవడమని భావిస్తున్నారు. సనాతన ధర్మమునకు చెందిన వారు ఈ సిద్ధాంతమునే కల్గి యున్నారు.

3). మరి కొందరు మోక్షమనగా ఆత్మ శరీరం నుండి సంపూర్ణముగా విడిపోవడంగా తెల్పుకుంటారు. జైనీలు ఈ సిద్ధాంతాలనే కల్గిగయున్నారు.

4). మరి కొందరు మోక్షము కేవలం తాత్కలిక మైనదని, విశ్వసించెదరు. ఉదా॥ ఆర్యులు ఈ విధముగానే ఆలోచించెదరు.

5). మరి కొందరు శిక్షను అనుభవించడం, ప్రతిఫలమునను పొందడం వంటివి ఆత్మకు చెందిన అంశాలుగా విశ్వసించెదరు.

7). మరి కొందరు పుణ్య, పాపముల ప్రతిఫలములు కేవలం శరీరానికి మాత్రమే ఉండునవి ప్రకటించుకొందురు.

8), మరి కొందరు నరకంలో విధించే శిక్షలు, స్వర్గములో గల బహుమానల వలే ఎల్లప్పుడు ఉండును.

కాని ఈ ఆలోచనలన్ని కేవలం ఆరోపణలతో కూడినవే. ఒకవేళ మానవునికి మోక్షమే లభించనప్పుడు మానవున్ని దేవుడు ఎందుకు పుట్టించాడు. వాస్తవానికి రాబోవు కాలంలో లభించే వస్తువులనుండి ప్రయోజనం పొందుటకే అల్లాహ్ తాలా మానవున్ని జన్మింపజేయును. కావున నిరాశే ఉన్నచో మరి ఎందుకు జీవితాన్ని ప్రసాదిస్తాడు?. అదే విధముగా దైవంలో లీనమవడమే మోక్షమైనచో, మరి ఫలితము ఏమి ఉండును. లీనం దైవంలో అయిన, మరొకరిలో అయిన ఒక సంపూర్ణ విశ్వాసుడుకి అది బహుమానం అనబడదు. ఒకవేళ శరీరము నుండి ఆత్మ వేరైనచో దానిని విముక్తిగా భావించినచో, ఆత్మలను శరీరంలో వేయవలసిన అవసరం ఎందుకు వచ్చినది?. ఏ ఉద్దేశములతో ఈ కాలంలో నూతన అన్వేషణలు కనుగొనబడుచున్నవి. అదే విధముగా పుణ్యఫలములు, పాప ఫలములు కేవలం ఆత్మకే అని భావించినచో అది పొరపాటు అవును. ఎందుకనగా మానవుడు బాహ్య శక్తులను కూడ తనలో లీనము చేసుకోవాలని కోరుకుంటాడు. అంతర్గతముగా, బాహ్యముగా కూడ తృప్తి చెందాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అదే విధముగా పుణ్య ఫలములు, పాప ఫలములు కేవలం శరీరమునకే లభించునని భావించువారు కూడ తప్పిదములో గలరు. మానవుడు కేవలం తినడం, త్రాగడం లాంటి అలక్ష్యమైన ఉద్దేశముల కోసం శాశ్వత జీవితం ఇస్తాడని భావించడం కూడ ఎలా సాధ్యమగును?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆలోచలనన్నింటిని రద్దు చేసిరి. ఈ క్రింద పేర్కొనబడిన వాస్తవాలను వారు వివరించిరి. మానవుని జీవిత లక్ష్యము కేవలం మోక్షము పొందడం కాదు, విజయము సాధించడం. మోక్షము యొక్క సరైన అర్థం కాపాడబడటం. మానవుని జీవిత లక్ష్యము విజయం సాధించడమే అయినచో, విజయములో లక్ష్యమును పొందుతారు గాని పోగొట్టుకోలేరు. దేనినైన పొందుటనే విజయము అనుకున్నప్పుడు, పరలోకములో కూడ ఈ లక్ష్యపు ఆలోచనలు ఉండవలెను. ఫలితముగా అక్కడ ఎక్కువగా పొందగలము. అందువలనే మరణం పొందిన తరువాత లభించు జీవితమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలుపబడెను.

**“వ యఆ మలు అర్ష రబ్బిక ఫౌకహుం యౌమ ఇజిం సమానియహ్’’**

అనగా ఈ ప్రపంచములో కేవలం నాలుగు ప్రాథమిక గుణాలు మానవుని కోసం బహిర్గతమవుతాయి. కాని పరలోకములో సింహాసనము ఎనిమిది ప్రాథమిక గుణాలతో బహిర్గతమగును. అనగా ఈ ప్రపంచము కన్న అధికముగా పరలోకములో బ్రహ్మ తేజము అధికముగా బహిర్గతమగును.

మరల వారు మోక్షము, విజయము శాశ్వతమైనదని నిరూపించిరి. ఏదేని కార్యము యొక్క ఫలితము, కార్యమునాచరించు వారి సంకల్పమును, ఫలితమునిచ్చు వారి శక్తి సామర్థ్యములపై ఆధారముగా ఉండును. ఈ రెండు విషయాలను దృష్టి యందుంచుకొని, లీనమవడం నుండి పారిపోవుచూ, శాశ్వత జీవితమును ఆకాంక్షించే మానవుని స్వభావమును పరిశీలించినచో శాశ్వత మోక్షము తప్పకుండా లభించును.

అదే విధముగా పుణ్యఫలము, పాప ఫలములు ఆత్మకు, శరీరమునకు చెందినవని కావని, లేదా ఒకటి ఆత్మకు, మరొకటి శరీరానికి చెందినది కాదని కూడ వారు అలైహిస్సలాం తెల్పిరి. ఎందుకనగా సత్కార్యముల, దుష్కార్యముల కేంద్రము ఒక్కటేనని, అందువలన వాటికి విధించే శిక్ష లేదా అనుగ్రహపు విధానము కూడ ఒక్కటిగానే ఉండునని కూడ తెల్పిరి. కాని సంపూర్ణ ఉత్తేజం అంతర్గత, బహిర్గత ఉత్తేజములు కలుసుకున్న తరువాత ఏర్పడుతుందని, అందుకే పుణ్య ఫలము, పాప ఫలము అంతర్గత, బహిర్గత రెండు రకాల ఉత్తేజములపై ఆధారపడి యుంటుంది. వాస్తవానికి పరలోకము ఉత్తేజాలకు ఉధ్రిక్తతను కల్పించు ప్రదేశమైనందున అక్కడి పుణ్యఫలము, పాపఫలములను అనుసరించి, వారి అవసరముల దృష్ట్యా, మానవునికి ఒక నూతన శరీరమును సమకూర్చబడును. అక్కడ ఈ ప్రపంచములో ఉన్న శరీరము ఉండక పోవచ్చును. కాని ఏదో ఒక శరీరము తప్పక ఉంటుంది. అనగా నూతన శరీరము తప్పకుండా ఇవ్వబడుతుంది. దానిని ఈ ప్రపంచము దృష్ట్యా ఆత్మపరమైనదిగా భావించవచ్చును. ఇక్కడి ఆరాధనలు అక్కడి వస్తువుల వలే కనిపించవచ్చును. వాటికి తప్పకుండా ఒక రూపము ఉంటుంది. అయినా కూడ అవి ఈ ప్రపంచ ముడిసరుకులతో తయారు చేయబడినవి కావు. అక్కడ ఫలములు, పాలు, భవనములు ఉండును. కాని ఈ ప్రపంచములో ఉన్న రూపు రేఖలతో మాత్రం ఖచ్చితముగా కాదు. అవి అతి సూక్ష్మమైన పదార్థముతో కూడిన సున్నితమైన అంశాల కారణంగా ఈ ప్రపంచపు వాటికి భిన్నముగా ఆత్మపరమైనవని చెప్పుకోవచ్చును.

చివరిగా నేను తెల్పునది ఏమనగా, ఈ విషయాలన్ని పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నవి. మిర్జా గారు చెప్పిన క్రొత్త విషయాలు ఏవి?. వాటిని తెలిపినంత మాత్రమున వారు ఈ కార్యమును నెరవేర్చినారని ఎలా చెప్పగలరు?. అని ప్రశ్నించినచో, అందుకు సమాధానము ఏమిటనగా, ఒకవేళ ఈ విషయాలన్ని పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు, ఇందులో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేసిన కార్యమేమని ఒక హిందువు ప్రశ్నించినచో వారు తెలిపినవన్ని అల్లాహ్ తాలా వారికి నేర్పించినవేనని మీరు సమాధానం ఇవ్వరా?. కాని ఇక్కడ ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, ఈ విషయాలన్ని

మరొకరికి ఎందుకు లభించలేదు?. చివరికి వారిలో గల పుణ్యము, దైవభీతి, త్యాగస్ఫూర్తి ఇతరుల కన్నా అధికముగా ఉన్నవని అంగీకరించవలెను కదా!. అందుకే అల్లాహ్ తాలా వారిపై ఈ విషయాలన్ని బహిర్గతము చేసెను. కావున ఆ కార్యములన్ని ప్రవక్త గారి కార్యములు గానే చెప్పబడును. ఈ సమాధానమునే మేము ఇచ్చెదము. పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ని విషయాలు ఉన్నప్పటికీ, ప్రజలకు ఆ విషయాలు కనిపించేవి కావు. అందుకు గల కారణం అల్లాహ్ తాలా ఆ విషయాలను ఇతరులపై బహిర్గతము చేయలేదు. కాని మిర్జా గారిపైనే బహిర్గతము చేసిరి. అది కూడ ప్రపంచము పవిత్ర ఖుర్ఆన్ నుండి ముఖము త్రిప్పుచున్న సమయంలో. కావున ఈ విషయములన్ని పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నప్పటికీ ప్రపంచము దృష్టి వాటిని గ్రహించలేక పోయినది. అల్లాహ్ తాలా వాటిని బహిర్గతము చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఎన్నుకొనెను. అందువలనే అవి వారి కార్యములుగానే చెప్పబడినవి.

నేను వారి కార్యముల సంఖ్యను 15 అని లెక్కింపజేసినాను. దాని అర్థం కేవలం వారు ఈ 15 కార్యములు చేసి కూర్చోలేదు. వారి కార్యములు వీటికన్న ఇంకా విశృత స్థాయిలో గలవు. కాని నేను తెల్పినవి కొన్ని ముఖ్యమైనవి, అందరికి అవగాహన కల్గునటువంటి వాటిని ఎన్నుకొన్నాను. ఒకవేళ వారు చేసిన కార్యములను లెక్కించుట ప్రారంభించినచో వేల సంఖ్యను దాటును. ఒకవేళ వాటినన్నింటిని ఎవరైన పుస్తక రూపంలో సమకూర్చినచో వారు బరాహీనే అహ్మదియ్యాలో తెల్పినట్లుగా వారి ఆకాంక్ష నెరవేరును. ఆ ఆకాంక్ష ఏమిటనగా ఈ పుస్తకములో 300లకు పైగా ఇస్లాం యొక్క ప్రత్యేకతను తెలుపబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన వాగ్ధానమును తాను రచించిన అనేక పుస్తకాల ద్వారా పూర్తి చేసిరి. వారు అలైహిస్సలాం వారి పుస్తకాలలో 300లకు పైగా ఇస్లాం యొక్క ప్రత్యేకతలను తెలియపర్చిరి. వాటిని నిరూపించుటకు నేను సిద్ధముగా ఉన్నాను.

وآخر دعوانا ان الحمد للہ رب العلمین


**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**

**వార్షిక సభ ఖాదియాన్ 2016 శుభాకాంక్షలు**

దుఆ కోరుచు: డా॥ షేఖ్ అబ్దుర్రవూఫ్ మరియు కుటుంబీకులు
అహ్మదియ్య జమాఅత్ ఖుర్ద (ఒడిశా)

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**

**వార్షిక సభ ఖాదియాన్ 2016 శుభాకాంక్షలు**

దుఆ కోరుచు: సుల్తాన్ ముహమ్మద్ అలాహ్‌దీన్
అమీర్ అహ్మదియ్య జమాఅత్ సికింద్రాబాద్
మరియు అహ్మదియ్య జమాఅత్ సికింద్రాబాద్ కార్యవర్గము, సభ్యులు (తెలంగాణ)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

**మస్రూర్ హోటల్**

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**


# అల్లాహ్ మహోన్నతుడు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"మన స్వర్గం మన దేవునిలోనే ఉంది. మనం ఆయనలో ప్రతి సౌందర్యాన్నీ సందర్శించినాము కనుకనే మనం అనుభవిస్తున్న నిరతిశయానాందం మన దేవునిలో ఉంది. ఈ ధనాన్ని సంపాదించవలసిందే. దీన్ని సంపాదించడానికి జీవితాన్నే వెచ్చించవలసి వస్తుంది. ఈ మాణిక్యం కొనదగనిదే. అయితే తనను తానే కోల్పోవలి వస్తుంది. ఓ దీనులారా! మీరీ చెలిమను చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. నేనేం చెయ్యాలె ? ఢంకా మ్రోగించి ఈయనే మీ దేవుడు అని ప్రకటించవలెనా ? ఈ చెవులు వినగలిగే విధంగా ఏ చికిత్స చెయ్యాలె ? మీరు అల్లాహ్ వాళ్లు అయితే అల్లాహ్ మా వాడేనని నమ్మండి ?"

(రుహానీ ఖజాయిన్, సంపుటి 19 : కష్తీనూహ్ పుట : 19-20)

"చెవులుంటే శ్రద్ధగా వినండి. మిమ్మల్ని అల్లాహ్ ఏమి కోరుతున్నాడు ? ఇదే. మీరు అతన్నే నమ్మండి. ఈ భూమిలో గాని, ఆకాశంలో గాని అతనితో సమానులు ఎవ్వరూ లేరని నమ్మండి. నేడున్న దేవుడు ఎప్పుడూ ఉన్నవాడే. నేడు మాటాలాడుతున్న దేవుడే గతంలో కూడా మాటాలాడుతూ ఉన్నవాడే. అతడు నేడు వింటున్నట్లే, గతంలో కూడా వింటున్నట్టివాడే ! ఈ కాలంలో అతడు వింటాడే తప్ప మాటాలాడడని నమ్మడం కేవలం అపోహ. నిజానికి అతడు వింటాడు, మాటాలాడుతాడు. అతని లక్షణాలన్నీ శాశ్వతములు. నిరంతరములు. అతని లక్షణాలు ఎన్నడూ ఆగిపోలేదు. ఎన్నడూ ఆగిపోవు. అతని అదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి భాగస్వామి ఎవ్వడూ లేడు. అతనికి కొడుకు లేడు. భార్య లేదు. అతనిదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి సమానుడు ఎవ్వడూ లేడు. అతనికి ఉన్న లక్షణాలు మరెవ్వరికి లేవు. అతని శక్తులు ఎప్పుడూ తరగవు. అతడు సమీపంగానే ఉంటాడు. అయినా దూరంగా, అతీతంగా ఉంటునే దగ్గరగా ఉంటాడు... అతడు ఉన్నతుల కంటే ఉన్నతుడు. అయినా అతని కంటే క్రింది స్థితిలో, సుదూర స్థితిలో ఎవడూ లేడని చెప్పడానికి వీలులేదు. అతడు ఆకాశంలో ఉన్నాడు కాని భూమిలో లేడని చెప్పడానికి వీలులేదు. సంపూర్ణ లక్షణాలన్ని అతనిలో ఉన్నవి. ప్రశంసాపాత్రములైన సుగుణాలన్నీ అతనిలో మూర్తీభవించి ఉన్నవి. అన్ని శ్రేష్ఠత్వములకు అతడు స్రోతస్సు అతడు సర్వశక్తిమంతుడు. మంచిదైన ప్రతి అంశం అతని నుంచి పుట్టుకొస్తుంది. అన్నీ ఆయనలో లీనమై పోతాయి. అన్నీ అతనివే. అతనిలో అన్ని మహత్వాలూ ఇమిడి ఉన్నవి. అతడు నిష్కలంకుడు. ఏ దౌర్బల్యమూ లేనివాడు. భూమ్యాకాశాల్లో నివసిస్తున్న వారందరి పూజలందుకునే సంపూర్ణాధికారం అతనికే ఉన్నది.

(రుహానీ ఖజాయిన్, సంపుటి 20 : అల్ వసీయత్ పుట : 10-11)

✡✡✡
✡

# సర్వ ధర్మ సమ్మేళన మహా సభలో ఇస్లాం ఘన విజయము.

కూర్పు - షేక్ ముహమ్మద్ జకరియ్యా ముబల్లిఘ్, నజ్రో ఇషాఅత్ ఖాదియాన్

ప్రియ పాఠకులారా! మన ప్రియ ప్రవక్త, ఇహ పర లోకాల నాయకులు ఖాతమున్నభియ్యీన్ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ధర్మ శాసనం సంపూర్ణమైనదని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు.

అనువాదం: నేడు మీ ధర్మమును మీ కోసం సంపూర్ణము చేసినాను, మీ పై నా అనుగ్రహమును పూర్తి చేసినాను. మరియు మీ కొరకు ఇస్లాం ధర్మమును ఎన్నుకున్నాను. (అల్ మాయిదా-4)

ముహబ్బత్ సె గాయల్ కియా ఆప్ నె,
దలాయిల్ సే గాయిల్ ఖాయిల్ కియా ఆప్ నె.
జహాలత్ కో జాయిల్ కియా ఆప్ నె,
షరియత్ కో కామిల్ కియా ఆప్ నె.
బయాన్ కర్‌దియే సబ్ హలాల్ వ హరామ్,
అలైకస్సలాతు అలైకస్సలాం.

అనగా: మీరు ప్రేమతో గాయ పర్చినారు- ఆధారాలతో అంగీకరింప జేసినారు.

దుర్మార్గాన్ని అంతం చేసినారు - ధర్మ శాషనాన్ని పూర్తి చేసినారు.

ధర్మ సమ్మతమేదో, అసమ్మతమేదో వివరించినారు- మీ పై శాంతి, శుభములు వర్షించు గాకా!

ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తో ధర్మ శాసనం సంపూర్ణమైనది. మరియు ధర్మ శాసన ప్రచారాన్ని పూర్తి చేసి, ఇస్లాం ధర్మ విజయ శుభవార్తను అందిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

అనువాదం: ఆయనే, తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్ని, సత్య ధర్మాన్ని అనుగ్రహించి దానిని సర్వ ధర్మములపై ( అన్ని రంగాలపై) ఆధిక్యత నిచ్చే ధర్మముగా నిలిపినాడు. ఈ చర్యను బహు దైవారాధికులు హేవగించుకున్నా కూడ?.

అనువాదము: ఆయనే తన ప్రవక్తను మార్గదర్శకత్వంతో, సత్య ధర్మముతో పంపి, దానిని సర్వ ధర్మాలపై ( అన్ని రంగాలలో) ఆధిక్యత నిచ్చే ధర్మముగా పంపినాడు. అందుకు సాక్షి అల్లాహ్‌యే చాలును.

పై సూక్తులలో ఇస్లాం విజయ శుభవార్త ఉందని, అది హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా పూర్తి కావలసి యున్నదని పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషకుల ఏకాభిప్రాయము.

(తఫ్సీర్‌మజ్మఉల్ బయాన్ ఫీ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, సంపుటి 5, పుట 24)

పై భవిష్యవాణి ప్రకారం ఈ చివరి కాలంలో ఖాదియాన్ వాస్తవ్యులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ) అల్లాహ్ తాలా నుండి సువార్త నందుకొని, ఇమాం మహ్దీ, మసీహ్ మౌవూద్‌గా ప్రకటన చేసినారు. వారు ఇట్లు తెల్పిరి:

“ నన్ను పంపిన అల్లాహ్ తాలాపై ప్రమాణము. ఆయనపై అబద్ధాన్ని అంటగట్టుట శాపగ్రస్తుల పని. ఆయనే నన్ను మసీహ్ మౌవూద్‌గా పంపినాడు. నేను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను విశ్వసించునట్లుగానే నాపై అవతరించిన దైవ వాణిని కూడ అణువంత సంకోచం లేకుండా విశ్వసిస్తున్నాను. నా ద్వార బహిర్గతమవుతున్న నిరంతర చిహ్నాలతో దాని సత్యము బహిర్గతమైనది. మరియు అల్లాహ్ తాలా తన దైవ వాణిని హజ్రత్ మూసా (అ), హజ్రత్ ఈసా (అ), మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప జేసినట్లుగానే నా పై కూడ అవతరింప జేసినాడని అల్లాహ్ గృహములో నిలబడి ప్రమాణం చేసెదను. (ఏక్ గల్తికా ఇజాల, (ఒక సవరణ) పుట 6.)

కావున పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, భవిష్యవాణుల ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) **యుహిద్దీన వ యుఖీము షరియ్యహ్** (అనగా ధర్మ పునరుద్ధరణ, శాసన పున: స్థాపన) కై అత్యధిక వాద ప్రతి వాదనలు, దైవ తీర్పులు, చమత్కారాలు, ప్రచరణలతో, అసత్య ధర్మాలపై ఇస్లాం విజయ పరంపరను ప్రారంభించారు. కావున సర్వ ధర్మ సమ్మేళనము కూడ వాటిలోని ఒక భాగమే. ఈ సభలతో ప్రపంచ సర్వ ధర్మముల వేదికపై ఇస్లాంకు విజయము నందించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గొప్ప విజయమును సాదించిరి.

సభల నిర్వాహణకు కారణం: ఈ సభ నిర్వాహణకు స్వామి సాదు శివగన్ చందర్ అనే ఒక హిందువు పూనుకున్నాడు. వీరికి బాల్యము నుండే ధర్మము పట్ల చాలా ఆసక్తి ఉండేది. ఫలితముగా కొంత కాలం వరకు ఉద్యోగం చేసి మరల సాధువుగా జీవనం ప్రారంభించి, గుజరాత్‌కు చెందిన ఒక సాధువు వద్ద ఆశ్రయం పొందాడు, అతడి ఆదేశం మేరకు వీరు హిందువులలోని కాయిస్థ్ జాతి సంస్కరణకై మూడు, నాలుగు సంవత్సరాలు సేవలందించిరి. చివరికి 1892లో సర్వ ధార్మికులు ఒక చోట ఏకం కాకుండా ఎలాంటి ప్రయోజనం చేకూరదని భావించి,వారు ఒక ధార్మిక సభను నిర్వహించాలని నిశ్చయించుకొనిరి. ఇందులో భాగంగానే ప్రథమ సభను వారు అజ్మీర్‌లో నిర్వహించిరి. ఆ తరువాత 1896లో లాహోర్‌లో రెండవ సభను నిర్వహించ తలచి ఏర్పాట్లను ముమ్మరం చేసిరి.

(నివేదిక: జల్సా-ఎ- మజ్‌హబ్ ఆజమ్ , పుట 253-254, ప్రచురణ మత్బూఅ సిద్దీఖీ, లాహోర్. 1897)

సభ నిర్వాహణ కొరకు ఏర్పాట్లు: సభ నిర్వాహణ, విస్తృత ఏర్పాట్లకై స్వామి గారు ఒక కమిటీని ఏర్పాటు చేసిరి. లాహోర్ హైకోర్టు చీఫ్ సెక్రటరీ లాల ధన్‌పత్ రాయ్, బి.ఏ, ఎల్. ఎల్.బి మరియు మాస్టర్ దుర్గా ప్రసాద్‌లను ఆ కమిటీకి అధ్యక్షులుగా నియమించిరి. మరియు ఈ క్రింది 5 ప్రశ్నలను ఎంచుకున్నారు.

1) మానవుని భౌతిక, నైతిక మరియు ఆధ్యాత్మిక స్థితిగతులు.

2) మానవుని జీవితానంతరం స్థితిగతులు.

3) ప్రపంచములో మానవుని జీవిత ముఖ్యోద్దేశము లేమిటి?. మరియు అవి ఎలా పూర్తి అవును?.

4) ఇహ, పర లోకాల కర్మల ప్రభావమేమిటి?.

5) వివేక, విజ్ఞాన సాధనకు మార్గాలేవి?.

ఈ సభ నిర్వాహణకు 1896 డిసెంబర్, 26,27,28 తేదీలను ఎంచుకున్నారు. ఈ సభకై ఇస్లాం సేవ సమితి లాహోర్ హైస్కూల్ ప్రాంగణమును ఎంచుకున్నారు.

(తబ్లీగ్ రిసాలత్ సంపుటి 5, పుట 77)

సభ నిర్వాహణ కార్యక్రమాలకై ఆరుగురు సభ్యులు గల ఒక కమిటీని ఎన్నుకున్నారు. వారి పేర్లు ఇలా గలవు.

1) రాయ్ బహాదుర్ ఫర్‌తూర్ చందర్, పంజాబ్ ప్రధాన హైకోర్టు న్యాయమూర్తి.

2) ఖాన్ బహాదుర్ షేక్ ఖదా బక్ష్ సియాల్ కోర్టు న్యాయమూర్తి.

3) రాయ్ బహాదుర్ పండిత్ రాధాకృష్ణ. న్యాయ స్థాన ప్రధాన ప్లీడర్, జమ్ము రాష్ట్ర మాజీ గవర్నర్.

4) హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్. రాజ వైద్యులు.

5) రాయ్ బహాదుర్ భవానిదాస్ ఎం.ఏ, అదనపు తనిఖీ అధికారి జమ్ము.

6) సర్దార్ జవహర్ సింగ్ లాహోర్ గారు. లాహోర్ కాల్సా కళాశాల కార్యదర్శి.

(నివేదిక: సర్వ ధర్మ సమ్మేళనం. జల్సాయే ఆజమే మజ్‌హబ్ పుట 2)

కాన్ఫరెన్స్ ప్రకటణ:

స్వామి శివగాన్ చంద్‌గారు కమిటీ వైపు నుండి సమస్త ముస్లిం ప్రజలను, క్రైస్తవులను, ఆర్యులను ఉద్దేశించి ప్రకటన చేస్తూ, వారి వారి ధర్మాల ప్రఖ్యాత పండితులను ఈ సభలో తప్పక పాల్గొని వారి వారి ధర్మ విశిష్టతలను తెలుపవలెనని కోరినారు. కావున వారు ఇలా పేర్కొన్నారు. “ సర్వ ధర్మాల పండితులకు నా మనవి ఏమనగా! ఈ మహా సభలో అనగా లాహోర్ టౌన్ హాల్‌లో డిసెంబర్ 26,27,28 తేదిలలో జరుగనున్న ఈ మహా సభలో తప్పక పాల్గొని తమ తమ ధర్మ విశిష్టతలను గూర్చి తెలుపాలని, దీని ద్వారా సత్య ధర్మ విశిష్టతలు, వైభవం, ఘనత ఒక పెద్ద ధార్మిక సమూహము ఎదుట భహిర్గతమై, దాని వైభవము అందరి హృదయాలలో నిలువాలి. మరియు ప్రజలు వారి ఆధారాలను చిహ్నాలను అర్థం చేసుకోవాలి. ఇటువంటి అవకాశం ప్రతి ఒక్కరికి లభించాలన్నదే ఈ సభ ముఖ్యోద్దేశము. ధార్మిక తగాదాలతో నేడు ప్రజల హృదయాలలో ఆందోళన కలదు. ప్రతి సత్యాన్వేషికి సత్య ధర్మ అన్వేషణ గలదు. సత్యమైన ధర్మమును గూర్చి తెలుసుకోవాలనే తపనలో ప్రతి ఒక్కరు ఉన్నారు. కావున సర్వ ధర్మాల ఉపన్యాసకులు, సంఘ సంస్కర్తలు ఒకచోట ఏకమై తమ సత్యధర్మ విశిష్టతలను పై ప్రశ్నల పరిదిలో వివరించాలి. తద్వారా ఏ ధర్మము వాస్తవముగా ఈశ్వరుని అనుగ్రహంను కల్గియున్నదో బహిర్గతమగును. ఈ ఉద్దేశముతోనే ఈ సభను నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలో ఒక ధర్మము వారు మరో ధర్మమును విమర్శించరాదు. కావున ప్రతి ధార్మిక ఉపన్యాసున్ని కోరునది ఏమనగా, ఈ ప్రయత్నంలో మాకు సహకరించగలరు. తమ ధర్మ విశిష్టతలను చాటుటకై నిర్ణీత సమయాలలో రాగలరు. అనైతికంగా హద్దులు మీరి ప్రవర్తించడం జరగదని నేను హామి ఇస్తున్నాను. ప్రేమాభిమానాల మధ్య ఈ సభ జరుగును. కావున అన్ని ధర్మాల ఉపన్యాసకులు తమ ధర్మ సత్యతను బహిర్గత పర్చుట తమ కర్తవ్యమని గుర్తించాలి. ఈ మహా సభ ద్వారాసత్య దర్మమును బహిర్గత పర్చుటకు ఈశ్వరుడు ఒక సువర్ణ అవకాశమును కల్పించినాడు. ఇలాంటి అవకాశాలు ఎల్లప్పుడు లబించవు, మానవుని ఆధీనములోను ఉండవు. కావున సత్యధర్మ అనుచరులు మానవులకు తమ ధర్మ సత్యతను తెల్పి, వారి పట్ల సానుభూతి చూపించే ఈ మహా అవకాశాన్ని వదులుకుంటారని నేను భావించడం లేదు. ఒక ప్రాణాంతకరమైన వ్యాధిలో చిక్కుకున్న వారికి తమ మందులతో స్వస్థత లభిస్తుందని విశ్వసించువారు, మానవాళికి మేలు చేయువారమని ప్రకటించు కొనువారిని వ్యాధిగ్రస్తుల చికిత్స కోసం ఆహ్వానించినప్పుడు వెనుకడుగు వేయుదురని నేను ఊహించలేను. ఏ ధర్మము సత్యాలతో, సత్య నిదర్శనాలతో నిండి యున్నదో నిర్ధారణ కావలని నా హృదయము తహతహ లాడుచున్నది. దానిని బహిర్గత పర్చుటకు నా వద్ద పదాలు లేవు. ధర్మ పండితులు, ఆధ్యాత్మిక ఉపదేశకులపై నాకు ఎలాంటి అధికారము లేదు. కాని సత్యాన్ని బహిర్గత మొనర్చాలనే కోరిక మాత్రమే నాకు కలదు. నేనిప్పుడు గౌరవ ముసల్మాను పండితులకు వారి దైవంపై ప్రమాణంగా కోరునది ఏమనగా వారు తమ ధర్మాన్ని, దైవ ధర్మముగా భావించినచో, ఏ ప్రవక్త అనుచరులము, అభిమానులమని ప్రకటించు కొనుచున్నారో వారి వైభవాన్ని చాటుటకై ఈ మహాసభలో తప్పక పాల్గొనాలి. అదే విధముగా నేను గౌరవ పాస్టర్లను సవినయంగా కోరునది ఏమనగా, వారు తమ ధర్మాన్ని సత్యమైనదని, మానవ మోక్షానికి మార్గమని భావించినచో ఈ గొప్ప అవకాశమును వినియోగించుకుంటూ, వారి గొప్ప పండితుడు ఒకరు తమ ధర్మ విశిష్టతలను తెలుపుటకు ఈ సభకు తప్పకుండా రావాలి. నేను ముసల్మానులతో ప్రమాణం చేసినట్లుగా గౌరవ క్రైస్తవ పండితులతో కూడ హజ్రత్ మసీహ్‌పై ప్రమాణం చేస్తున్నాని తెలుపుచున్నాను. ఆయనపై గల ప్రేమాభిమానాల, గౌరవంకై సవినయంగా విన్నవిస్తున్నాను. తమ వ్యక్తి గత గౌరవం కొరకు కాకున్నను తమ ధర్మ ఘనతను వినుటకైనను రావాలని ఆహ్వానిస్తున్నాము. అదే విధముగా మా సోదరులు, ఆర్య సమాజం వారిని పవిత్ర వేదాలను వివరించిన పరమేశ్వరునిపై ప్రమాణం చేస్తూ విన్నవించునది ఏమనగా, తమ సమాజపు పండితులు ఈ సమావేశంలో పాల్గొని వేదాల సౌందర్యాన్ని వివరించాలి. అలాగే సనాతన ధర్మం వారిని కూడ కోరుచున్నాను. ఈ కర పత్రముతో ప్రజలకు లాభమేమనగా, ఈ ధర్మాలన్నింటిలో ఎవరికైతే వాస్తవముగా తమ దైవం పట్ల గౌరవం, చింతన కలదో వారు ఈ ప్రకటన తరువాత వెనుకడుగు వేసినచో అట్టి వారు స్వయంగా తమ ధర్మసత్యాన్ని తిరస్కరించిన వారగుదురు.

ప్రచురణ కర్త, ప్రముఖ స్వామి శివగన్ చందర్, మహతషు ధర్మము ఉపదేశకులు, లాహోర్.

(అల్ ఫజల్ జులై5, 1952, పుట 5-7)

వివిధ ధర్మాల ప్రతినిధులు

ఈ కర పత్రములో క్రింద పేర్కొనబడిన వివిధ ధర్మ ప్రతి నిధులు 17 మంది ఈ సభలో పాల్గొన్నారు.

1) హజ్రత్ మిర్జా గులాం అహ్మద్, ఖాదియాన్ వాసులు. (అ) ఇస్లాం ప్రతినిధి.

2) మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ (ఇస్లాం ప్రతినిధి).

3) మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసర్ (ఇస్లాం ప్రతినిధి).

4) ముఫ్తీ ముహమ్మద్ అబ్దుల్లాహ్ టోంకి (ఇస్లాం ప్రతినిధి).

5) మౌల్వీ అబుయూసుఫ్ ముబారక్ అలీ (ఇస్లాం ప్రతినిధి).

6) ఈశ్వరీ ప్రసాద్ ( సనాతన ధర్మ ప్రతినిధి).

7) పండిత్ గోపి నాథ్ లాహోర్ సనాతన ధర్మ కార్యదర్శి. ( సనాతన ధర్మ ప్రతినిధి).

8) పండిత్ భాన్‌దత్ పంజాబ్ విశ్వవిద్యాలము పరీక్షాధికారి. (సనాతన ధర్మము).

9) రాయ్ బరువహ్ కన్‌టా ఫరీద్ కోట్ రాజోరి రాష్ట్ర ప్లీడర్. (థియోసాఫికల్ సంఘ ప్రతినిధి).

10) బాబూ భేజారామ్ చటర్జీ సాహేబ్ సుఖర్. (ఆర్య సమాజ

ప్రతినిధి).

11) మాస్టర్ దుర్గా ప్రసాద్. (ఆర్య సమాజ్).

12) పండిత్ గుర్ దాన్ ధాస్. (ఫ్రీథన్ కర్ ప్రతినిధి).

13) సర్దార్ జవహర్ సింగ్ ఎం.ఏ. ( సిక్కు ధర్మ ప్రతినిధి).

14) మాస్టర్ రామ్‌జీ దాన్. (హార్మోనికల్ సంఘ ప్రతినిధి).

15) లాల కాన్షీరామ్ లాహోర్ బ్రహ్మ సమాజ సెక్రటరి. (బ్రహ్మ సమాజ ప్రతినిధి)

16) మిస్టర్ జే మారీస్ బహదూర్ జర్నలిస్టు లాహోర్, (క్రైస్తవ ప్రతినిధి).

17) మిస్టర్ బహాదూర్ ఎబిసిన్ హై స్కూల్ మాజి ప్రధానోపాధ్యాయులు. (క్రైస్తవ ప్రతినిధి).

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి1, పుట 558)

తమ వ్యాసం విజయం సాధించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందుగానే భాష్యం చెప్పిరి:

స్వామి శివగన్ చంద్ర గారు సభకు సంభందించి కరపత్రము విడుదల చేయకముందే ఖాదియాన్ వచ్చి, తాను ఒక మహా సభ నిర్వహించాలని అనుకున్నట్లుగా, ఆ సభలో తమ ధర్మమును గూర్చి ఒక ప్రసంగము చేయాలని వారి(అ)ను వేడుకొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ముందు తమ అనారోగ్యము వలన తిరస్కరించినను, స్వామి శివగన్ చంద్ర గారి విజ్ఞప్తి మేరకు తరువాత అంగీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాజ్ఞ లేనిదే ఏమి వ్రాయలేరు కావున, ఒక వైభవోపేతమైన వ్యాసాన్ని అందించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేసినారు. దుఆ తరువాత తమలో ఒక గొప్ప ఆశయపు శక్తి తనలో గ్రహించి తనకు ఒక నూతన శక్తి వచ్చినదని పేర్కొనిరి. ఆ సమయంలో వారు విరోచనాలకు గురి అయినందు వలన, వారు ఆ బలహీన స్థితిలోనే పడుకొని వ్యాసం వ్రాయడం ప్రారంభించిరి. ఆ వ్యాసంను మరొక ప్రతిగా తయారు చేయువారు అంతే వేగంగా ప్రతులను తయారు చేయుచుండిరి. హుజూర్ గారు వ్యాసం పూర్తి చేసిన తరువాత అల్లాహ్ తాలాతో దుఆ చేసిరి. అల్లాహ్ తాలా నుండి "వ్యాసం విజయ వంతమైనదని" దైవవాణి అందినది. ఈ దైవ శుభవార్తను పొందగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం డిసంబర్ 21, 1896 న ఒక కరపత్రమును "సత్యాన్వేషకులకు ఒక శుభవార్త" అనే శీర్షికతో విడుదల చేస్తూ ఇట్లు పేర్కొనిరి.

"లాహోర్ పట్టణ హాల్‌లో డిసంబర్ 26,27,28 1896న జరుగబోయే విశ్వవ్యాప్త సర్వ ధర్మ సమ్మేళనంలో పవిత్ర ఖుర్‌ఆన్ మహిమలు, విశిష్టతలతో కూడిన నా వ్యాసం చదువబడుతుంది. అది మానవ శక్తికి అతీతమైనది మరియు అల్లాహ్ సంకేతాలలో నుండి వెలువడిన ఒక సంకేతము. ఈ వ్యాసం కేవలం ఆయన సహకారంతోనే వ్రాయబడినది. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ వైభవం, ఘనత పొందు పర్చబడినవి. వాటితో వాస్తవముగా ఇది అల్లాహ్ గ్రంధమేనని, ప్రకాశించే సూర్యుని వలే బుజువవుతుంది. ఈ వ్యాసాన్ని ముదటి నుండి చివరి వరకు అనగా 5 ప్రశ్నలకు సమాధానలు శ్రద్ధగా విన్నవారిలో ఒక నూతన తేజస్సు వెలుగొందునని నా విశ్వాసము. అట్టి వారి చేతికి వైభవోపేతుడైన అల్లాహ్ ప్రవచనాల ఒక గొప్ప నిధి అందుతుంది. నా ఉపన్యాసము మానవ లోపాలు, తప్పిదాలకు అతీతమైనది. ఈ వ్యాసము వ్రాయుటకు కేవలం మానవ సానుభూతి నన్ను ప్రేరేపించినది. పవిత్ర ఖుర్‌ఆన్ ఘనత, వైభవాన్ని దర్శించి మా వ్యతిరేకులు అంధకారంను ప్రేమించి, తేజస్సును ద్వేషించుట ఎంత అన్యాయమో గ్రహించెదరు. సర్వజ్ఞానుడైన అల్లాహ్ దైవ వాణి ద్వారా ఈ వ్యాసం అన్ని వ్యాసాల కన్న ఉత్తమమైనదని, విజయం సాధించునని కూడ తెల్పినాడు. కావున ఈ మహా సభలో పాల్గొను ఇతర ధర్మాల వారు ఇందులో పేర్కొనబడిన సత్యపు, వివేక, విజ్ఞానపు కాంతిని గమనించి ఆశ్చర్య చకితులగుదురు. క్రైస్తవులు, ఆర్యులు, సనాతన ధర్మమునకు చెందిన వారు, ఇతర ధర్మాలకు చెందిన వారు మరెవరైన కూడ వారి గ్రంధాల నుండి ఇంతటి మహత్వాన్ని చూపలేక సిగ్గుతో తల దించుకొందురు. ఎందుకనగా సర్వశక్తి వంతుడైన అల్లాహ్ ఈ గ్రంధపు సత్యాన్ని బహిర్గతపర్చాలని సంకల్పించెను. నేను స్వప్నములో ఒక అదృశ్య హస్తము నా భవనముపై కొట్టుటను చూసినాను. ఫలితముగా ఆ భవనము నుండి ఒక కాంతి వెల్వి నలువైపుల వ్యాపించెను. ఆ కాంతి నా చేతులపై పడినప్పుడు నా వద్ద నిల్చున్న వారొకరు గట్టిగా **అల్లాహ్ అక్బర్ ఖరిబత్ ఖైబర్** అని అరిచిరి. ఈ స్వప్న అర్థమేమనగా భవనమనగా నా హృదయం, ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రకాశపు శక్తి గలదు. ఖైబర్ అనగా అల్లాహ్ గాకుండ ఇతరులను ఆరాధిస్తూ, మానవునికి దైవ స్థానమును కల్పించిన సర్వ అసత్య ధర్మాలవారు. ఈ వ్యాసము నలువైపులకు వ్యాపించినప్పుడు అబద్ధ, అసత్య ధర్మాల నిజ స్వరూపము బయట పడునని మరియు పవిత్ర ఖుర్‌ఆన్ సత్యము క్రమముగా ప్రపంచ మంత విస్తరించునని నాకు తెలుపబడినది. మరల ఈ స్వప్నములోనే దైవ వాణి వైపు నాశ్రద్ధను మరల్చుతూ, ఈ దైవ వాణి అందినది. **"ఇన్నల్లాహ్ మ ఆక ఇన్నల్లాహ యఖూము ఐన మా కుమ్తా"** అనగా అల్లాహ్ నీతో ఉన్నాడు. నీవు నిలుచున్న చోటనే అల్లాహ్ నిలుచుండును. ఇది అల్లాహ్ సహాయములను తెలుపు సంకేతములు. ఇక నేను ఎక్కువగా వ్రాయదల్చుకోలేదు. కష్టమైనను భరించి లాహోరులో నిర్వహించ బడుచున్న మహా సభలో పాల్గొని, అందులో తెలుపబడే విషయాలను, విశదీకరించే అంశాలను వినుటకు హాజరు కావలెనని నేను ప్రతి ఒక్కరిని కోరుచున్నాను. వారి విశ్వసము, విజ్ఞానము వారు ఊహించని విధముగా వృద్ధి చెందునని, వారికి ప్రయోజనము తప్పక చేకూరునని నా దృఢ విశ్వాసం.

ఇట్లు
భవదీయుడు.
మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్.
ది॥ డిసెంబర్ 21, 1896.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ కర పత్రమును అత్యధికముగా ప్రచురించబడి, భారతదేశ మంతటా చేరవేయడమైనది.

**సభ కార్యక్రమ ప్రారంభము.**

డిసెంబర్ 26వ తేది 1896న 10 గంటలకు ఇస్లాం సేవ సమితి లాహోర్ హైస్కూలు ఆవరణలో సభ ప్రారంభమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యాసము రెండవ రోజు, ద్వితియ కార్య వేదికపై 1:30 నిమిషాలకు వినిపించ వలసినదిగా నిర్ణయించబడినది. అంతకు ముందు ఈశ్వరీ ప్రసాద్ గారు, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారు, మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి గారు మరియు బాబూ బేజారామ్ గారు, పండిత్ గురుధన్ దాస్ గారు ఉపన్యసించినారు. ఆ కాలంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ గారు గొప్ప పండితులుగా మరియు మౌల్వీ

సనా ఉల్లాహ్ అమృత్‌సరి గారు ఎదుగుతున్న పండితులుగా పరిగణించబడే వారు. అయిన కూడ మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారి ఉపన్యాసము మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి ఉపన్యాసమునకు సరిసమానంగా కూడ లేకుండెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి-1, పుట 561)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము, శ్రోతల అమితాసక్తి.**

పైన పేర్కొనబడినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము రెండవ రోజు ద్వితియ వేదికపై 1:30 నిమిషాలకు వినిపించవలసి యుండెను. ప్రజలలో వ్యతిరేకత ఉన్నా కూడ వారిలోని ఉత్సాహం వలన ప్రథమ వేదిక కార్యక్రమములో పాల్గొన్న వారందరు తమ తమ స్థానాలలోనే కూర్చొని యున్నారు. వేలాది శ్రోతలు నలువైపుల నుండి వచ్చినందున సభ ద్వితియ వేదిక కార్యక్రమము ప్రారభము కాక ముందే సభా ప్రాంగణ మంతయు నిండిపోయినది. వీరే గాకా పేరు ప్రఖ్యాతలు గల డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయ వాదులు మొ॥ వారు స్థలం లేక నిలబడి యుండిరి. హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం వంటి గొప్ప వక్త, తన గంభీర స్వరముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసమును చదివి వినిపించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు దైవ సహాయంతో ఈ వ్యాసంను వ్రాయడం. మౌలానా అబ్దుల్ కరీం గారిలాంటి గంభీర స్వరము గలవారు ఈ వ్యాసంను చదివి వినిపించడం, వేలాది మంది జనులు ఈ సభలో పాల్గొనడంను చూస్తుంటే దైవకాంతి ప్రభావంతో వారందరు సభకు హాజరైనట్లు తలపిస్తుంది. అంతేగాకా ఒక రహస్య హస్తము తన గురుత్వాకర్షణ శక్తి వలన ప్రతి ఒక్కరి హృదయాలను ఈ సభ వైపు లాగుకొచ్చినట్లు తలపించినది. ఆత్మ, మేధస్సు ఈ ఆధ్యాత్మిక ఆహారంతో సంతృప్తి చెందసాగాయి. ఒకవైపు వ్యాస నిర్ణయిత సమయం ముగిస్తుండగానే మౌలానా అబూ యూసూఫ్ ముహమ్మద్ ముబారక్ అలి సియాల్‌కోట్ తమ సమయాన్ని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇస్తున్నట్లుగా ప్రకటించిరి. దాంతో ప్రజలు ఆనందోత్సావాలలో మునిగిపోయిరి. ప్రాంగణమంతయు చప్పట్లతో మారు మ్రోగినది. ఇలా ప్రతి ఒక్కరు వివేక, విజ్ఞాన సవంధను పొందుటలో లీనమైనారు. మరల సమయం ముగిస్తుండగా వ్యాసం పూర్తి కాకముందే సభను ముగించరాదని నలువైపుల నుండి ప్రజలు కోరడంతో నిర్వాహకులు సమయాన్ని పెంచడం జరిగినది. ఫలితముగా ప్రజలు చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తపర్చుతూ నిర్విరామంగా నాలుగు గంటల పాటు సాగిన ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధతో సాయంత్రం 5:30 ని॥ వరకు విన్నారు. శ్రోతలు ఎంతగా లీనమైనరనగా 5 ప్రశ్నలకు సమాదానం చదివి వినిపించారని భావించసాగిరి. కాని హజ్రత్ అబ్దుల్ కరీం గారు ప్రియమైన శ్రోతలారా! ఇప్పటివరకు మీరు విన్నదంతయూ మెదటి ప్రశ్న యొక్క సమాదానమే, ఇంకా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని ప్రకటించగానే, శ్రోతలందరు ముక్త కంఠంతో నాలుగు ప్రశ్నల సమాధానాలు మిగిలినందున సభను మరో రోజు పొడుగించ వలెనని కోరడం ప్రారంభించిరి. వారి కోరికను మన్నించి సభ నిర్వాహకులు మరో రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించడం జరిగినది. ప్రజలు వారి ప్రకటనను స్వాగతిస్తు సంతోషాన్ని జరుపుకొనిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి-1, పుట 562)

**సభ నిర్వాహకుల ప్రకటన**

సభ నిర్వాహకులు డిసెంబర్ 27, 1896 నాటి కార్యక్రమము గూర్చి ఒక ప్రకటనను విధముగా పేర్కొనిరి.

“పండిత్ గోవర్ధన్ దాస్ ఉపన్యాసం తరువాత అరగంట విరామం గలదు. విరామం తరువాత ఒక ప్రముఖ న్యాయవాది ఇస్లాం గూర్చి ఉపన్యసించ వలసినది. అందుకే ప్రజలు తమ స్థానమును వీడలేదు. ఒకటిన్నర గంటల వరకు విశాలమైన ఇస్లామియా కాలేజ్ ప్రాంగణము పూర్తిగా జనముతో నిండినది. సుమారు 7 నుండి 8 వేల వరకు ప్రజలు ఆ ప్రాంగణంలో ప్రోగై ఉండవచ్చును. ఇందులో వివిద మతాల, సోసైటీల పండితులు, విద్వాంసులు మరియు గౌరవ ప్రదమైన వ్యక్తులున్నారు. అధిక సంఖ్యలో కుర్చీలు వేసిన,తివాచీలు పర్చినప్పటికి వందల మంది నిలబడక తప్పలేదు. నిలబడిన వారిలో ప్రముఖ ధార్మిక పండితులు పంజాబ్ అధికారులు, న్యాయవాదులు మరియు ప్రొఫేసర్లు, డాక్టర్లు, అసిస్టెంట్‌లు అనగా అనేక మంది ఉన్నత శ్రేణికి చెందిన వారు కలరు. వారందరు ఏకమై అత్యంత సహనంతో నిరంతరం నాలుగు ఐదు గంటలు ఒకే కాలిపై నిలబడి సభ కార్యక్రమాలను తిలకించినారు. దీనితో వారికి ఈ పవిత్ర సభపై ఎంత శ్రద్ధ ఉన్నదో తెలుస్తుంది. ఈ వ్యాస రచయిత స్వయంగా పాల్గొనకున్న వారి ముఖ్య శిష్యుడు ఒకరు మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్‌కోటిని ఈ వ్యాసమును చదువుటకు పంపినారు. కమిటి వారు ఈ వ్యాసానికి కేవలం రెండు గంటలే కేటాయించ బడినప్పటికి సభికుల శ్రద్ధను గమనించి వ్యాసము ముగిపే వరకు సభా కార్యక్రమము నిర్వహించబడునని సంతోషంతో ప్రకటించారు. వారి ప్రకటణ శ్రోతల కోరిక, ఆకాంక్ష ప్రకారమే ఉండెను. నియమిత సమయం ముగియగానే మౌల్వీ అబూ యూసుఫ్ ముబారఖ్ అలా తమ సమయాన్ని కూడ ఈ వ్యాసానికే ఇచ్చినప్పుడు సభికులు, నిర్వాహకులు సంతోషంతో మౌల్వీ గారికి కృతజ్ఞతలు తెల్పినారు. సభా కార్యక్రమము సాయంత్రము నాలున్నర గంటలకు ముగియవలసి ఉండెను. కాని సభికుల కోరిక మేరకు సాయంత్రము 5:30 వరకు నిర్వహించ వలసి వచ్చినది. ఎందుకనగా ఈ వ్యాసము సుమారు నాలుగు గంటలలో పూర్తి అయినది. ఆరంభము నుండి చివరి వరకు ఒకే రకమైన శ్రద్ధ, ఆసక్తి కల్గించినది.

(రిపోర్టు జాల్సా మజాయిబే ఆజం పుట 79-80)

ఈ వ్యాసము ముగిసే వరకు సాయంత్రమైన కేవలం ప్రథమ ప్రశ్నకు మాత్రమే సమాధానం చదివి వినిపించిరి. ఈ వ్యాసము పట్ల సభికులకు ఉన్న ఆసక్తి వలన కార్య నిర్వాహన కమిటి వారిని నాలుగవ రోజు కూడ సభను నిర్వాహించి మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు వినిపించాలని కోరినారు. ఎందుకనగా కమిటి వారి ప్రకటణ ప్రకారం మూడు రోజులే సభ జరుగవలెను. మూడవ వేధిక కార్య అధ్యక్షున్ని ముందుగానే నిర్ణయించారు. సభను మరొక రోజు పొడుగించుటకు నిర్వాహణ అధికారులు ప్రత్యక్షముగా అనుమతించినారు. అంతేగాకా సనాతన ధర్మము వారు, ఆర్య సమాజం వారు కూడ తమ వ్యాసము వినిపించవలసి ఉన్నందువలన సభ నిర్వాహకులు ఇస్లాం సేవ సమితి కార్యదర్శి, అధ్యక్షుల వారు అక్కడే ఉండడంతో భవనాన్ని మరో రోజు సభ నిర్వాహణ కొరకు అనుమతిని తీసుకొని నాలుగవ రోజు కూడ సభ జరుగుతుందని ప్రకటించినారు. సుమారు సాయంత్రము 5:30 గంటలకు వ్యాసము పూర్తి అయినది. ఈ విషయాన్ని సభ అధ్యక్షుల వారు క్రింది

పదాలతో నాటి కార్యక్రమాన్ని ముగించినారు.

" నా మిత్రులారా! గౌరవ నీయులైన మిర్జా గులాం అహ్మద్ గారి నుండి మొదటి ప్రశ్నకు సమాధానంను విన్నారు. గౌరవ నీయులైన మౌల్వీ అబ్దుల్‌కరీం గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపవలెను. వారు ఈ వ్యాసాన్ని అద్భుతమైన రీతిలో వినిపించారు. వ్యాసాన్ని వినుటకు మీరు చూపిన ఆసక్తి, శ్రద్ధపై నేను ప్రత్యేకముగా అభినందిస్తున్నాను. ముఖ్యముగా కార్యనిర్వాహన అధికారులు, ఇతర గొప్ప వ్యక్తుల ప్రత్యేక విన్నపం వలన కార్యనిర్వాహక కమిటి హజ్రత్ గులాం అహ్మద్ గారి వ్యాసపు మిగిలిన భాగాన్ని నాలుగవ రోజు నిర్వహించుటకు ప్రేరేపించినారు. ఇప్పుడు మఘ్రిబ్ నమాజ్ సమయం ఆసన్నమైనందున నేను అధిక సమయమును తీసుకోకుండా ముగిస్తున్నాను.

(రిపోర్టు జాల్సా అజీం మజాయిబ్ పుట 140)

**డిసెంబర్ 29, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారి మిగిలిన వ్యాసముపై ప్రశంస**

సభ చివరి సెషన్ డిసెంబర్ 29న నిర్వహించినారు. ఈ రోజు సాంప్రదాయానికి భిన్నంగా 9 గంటలు కాకముందే శ్రోతలు రావడం ప్రారంభించిరి. నిర్ణయిత సమయానికి మౌలానా అబ్దుల్ కరీం గారు, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారి ప్రఖ్యాత వ్యాసపు మిగిలిన భాగం చదువడం ప్రారంభించిరి. ఇప్పుడు 27 డిసెంబర్ వంటి పరిస్థితియే నెలకొంది. ప్రతి ఒక్కరు విగ్రహము వలె వింటున్నారు. ఈ వ్యాస విశిష్టత ఏమనగా ! ఈ సభలోనే ముస్లిమేతరులు ఇస్లాం బోధనలపై, పవిత్ర ఖుర్‌ఆన్ సత్యతపై చేసిన ఆరోపణలకు ఈ వ్యాసములో సంతృప్తి కర సమాధానం ఇవ్వడం జరిగినది. అంతేగాకా ముస్లింల ఇతర ప్రతినిధులు ఇస్లాం పవిత్ర చిత్రముపై చల్లిన బురదను దీని ద్వారా దూరం చేయడం జరిగినది. అంతేగాకా ఒకరోజు ముందు మౌల్వీ ముహ్మద్ హుస్సేన్ బాటాల్వి ఇస్లాంలో చమత్కారాలు లేవని తన ఉపన్యాసంలో మోపిన నిందకు ఇందులో రద్దు గలదు. అనేక మంది ఆనంద పరవశంతో ఎక్కిల్లు పడుచు ఏడ్వసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు పేర్కొనిరి:

"ఒకవేళ నేను ఇప్పుడు వివరించిన విషయాల స్థాయిని బహిర్గతము చేయనిచో నేను ప్రాణ కోటిపై దౌర్జన్యము చేసిన వాడనవుతాను. ఇప్పుడు నేను సవివరంగా వివరించిన దైవ వాణి ముఖాముఖి స్థాయిని దైవానుగ్రహం నాకు ప్రసాదించినది. తద్వారా నేను అంధులకు చూపునిచ్చి, అన్వేషకులకు రహస్య మార్గమును చూపెదను. మరియు సత్యాన్ని స్వీకరించు వారికి ఈ పవిత్ర ఖుర్‌ఆన్ శుభవార్తను అందించెదను. దీనిని గూర్చి మాట్లాడేవారు అనేకులు గలరు. కాని పొందేవారు కొందరు మాత్రమే గలరు. మానవుడు ముక్తి, శాశ్వత ఆనంధము పొందుటకు కావలసినది పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించడం ద్వారనే పొందగలరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. నేను చూసినది ప్రజలు చూడాలి, నేను విన్నది ప్రజలు విని కథనాలను వీడి వాస్తవాన్ని గమనించినచో ఎంత బాగుండునో!.

కేవలం ఇస్లాం మాత్రమే ఆ మార్గానికి శుభవార్తను అందజేయుచున్నది. ఇతర జాతులు దైవ వాణిని మూసివేసినాయి. దీనిని దైవం మూసివేయలేదు. నిశ్చయముగా ఇది మానవుని కల్పితమేనని గుర్తుంచుకొనుము. అంతేగాకా ఏ విధముగానైతే మనము కన్నులు లేకుండా చూడలేమో, నాలుక లేనిదే మాట్లాడలేమో అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్ లేనిదే ఆ ప్రియమైన ప్రియున్ని చూడలేమని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. నేను యువకుడి నుండి వృద్ధాప్యంనకు చేరినాను. కాని ఈ పవిత్ర ఖుర్‌ఆన్ నుండి ప్రయోజనం పొందనిదే వివేకవంతులైనట్లుగా నేను ఎవరినీ చూడలేదని నేను సత్యాన్వేషకులకు తెలుపుచున్నాను.

(జల్సా ఆజం మజాయిబ్ పుట 203, ప్రథమ ప్రచురణ)

ఇప్పుడు కూడ ఉపన్యాసము మధ్యలోనే మళ్ళీ సమయం అయిపోయినది. కావున సమయాన్ని పెంచాలని ప్రజలు, అధ్యక్షులు ఇరువురు కోరినారు. సభా నిర్వాహణ కమిటి వారి విన్నపాన్ని మన్నించి వేల హృదయాలను ఆనందములో ముంచివేసినది.

(రిపోర్టు జాల్సా మజాయిబే ఆజం పుట 11)

**వ్యాసము విజయవంతమవుతుంది**

ఈ వ్యాసము ఘనముగా పూర్తి అయినది ప్రజలందరు ముస్లింలకు శుభకాంక్షాలు తెల్పినారు. ఇస్లాం విజయానికి ఈ వ్యాసము కారణమైనది. ఈ వ్యాసము దేశమంతట ఖ్యాతిని పొంది, ప్రపంచ నలుదిక్కుల చర్చింప బడినది. అంతేగాకా ఈ వ్యాసము లేనిచో నేడు ఇస్లాం నిందకు గురి అయ్యేదని ముస్లింలు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచినారు. ఇస్లాం విజయము సాధించినదని, హుజూర్ వ్యాసము గెలుపొందినదని అందరు కొనియాడిరి. ఈ ఘన విజయాన్ని దేశ ప్రముఖ పత్రికలు సివిల్ అండ్ మిలిట్రి గెజిట్, శేషా పత్రిక, చౌద్వీం సది, సిరాజుల్ అక్బార్, ముషిరే హింద్, సాదిఖుల్ అక్బార్ మరియు ముఖ్బరే దక్కన్, వజీర్ హింద్, జనరల్ వ గౌహర్ ఆసిఫి (కోల్‌కత్త) వంటి పత్రికలు ఈ వార్తను సువర్ణ అక్షరాలతో ప్రచురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కృతజ్ఞతలు తెల్పినాయి. ఆదే విధముగా ఈ వ్యాసాన్ని ప్రశంసిస్తూ అనేక శీర్షికలు ప్రచురించినాయి.

(హఖీ ఖతుల్ వహీ పుట 279)

**లాహోర్ సివిల్ అండ్ మిలిట్రి గెజిట్ పత్రిక సమీక్ష**

"ఈ సభలో శ్రోతలకు ఇస్లాంకు ప్రాతినిధ్యం, రక్షణ నిపుణులైన మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని వ్యాసముపైనే ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఉండెను. ఈ వ్యాసమును వినుటకు సమీప, సుదూర ప్రాంతాల నుండి వివిధ వర్గాల ఒక పెద్ద జన సమూహం వచ్చినది. మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు స్వయంగా రాలేక పోయినందున తమ శిష్యుడు అబ్దుల్ కరీం సియాల్‌కోటి గారు ఆ వ్యాసంను చదివి వినిపించారు. ఈ వ్యాసమును డిసెంబర్ 28 నాడు మూడు గంటల పాటు చదువడంతో శ్రోతలు ఎంతో శ్రద్ధతో ఆలకించారు. కాని ఈ మూడు గంటల వ్యవదిలో కేవలం మొదటి ప్రశ్న సమాధానమే పూర్తి అయినది. సమయం దొరికనచో మిగిలిన భాగమును కూడ వినిపించెదనని మౌల్వీ అబ్దుల్ కరీం గారు వాగ్దానం చేసినారు. అందువలన సభ నిర్వాహణ కమిటి అధ్యక్షులు ఈ సూచనను అంగీకరిస్తూ సభను 29 వతేదికి పొడిగించినారు.

"పంజాబ్ అబ్ జరూర్" పత్రిక కూడ ఈ వాఖ్యలతోనే హజ్రత్ మిర్జా సాహెబ్ వ్యాసముపైనే నివేధికను ప్రచురించినది.

(జమీమా అన్‌జామే ఆథమ్, పుట 32, పాద పీఠిక)

**చౌద్వీ సదీ పత్రిక సమీక్ష**

మిర్జా గులాం అహ్మద్ ఉపన్యాసము, ఉపన్యాసము లన్నింటిలోను ఉత్తమమైనది. మరియు సభకు ప్రాణం వంటింది. దీనిని ప్రఖ్యాత వక్త మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్‌కోటి చాలా ప్రావీణ్యంతోను, స్పష్టముగాను చదివి వినిపించిరి. ఇది రెండు

రోజులలో పూర్తి అయినది. 28 డిసెంబర్ నాడు సుమారు నాలుగు గంటలు, 29 డిసెంబర్ నాడు 2 గంటల పాటు కొనసాగినది. ఈ విధముగా మొత్తము 6 గంటల పాటు ఈ ఉపన్యాసము చదువబడినది.

మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఈ ఉపన్యాసం ప్రారంభించినప్పటి నుండి శ్రోతలందరు ముగ్ధులైనారు. ప్రతి వాక్యానికి ప్రశంసల వర్షం కురిసినది. తరుచుగా ఒక్కొక్క వాక్యమును మరల చదువమని కోరుచున్నారు. జీవితంలో ఇటువంటి ఉపన్యసామును మేము వినలేదు. ఇతర ధర్మాల వారు అనేక మంది ఉపన్యసించి నప్పటికీ వాస్తవముగా వారి ఉపన్యాసములు నియమిత ప్రశ్నలకు సమాధానములు తెలుపలేక పోయాయి. అనేక మంది వక్తలు కేవలం నాలుగవ ప్రశ్ననే తీసుకొని మిగిలిన ప్రశ్నలను నామ మాత్రముగా పేర్కొన్నారు. చాలా మంది మంచి వక్తులుగా గుర్తింపు పొందినప్పటికీ వారి ఉపన్యాసములు అర్థ రహితముగా ఉన్నవి. కేవలం మిర్జా గులాం అహ్మద్ గారి ఉపన్యాసములోనే ప్రతీ ప్రశ్నకు విడి విడిగా, మరియు సవివర సంపూర్ణముగా సమాధానము కలదు. దీనిని శ్రోతలంత చాలా శ్రద్ధతో విన్నారు. ఇది ఉత్తమమైనదని, అమూల్యమైనదని కొనియాడినారు. మేము మిర్జా గారి శిష్యులము కాదు, వారితో మాకు ఎలాంటి సంబంధము లేదు. కాని న్యాయమును గాయపర్చలేము. పవిత్ర ఆత్మ కలవారు, వివేక వంతులు అలా చేయలేరు. ప్రశ్నలన్నింటికి మిర్జా గులాం అహ్మద్ గారు పవిత్ర ఖుర్ఆన్ నుండే సమాధానములు ఇచ్చినారు. మరియు ఇస్లాం యొక్క గొప్ప సిద్ధాంతాలను, తేజస్సును వివేక నిదర్శనాలతోను, సహజ సిద్ధాంత పరిదితోను వివరించినారు. ముందుగా వివేక జ్ఞానముతో ఆధ్యాత్మిక సమస్యను నిరూపించి, తరువాత దానికి పరిష్కారము దైవ గ్రంథము నుండి సూచించుట చాలా గొప్ప విషయము. మిర్జా సాహెబ్ కేవలం ఖుర్ఆన్ తత్వాన్ని తెలుపుటయే గాక పవిత్ర ఖుర్ఆన్ వాక్యలతో దాని తత్వ జ్ఞానమును, పదాల ప్రత్యేకతను వివరించినారు. మిర్జా గారి ఉపన్యాసము అన్ని విధాలుగా పరిపూర్ణమై అన్నింటిలోను ఉత్తముగా ఉండెను. దీనిలో అనేక వివేక, ఆదేశ, విజ్ఞాన, సత్యాలు ముత్యాల వలే ప్రకాశించినాయి. దైవ తత్వంను వివరించిన తీరును చూసి అన్ని ధర్మాల వారు ఆశ్చర్యమునకు గురైనారు. మరొకరి ఉపన్యాస సమయములో ప్రజలు అంతగా ప్రోగు కాలేదు. కాని మిర్జా సాహెబ్ ఉపన్యాస సమయంలో హాలు క్రింద, పైన పూర్తిగా నిండినది. శ్రోతలందరు శాంత చిత్తులై ఉన్నారు. మిర్జా గారు మరియు ఇతరుల ఉపన్యాసములలో గల వ్యత్యాసం ఏమనగా !, మిర్జా గారి ఉపన్యాస సమయంలో ప్రజలు తేనే టీగల వలె గుమిగూడినారు. ఇతరల ఉపన్యాస సమయంలో అనాసక్తి, అశ్రద్ధ వలన శ్రోతలలో కూర్చున్న వారు కూడ లేచిపోవడం జరిగినది. మౌల్వీ ముహ్మద్ హుస్సేన్ బాటాల్వీ గారి ఉపన్యాసము పూర్తిగా సర్వ సాధారణమైనదై, మనము నిత్యం వినేనటువంటి ముల్లాల ధోరణిలో సాగినది. దానిలో ఆశ్చర్యం కల్గించు ప్రత్యేక అంశాలు ఏమియునూ లేవు. అతని రెండవ ఉపన్యాస సమయంలో అనేక మంది హాలు నుండి భయటకు వెళ్ళినారు. వారు తన ఉపన్యాసమును నిర్ణయిత సమయం కన్న ముందే ముగించినారు. కాని మిర్జా గులాం అహ్మద్ గారి ఉపన్యాపమును ముగించుటకు లాలా దుర్గా ప్రసాద్ గారు స్వయంగా 10 నుండి 15 నిమిషాల వరకు అధిక సమయాన్ని ఇచ్చినారు. ఆ ఉపన్యాసము ఎంత అద్భుతముగా, మధురముగా ఉన్నదనగా దానిని వినుటమే గాని ఆ మాధుర్యాన్ని వివరించలేము. మిర్జా గులాం అహ్మద్ గారు మానవ పుట్టుక నుండి మరణం వరకు, వైకుంత స్థితి మరియు ప్రళయకాలపు స్థితులను తెల్పుచు స్వర్గ నరకములను కనుల ముందు ఆవిష్కరించినారు. ఇస్లాం యొక్క శత్రువులు కూడ నేడు ఈ ఉపన్యాసమును ప్రశంసించారు. ఈ ఉపన్యాసము త్వరలోనే సభా నివేధికలో ప్రచురించ బడుచున్నందు వలన వేచి ఉండమని నేను ప్రేక్షకులను ప్రేరేపిస్తున్నాను. ఇంకా ముసల్మానులలో మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి గారి ఉపన్యాసము కొంత వరకు ఆసక్తిగా ఉన్నప్పటికి నిత్య ఉపదేశము వలే యున్నది. ఈ సభకు అవసరమైన తాత్విక రీతిలో లేదు. ఇతర మతాల వారు మాటలలో అంగీకరించినా, అంగీకరించక పోయినా ఇస్లాంకు విజయము వరించి, దాని వైభవము ప్రదర్శితమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి పూర్తి అయి ఇస్లాంనకు విజయం లభించినది. ఈ పోటి హజ్రత్ మూసా అలైహిస్సలాం, మాంత్రికుల మధ్య నెలకొన్న పోటి వలే ఉన్నది. సర్వ ధర్మాల వారు తాము కర్రలను పాములుగా సిద్దము చేసినామని భావిస్తుండిరి. కాని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తాల ద్వారా ఇస్లాం సన్మార్గ చేతి కర్రను ఒక పవిత్ర, సంపూర్ణ ఉపన్యాస రూపంలో వారిని ఎదుర్కొనుటకు విడువగా అది కొండ చిలువై అన్నింటిని మ్రింగి వేసినది.

## సర్వధర్మ సమ్మేళనంలో ఇస్లాం ఘన విజయము గూర్చి కలకత్తా వార్త పత్రిక జబల్ వ గౌహరే ఆసిఫి సమీక్ష

సర్మ ధర్మ సమ్మేళన మహా సభలో ఇస్లాం ప్రాతి నిథ్యానికి తగిన వ్యక్తి ఎవరనేది ఇంతకు ముందే మా పత్రికలో చర్చ జరిగిన విషయం పాఠకులందిరికి తెలిసినదే. మహా సభ కార్యక్రమాల గూర్చి తెలుపక ముందే దీనిని తెలుపుట అనివార్యమని భావిస్తున్నాను. మా గౌరవ పాత్రికేయుడు న్యాయముగా, ఈర్ష్యకు తావు లేకుండా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని ఎన్నుకున్నారు. మౌల్వీ సయ్యద్ ముహమ్మద్ ఫకరుద్దిన్ ఈ ఎన్నికను బలపరుస్తూ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ తో పాటు సర్ సయ్యద్ అహ్మద్ అలిగడ్‌ను కూడ ఎన్నుకొన్నారు. దానితో పాటు వీరిద్దరిలో ఇస్లాం ప్రతినిధిగా మిర్జా గులాం అహ్మద్ గారిని ఎంచుకున్నారు.

మా విశ్వసనీయ సమాచారం మేరకు సభా నిర్వాహకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారిని మరియు సర్‌సయ్యద్ అహ్మద్ గారిని సభలొ పాల్గొనాలని ప్రత్యేక ఉత్తరము వ్రాసినట్లు తెలిసినది. అనారోగ్య కారణంగా హజ్రత్ మిర్జా గారు సభలో స్వయముగా పాల్గొనలేక పోయిన తమ వ్యాసమును పంపి దానిని చదువుటకు తమ ముఖ్య అనుచరుడు మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్ కోట్‌ను నియమించినారు. కాని సర్ సయ్యద్ అహ్మద్ సభలో పాల్గొనడానికి, తన వ్యాసాన్ని పంపడానికి వెనుకాడినారు. వారు వృద్ధాప్యానికి చేరుకున్నందు వలన ఇటువంటి సభలలో పాల్గొనలేరని కాదు. లేదా ఆ సమయంలో మీరట్‌లో ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్ ఉందని కాదు. మత పరమైన సభలు వారి హోదాకు తగినవి కావని వారు పాల్గొనలేదు. తాను మత సంస్కర్తను గాని, ఉపదేశకున్ని గాని, మౌల్వీ గాని కానని, ఈ పని వారిదేనని తమ లేఖలో స్పష్టముగా వ్రాసిరి. ఈ లేఖను మేము మా పత్రికలో మరెప్పుడైన ప్రచురించెదము. మౌల్వీ సయ్యద్ ముహమ్మద్ అలి కాన్పూర్ , మౌల్వీ అబ్దుల్ హఖ్ దిల్లి, మౌల్వీ అహ్మద్ హుస్సేన్ అజీమాబాద్

వంటి వారు ఈ సభ వైపు ఎలాంటి ఆసక్తిని కనబర్చక పోవడమే గాకా వ్యాసము చదువుటకు లేదా చదివించుటకు కూడ సంకల్పించ లేదని మాకు తెలిసినది. ఒకరిద్దరు ఉలమాలు ధైర్యము చేసి మేమున్నామని ముందుకు వచ్చినా, నియమిత అంశాలను చర్చించలేక తల, తోక లేకుండా మాట్లాడినారు. ఇది మా రాబోవు వార్తలలో స్పష్టమగును. ఈ సభా కార్యక్రమాలను పరిశీలించిన పిదప కేవలం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారే ఈ పోటి మైదానంలోకి దిగి ఇస్లాం ప్రాతినిధ్య విధిని పూర్తిగా నిర్వర్తించినారని ఋజువైనది. ఇస్లాం ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నుకొనుటలో పెషావర్, జిహ్‌లుం, షాహపూర్, రావల్ పిండి, బేరాకోషాబ్, సియాల్‌కోట్. జమ్ము, వజీరాబాద్, లాహోర్, అమృత్‌సర్, గుర్‌దాస్ పూర్, లుధియానా, సీమ్లా, దిల్లి, అంబాలా, పటియాలా, కపూర్తల, దెహరదూన్, మద్రాస్, బోంబాయి, హైద్రాబాద్ దక్కన్, బెంగుళూర్ మొ॥ ప్రాంతాల వివిధ ఇస్లాం వర్గాల వారు సంతక పత్రాలు పంపి వారిని ఎన్నుకున్న నమ్మకాన్ని వమ్ము చేయలేదు. ఈ సభలో హజ్రత్ మిర్జా సాహెబ్ వ్యాసము లేనిచో ముస్లింలకు ఇతర మతాల వారి ముందు అవమానం, సిగ్గుతో తలదించుకోవలసి వచ్చేది. కాని శక్తి వంతుడైన అల్లాహ్ పవిత్ర ఇస్లాం ధర్మమును పరాజయం నుండి రక్షించినాడు. అంతేగాకా ఈ వ్యాసము వలన ఇస్లాంకు అనుకూలమైన వారే గాకా వ్యతిరేకులు కూడ ఉత్సాహముగా ఈ వ్యాసము జయించినదని కొనియాడిరి. అంతేగాకా వ్యాసము పూర్తి అయిన పిదప ఇస్లాంను నిరాకరించు వారు కూడ ఇస్లాం యొక్క సత్యత బహిర్గతమైనదని, ఇస్లాం జయించినదని కొనియాడిరి. ఈ ఎన్నిక సరైనది, తిరుగు లేనిది, దీనిని వ్యతిరేకించుటకు ఏ మాత్రం వీలు లేదు. మాకు గర్వకారణం. ఎందుకనగా దీనిలోనే ఇస్లాం వైభవము, ఘనత, సత్యం ఇమిడి యున్నాయి. ఇదియే వాస్తవము. ఈ సర్వ ధర్మ మహాసభ భారత దేశములో రెండవదైనప్పటికి దీని వైభవము, గొప్పదనము, ఘనత వలన ఇంత వరకు జరిగిన మహా సభలను వెనుకకు నెట్టినది. భారతదేశ వివిధ ప్రాంతాల విద్వాంసులు ఇందులో పాల్గొన్నారు. మరియు మా మద్రాస్ వారు కూడ ఇందులో పాల్గొన్నారని తెలుపుచు మేము ఆనందిస్తున్నాము. ఈ సభపై గల ఆసక్తి వలన నిర్ణయిత మూడు రోజులే గాకా మరో రోజు పొడిగించవలసి వచ్చినది. సభ నిర్వాహణకై లాహోర్‌లోని ఇస్లామియా కళాశాల అతి పెద్ద భవనాన్ని ఎంచుకున్న కూడ అధిక సభ్యుల వలన అది చిన్నదైపోయినది. పంజాబ్ ప్రముఖులే గాకా చీఫ్ కోర్టు, అలాహాబాద్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి బాబు ప్రఫుల్ చందర్ గారు మరియు మిస్టర్ బెనర్జి చాలా సంతోషంగా ఈ సభలో పాల్గొన్నారు. ఇది ఈ సభ గొప్ప దనానికి, వైభవానికి నిదర్శనము.

### ఈ ఉపన్యాసం పరిభాషలో అనువాదము మరియు అంతర్జాతీయ ఆదరణ

ఈ ప్రముఖ ఉపన్యాసం మొదటి సారిగా ఉర్దు భాషలో పుస్తకంగా ప్రచురితమైనది. ఆ తరువాత వివిధ భాషలలో అనువాదం చేయబడినది. కావున ప్రపంచ ప్రముఖ భాషలలో అనగా అరబీ, ఫార్సీ, ఇంగ్లీషు, జర్మనీ, ఇండోనేషియాన్, హాస్పావీ, బర్మీ, చైనీస్, సహీలీ లోనే కాక కన్నారీ, హిందీ మరియు గుర్మిఖీ వంటి భాషలలో దీని అనువాదం ప్రచురితమైనది. స్వప్నంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఇస్లాం ప్రచరణ, ప్రచారంలో ప్రపంచమంతట ప్రభావ మార్గం అవుతున్నది. ముఖ్యముగా పాశ్చాత్య దేశాలలో ఇస్లాం బోధనలు బాగా ఆదరణ పొందుటలో ఈ ఉపన్యాసం కీలక పాత్ర పోషించినది. అనేక మంది ముస్లీమేతరులు దీన్ని చదివి ఇస్లాంను స్వీకరించినారు. ఇది తన పవిత్ర ప్రకాశంతోఅనేక మందిని సత్యము ఋజు మార్గపు కాంతుల వైపు ఆకర్షించినది.

### పాశ్చాత్య విశ్లేషకుల దృష్టిలో ఇస్లాం తత్వజ్ఞానం

అమెరికా మరియు యూరప్‌లో ఇస్లామి ఉసూల్ కీ ఫిలాసఫి నీ అనువాదించగా మంచి ఆదరణ లభించినది. పాశ్చాత్య విశ్లేషకులు దీన్ని చాలా ప్రశంసించినారు. అందులోని కొన్ని ఉదాహరణలన్ని ఈ క్రింద వ్రాస్తున్నాము.

1) ప్రముఖ రష్యా విశ్లేషకుడు అకౌంట్ టాల్‌స్టాయి ఇలా వ్రాసిరి:

The ideas are very profound and very true.

2) థియోసాఫికల్ బుక్ నోట్స్ వారు ఇలా పేర్కొన్నారు.

Admirably calculated to oppend to the student of comparative religion, who eill find exactly what he wants to know as MOhammedan doctines on souls and bodies, divine existence moral law and mushelse.

అనగా ! ప్రశంసనీయ రీతిలో, నిఖచ్చిత ధర్మాల పోటిలో విద్యార్థులను ఆకర్షించే విధముగా ముహమ్మద్ సిద్ధాంతాల వెలుగులో ఆత్మ, శరీరం, ఆధ్యాత్మిక జీవితం, నైతిక విలువలు వాటి సంబంధ విషయాలన్ని తెలుసుకోవాలనకునే వారికి ఇందులో చాలా లాభాలున్నాయి.

3) ది ఇంగ్లీష్ మేయిల్ తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పినది:

A summary of really Islamic ideas. (The english mail, 27-10-1911)

ఇస్లాం వాస్తవ భావాల సారంశము.

4) దీ బ్రిస్టల్ టైమ్స్ అండ్ మిర్రర్ ఇలా విశ్లేషించిరి.

Clearly it is ordinary person who thus addressess him self to the west (The bristol times and mirror)

పాశ్చాత్య దేశాలల వారిని ఈ విధముగా సంబోదించు వ్యక్తి ఖచ్చితముగా సాధారణ వ్యక్తి కాదు.

5) ది డేయిలీ న్యూస్ షికాగో వారు ఇలా వ్రాసిరి.

Charactor of the author is apparent the del out and earnast(The daily news chicago, 16 march 1912)

ఈ రచయిత వ్యక్తిత్వం అత్యంత స్వచ్ఛత, వాస్తవంపై ఆధారపడి యున్నది.

6) ది ఇంగ్లో బెల్జియం టైమ్స్ ఈ పుస్తకంను గూర్చి తన అభిప్రాయమును ఇలా వ్యక్త పర్చెను.

The teaching of islam turns out a wonderfull commentary on the Quran(The muslim scripture it self. The authors method has a further moral, and this is one which to our mind. all writers on religious treatise should be affirmative rather than negative in charecter. It should insist on the defects of another. The teaching of islam demonstrates the principle in a pre-eminent degree. and the result is that the author has been able with out bring in the

last bitter towards any non- muslim system, guide the reader to an appreciation of muslim fundamentals such as world have been impossible other wise the book rings with sincerity and conviction.

(The anglo-Belgion times Brussels)

టీచింగ్ ఆఫ్ ఇస్లాం ముసల్మానుల దైవ గ్రంథము పవిత్ర ఖుర్ఆన్ యొక్క వివరణ వంటిది. రచయిత పేర్కొన్న విధానంను చూసినచో వారిలోని నైతికతను తెలుపుచున్నది. ధర్మముపై స్పదించే రచయితలందరు దీనిని దృష్టి యందుంచుకొవాలని మా భావన. అదేమిటనగా ఒక ధార్మిక గ్రంథము సత్యతతో కూడికొని ఉండాలే గాని అవాస్తవికత అందులో ఉండకూడదు. అది వ్యవస్థ సుగుణాలను విశదీకరించే విధముగా ఉండాలి గాని, ఇతరుల బలహీనతలను ఎత్తి చూపేలా ఉండరాదు. టీచింగ్ ఆఫ్ ఇస్లాం పుస్తకం ఈ సిద్ధాంతాలన్నింటిని తనలో కల్గి యున్నది. అందువలనే దీని రచయిత పాఠకుణ్ణి ఇస్లాం ప్రాథమిక సూత్రాలను ప్రశంసించుటకు ప్రేరేపించుటకై ముస్లిమేతర వ్యవస్థను విరుద్ధముగా, కఠినముగా వ్యవహరించలేదు. ఇది మరే విధముగాను సాధ్యము కాదు. ఏదేమైన ఈ పుస్తకము స్వచ్ఛత మరియు వాస్తవికతలపై ఆధారపడి ఉన్నది.

(సిల్‌సిలా అహ్మదియ్యా, పుట 71-72)

ప్రియ పాఠకులారా! " సర్వ ధర్మ సమ్మేళనం దైవ ఆకాంక్ష ప్రకారమే నిర్వహించినారని అర్థమవుతుంది. తద్వారా ఇస్లాం ప్రకాశవంత, కాంతివంతమైన ముఖాన్ని సర్వ ధర్మాలపై ప్రదర్శించాలి. "లియుజ్ హిరహు అల ద్దీని కుల్లిహి" సర్వ ధర్మాలపై ప్రదర్శించాలనే వాగ్దానం ప్రకారం అసత్య ధర్మాలపై ఇస్లాం అద్భుత విజయాన్ని అందించాలి. అంతేగాకా జరియుల్లాహు ఫి ఉలలిల్ అంబియా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇస్లాం ప్రతినిధిగా సర్వధర్మాల పోటి మైదానంలో అజేయ సైనికునిగా, ఈ సర్వ ధర్మాల యుద్ధ రంగంలో అజేయ కమాండర్‌గా నిలిచినారు.

కావున ఈ సర్వ ధర్మ సమ్మేళన మహాసభ దైవాకాంక్ష ప్రకారమే జరిగినది. ఇందులో ప్రపంచ సర్వ ధర్మాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇలా ఈ మహాసభలో ఇస్లాం ప్రతిష్ట రెట్టింపు అయినది. ఇదే విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు దైవవాణి ద్వారా ముందుగానే తెల్పినారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిపూర్ణ ఛాయచిత్రముగా హజ్రత్ మహ్ది ఘనతను ముస్లిములే గాకా ఇతరులు కూడ కొనియాడిరి. పవిత్ర ఖుర్ఆన్ కు వివరణగా ఈ ఉపన్యాసము నేడు ''ఇస్లాం తత్వ జ్ఞానం'' నామముతో ప్రచురితమైనది. ఇది 120 సంవత్సారాల నుండి అహ్మదీయుల ఆధ్యాత్మిక దాహాన్ని తీర్చుటమే గాకా అహ్మదీయేతర ముస్లిం, ముస్లిమేతరుల మనశ్శాంతికి కారణమవుచున్నది. దీని ద్వారనే అనేక మంది స్వయముగా అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఈ ఉపన్యాసం ద్వారా విశ్వ మానవాళి వేగంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించి శాశ్వత జీవితాన్ని పొందాలని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సత్య విధేయుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై రాత్రింభవళ్ళు దురూద్, సలాంలు పంపేవారు కావలని దుఆ చేస్తున్నాము. (ఆమీన్)

అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్, వ అలా అబ్దిహిల్ మసీహిల్ మౌవూద్, మ బారిక్ వ సల్లిం ఇన్నక హమీద్ ఉమ్మజీద్. ✡✡✡

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రవచనములు

పిరికివాడు. ఎందుకనగా అతడు ఇంద్రియలోలుడు. (హదీస్ ప్రకారము కోపమును ఆపుకొనువాడు నిజమైన శూరుడు) శూరుడనగా ఒక స్థిరమైన సంకల్పమును పూర్తి చేయు వరకు వెనుకాడడు. వారిదియుననిరి. ఇస్లాం పురోగతి కొరకు మూడు అంశములు శపథము చేయుము. **మొదటిది** అల్లాహ్‌తో భయపడు కార్యమొనరింతుము. ధర్మమును అశ్రద్ధ దృష్టితో చూడము. ముందు మన కర్మలను దిద్దుకొందుము. **రెండవది** ఇస్లాం ప్రచారములో పూర్తిగా శ్రద్ధ వహించి ప్రపంచ ప్రతి వ్యక్తికి ఇస్లాం శిక్షణ అందునట్లు చేయుదుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణములు, సత్కార్యములు, అందమైన జీవిత పద్ధతులు తెలియ జేయుదుము. **మూడవది**. మీరు ముస్లింలను ఆర్థిక, నాగరికత బానిసత్వ విమోచన కొరకు పూర్తిగా ప్రయత్నింతురు.

*(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పేజీలు 555, 556)*

"నా ప్రాణము ఎవరి అధీనములో నున్నదో ఆ అల్లాహ్ పై ప్రమాణము చేసి తెలుపుచున్నాను. నన్ను అతడే పంపి, అతడే నా పేరు సందేశహరుడు అని సూచించెను. అతడే నన్ను మసీహ్ మౌవూద్ అని పిలిచెను. సుమారు మూడు లక్షల వరకు అతడే నా సత్యమునకు పెద్ద పెద్ద సంకేతములు వ్యక్తపరచెను. వాటిలోని కొన్ని ఉదాహరణగా ఈ పుస్తకములో కూడ వ్రాయబడినవి. వేలాది సంఖ్యలో నున్న అతని మహిమాన్విత కార్యములు, స్పష్టమైన సంకేతములు నా సత్యమును బలపరచుచు సాక్ష్యమివ్వనిచో నేనెవరితో అతని సంభాషణను బహిరంగపరచే వాడిని కాదు. ఇది అతని వాణి అని నేను గట్టిగా అనలేకపోయేవాడిని. కాని అతని మాటలకు సహాయముగా అతను ఆచరించి చూపెను. అవి అతని ప్రకాశవంతమైన ముఖమును చూపుటకు స్పష్టమైన, కాంతివంతమైన దర్పణముగా పనిచేసెను".

*(తతిమ్మ హఖీఖతుల్ వహీ-రూహానీ ఖజాయిన్ సంపుటి 22 పుట 503)*

### ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్



# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, జాన్ అలెగ్జాండర్ డూయిల ఆధ్యాత్మిక పోటి.

# యూరప్, అమెరికాలో ఇస్లాం వైభవ విజయ ప్రతిధ్వని.

(తాహిర్ అహ్మద్ తారిఖ్ నాయిబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా)

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రపంచ ధర్మాల సంస్కరణ కోసం అవతరింపజేశాడు. అల్లాహ్ తాలా దైవ వాణి ద్వారా వారికి "జరియుల్లాహ్ ఫి ఉలల్ అన్బియా" అనే బిరుదునిచ్చాడు. అందుకే సర్వ ధర్మాల సిద్ధాంతాలను సంస్కరించుట తమరి బాధ్యత. ఆ సంస్కరణల లక్ష్యము వలనే వారు అన్ని ధర్మాల వారితో పోటి పడవలసి వచ్చినది. అందుకే వారు ఇతర ముస్లిం పండితులతో మరియు నేతలతో దుఆ మరియు ఖుర్ఆన్ మజీద్ విశ్లేషణ విషయంలో పోటి పడగా, హిందువులు, క్రైస్తవులు, ఆర్యులు మరియు ఇతర ధర్మల వారితో దైవ చిహ్న ప్రదర్శన, దు:ఆల సేకరింపు మరియు ఇస్లాం ధర్మము యొక్క సత్యతను నిరూపించు విషయంలో అవకాశం కలసివచ్చెను.

తమరికి పోటీగా సాదుల్లాహ్ లుధియాన్వి, పండిత్ లేఖ్రాం, పాద్రి అబ్దుల్లా ఆథమ్ మరియు జాన్ అలెగ్జాంర్ డూయి వంటి బద్ధ శత్రువులు నిలిచారు. కాని తమరి భవిశ్యవాణి ప్రకారం వారు వినాశనము చెందినారు. తమరి ఆగమన సమయమున భారతదేశంలో ఇస్లామ్‌కు వ్యతిరేకముగా క్రైస్తవ ధర్మ పండితుల ఆగడాలు అధికమైనాయి. అంతేగాకా వారు అతి త్వరలోనే మేము భారతదేశము నంతయు క్రైస్తవముగా మార్చెదమని, భారతదేశపు ప్రతి పట్టణములో క్రైస్తవ జెండాను ఎగరవేయుదుమని ప్రగల్భాలు పలుకుచుండిరి. ఎంతో మంది సాధారణ ముస్లిములు, పండితులు వారి ఎరవేతకు బలైనారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ సహాయ సహకారాలతో క్రైస్తవ మత ప్రచారకులతో, వారి పండితులతో పోటీగా నిలిచిరి. చివరికి వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను వదిలించుకొనుట కష్టతరమాయెను. ఈ విధముగా తమరి సందేశము యూరప్ మరియు అమెరికా వరకు చేరుకున్నది. ఫలితముగా తమరు భారతదేశ ప్రవక్తగా గుర్తింపుపొందిరి. తమరి ఈ అభివృద్ధి, ప్రఖ్యాతిని చూస్తూ ఇస్లాం పట్ల ద్వేషము, వైరము పెట్టుకొనే జాన్ అలెగ్జాండర్ డూయి అనే వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో క్రైస్తవ ప్రతినిధిగా పోటీ పడుచూ తన అదృష్టమును పరీక్షించుకొనుటకు నిశ్చయించుకున్నాడు. ఈ పోటి ఫలితముగా యూరఫ్, అమెరికాలో ప్రతిధ్వనించిన ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశమును గూర్చి సంక్షిప్తముగా మీముందు ప్రస్తావించెదను:

జాన్ అలెగ్జాండర్ వాస్తవానికి స్కాట్‌లాండ్‌కు చెందినవాడు, కాని అతని బాల్యములోనే వారి తల్లిదండ్రులు ఆస్ట్రియాకు వలస వెళ్ళడం వలన అతడు కూడ అక్కడికి వెళ్ళవలసి వచ్చినది. ఆ తరువాత కాలంలో అనగా 1872 సంవత్సరము నుండి అతడు ఒక సాఫలీకృతుడైన ఉపన్యాసకుడిగా, ఒక ఆధ్యాత్మిక పండితుడిగా ప్రజలలో గుర్తింపును సాధించుకొనెను. 1888లో అతడు తన భావాలను అమెరికా నూతన ప్రపంచములో వ్యాపింపజేయుటకు సాన్ ఫ్రాన్సిస్కోకు చేరుకున్నాడు. సాన్ ఫ్రాన్సిస్కోకు పరిసర పశ్చిమ రాజ్యములో విజయవంతమైన సభలను నిర్వహించిన తరువాత 1893లో షికాగో లో తన ముఖ్యమైన కార్యచరణలను ప్రారంభించి, రిల్యూజ్ ఆఫ్ హీలింగ్ అనే ఒక ప్రతికను ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే అతడు అమెరికా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో చాలా ప్రఖ్యాతిని గడించినాడు. ఆ విధముగా అతడిని విశ్వసించు వారు క్రమ క్రమముగా వృద్ధి చెందుతూపోయారు. తనకు వస్తున్న ఆధరణ, అభిమానాలను చూస్తు ఫిబ్రవరి 22, 1896 లో తనను విశ్వసించు వారితో ఒక నూతన సంఘాన్ని స్థాపించి తనను విశ్వసించే వారిని తన నూతన సంఘంలో చేర్చుకొనుచు ఆ సంఘానికి క్రిస్చియన్ కాథలిక్ చర్చ్ అని నామకరణం చేసాడు. చివరికి 1899 లేదా 1900 వ సంవత్సరములో అతడు తనకు తాను ఒక ప్రవక్తగా ప్రకటించుకొన్నాడు.(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 241)

జాన్ అలెగ్జాండర్‌కు ఇస్లాం పట్ల చాలా ద్వేషము ఉండేది. అందుకే ఇస్లాంను భూమండలం నుండే రూపుమాపి, ప్రజల దృష్టిని తనవైపు మరల్చుకొని ప్రపంచమంతట క్రైస్తవ సిద్ధాంతాలను వ్యాపింపజేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ విషయాన్నే తాను ఈ విధముగా ప్రకటించాడు:

" నేను మీకు బోధించిన వాటిని మీరు ఆచరించవలసి యుండును, ఎందుకనగా నేను దేవుని వాగ్దానము ప్రకారము ప్రవక్తను" (ఇబ్రత్‌నాక్ అన్‌జాన్, పుట 25. రచయిత చౌద్రి ఖలీల్ అహ్మద్ నాసిర్. హయాతే తయ్యబా పుట 34)

ఈ వ్యక్తి అమెరికాలో ఒక సంపన్నుడిగా, ధనవంతుడిగా, ప్రాపంచిక పరముగా పేరు ప్రఖ్యాతలు గల వాడిగా గుర్తింపును సాధించుకున్నాడు. తన వేగవంతమైన అభివృద్ధిని చూస్తూ మురిసి పోయేవాడు. చివరికి 1901లో అతడు సేహూన్ అనే నామముతో ఒక పట్టణానికి పునాది వేసాడు. ఆ పట్టణపు సౌందర్యము, విస్తీర్ణము మరియు భవన సముదాయాల నిర్మాణాలను చూసి యూరప్ మరియు అమెరికా వంటి దేశాలలో ఆ పట్టణ నామము మారుమ్రోగసాగెను. అతి కొద్ది కాలంలో ఈ పట్టణము అమెరికాలోనే అభివృద్ధి చెందిన పట్టణాలలో ఒకటిగా లెక్కించబడినది. "ప్రపంచములో కేవలం డూయి సంఘ ప్రచారమే జరుగాలని, అతని సిద్ధాంతాలనే ప్రజలు అనుసరించాలని, ప్రపంచ దృష్టియంతయు ఇస్లాం ధర్మము వైపు గాకుండా కేవలం క్రైస్తవ ధర్మము వైపే మళ్ళించాలనేది అతని అభిమతం". ఈ అభిమతమునే తాను తన పత్రిక రిల్యూజ్ ఆఫ్ హీలింగ్ ద్వార వ్యక్త పర్చెను. అందువలనే అమెరికా పత్రికలలో కూడ ఈ వ్యక్తి చాలా ప్రాముఖ్యతను సంతరించుకొనెను. దీనిని గూర్చి షికాగోలో గల ఒక ఆచార్యుడు ఇలా వ్రాసిరి:

"గత 12 సంవత్సరాలుగా అమెరికా పత్రికలలో జాన్ అలెగ్జాండర్ డూయి వలే స్థాయిని ఏర్పర్చు కున్నవారు చాలా తక్కువ మంది గడిచినారు."

అలెగ్జాండర్ డూయి తన పత్రికల ద్వారా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించుటకు నడుం బిగించినాడు. అంతేగాకా ఇస్లాంను ఏవిధముగా భూమండలం ను ండి రూపుమాపాలని చింతించుచు ఉండేవాడు. అతడు తన పత్రికలో తనలో గల చింతనను ఈ విధముగా బహిర్గతమొనర్చెను.

"నేను యూరప్ మరియు అమెరికా దేశాలలో గల క్రైస్తవ జాతులను హెచ్చరించున దేమనగా: ఇస్లామ్ నిర్జీవమైన ధర్మము

కాదు. అది చాలా శక్తి వంతమైన ధర్మము. అయినకూడ దానిని ఈ భూమండలం నుండి అంతమెందించ వలెను. ముహమ్మదిజమ్ అంతమొందాలి. కాని బలహీనమైన, శక్తిహీనమైన ఈ క్రైస్తవ ధర్మము వలన ఇస్లాంను అంతమొందించలేము. ఏసును నామ మాత్రముగా విశ్వసించే ఈ క్రైస్తవుల వలన సాధ్యము కాదు. తిండిబోతులు, త్రాగుబోతులు, మూర్ఖులు, క్రూరులు, విసుగు చెందిన, దుర్మార్గుల వలే జీవనం గడిపే క్రైస్తవుల వలన కూడ ఇస్లాంను అంతమొందించడం సాధ్యముకాదు."

(రిల్యూజ్ ఆఫ్ హీలింగ్ ఆగస్టు 25, 1900. హయాతే తయ్యిబా పేజి 334)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అలెగ్జాండర్ డూయి ఇస్లామును కనుమరుగు చేయు ప్రగాడ స్వప్నముల ప్రకటణలను గూర్చి, సామాన్య ప్రజలను మతభ్రష్టులను చేయు విధానాలను గూర్చి, అతడి దుశ్చర్యలను గూర్చి తన పత్రికలను కూడ ఇందుకై అంకితము చేశాడని తెలిసినప్పుడు తమరు తమ బాధ్యతలను తెలుసుకొంటూ ఆగష్టు 8 వతేది 1902వ సంవత్సరములో జాన్ అలెగ్జాండర్ డూయికి ఒక లేఖ వ్రాసిరి. ఆ లేఖలో ఏసు క్రీస్తు మరణంను మరియు కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో గల వారి సమాధిని గూర్చి ప్రస్తావిస్తూ అతడికి సత్యాసత్యాలు బహిర్గతమవడం కొరకు దైవ సన్నిధిలో ప్రార్ధన గూర్చి సవాలు చేస్తూ అతడిని ముబాహిలాకు ఆహ్వానిస్తూ ఇలా వ్రాసిరి:

"వీరందరు నాశనమగుదురు. మరియు కేవలం యేసు మసీహ్‌ని డూయి యొక్క ప్రవక్తత్త్వము విశ్వసించు వర్గము వారు మాత్రమే మిగిలియుందురని డూయి అనేక మార్లు అంటున్నాడు. ఇటువంటి పరిస్థితిలో యూరప్ మరియు అమెరికా క్రైస్తవులందరు తమను తాము వినాశనం నుండి కాపాడుకొనుటకు అతి తొందరగా డూయిని విశ్వసించవలెను. వాస్తవానికి వారు అతడు దేవుని ప్రవక్త అనే ఒక అవివేకమైన అంశమును విశ్వసిస్తున్నారు. ఇక ముస్లిములైన మేము డూయితో సవినయంగా తెల్పునది ఏమనగా ఈ వ్యాజ్యములో కోట్లాది ముస్లిలను అంతం చేయవలసిన అవసరము ఏమి యున్నది?. డూయి విశ్వసించే దేవుడు సత్యవంతుడా? లేకా ఇస్లాం చూపిన దేవుడు సత్యవంతుడా?. అనే విశయం పరిష్కరించ బడుటకు ఒక సులువైన పద్ధతి గలదు. అది ఏమనగా! ముస్లిములందరికి పదే పదే మరణ భవిష్యవాణి వినిపించకుండా, వారిలో నుండి నన్ను మాత్రమే వారందరి ప్రతినిధిగా భావించుకొని మా ఇద్దరిలో అసత్యవంతుడు ముందు మరణించవలెనని దైవం నుండి శాసనమును వేడుకొనెదము, ఎందుకనగా డూయి ఏసును దేవునిగా విశ్వసిస్తున్నాడు, కాని మేము అతనిని ఒక దైవ దాసునిగా, ప్రవక్త విశ్వసించుచున్నాము. ఒకవేళ డూయి తన ప్రకటనలో సత్యవంతుడే అయి యేసుక్రీస్తు నిజముగా దేవుడే అయినచో దీని పరిష్కారము కేవలం నేను మరణించడంతోనే లభిస్తుంది. ఇందుకు అన్ని దేశాల ముస్లింలను అంతము చేయవలసిన అవసరం ఏమియున్నది. ఒకవేళ ఈ నోటీసుకు సమాధానము ఇవ్వకుండా లేదా తన గొప్పలు చెప్పుకునే మాటలతో ప్రార్ధించినచో, ప్రపంచము నుండి నా మరణము కన్న ముందు మరణించినచో, ఈమరణం అమెరికా మొత్తమునకు ఒక సంకేతముగా మిగులును. కాని నిబంధన ఏమనగా, ఎవరు కూడ మానవనీయ హస్తములతో కాకుండా ఏదైన వ్యాదితో లేదా విద్యుత్‌తో లేదా పాము కాటుతో లేదా ఏదేని జంతువు చీల్చడముతో మరణం సంభవించవలెను."

(రివ్యూవ్ ఆఫ్ రిలీజియన్. డిసెంబర్ 1902, తారిఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 349)

ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ చాలెంజ్‌ను అమెరికాలోని ఎన్నో పత్రికలలో చాలా విస్తృత స్థాయిలో ప్రచురించినారు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను దైవం నుండి పంపబడిన సంస్కర్తయని కూడ ప్రపంచానికి పరిచయం చేశారు. సాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన మరో పత్రిక గొంటు తన డిసంబర్ 1వ తేది 1902 నాటి ప్రచురణలో " ఆంగ్లేయుల మరియు అరబ్బుల( అనగా క్రైస్తవుల మరియు ముస్లింల) మద్య ప్రార్ధనల పోటీ" అనే శీర్షికతో ఇలా ప్రచురించినది.

''మిర్జా సాహేబ్ డూయికి వ్రాసిన వ్యాసవు సారంశమేమనగా, నీవు ఒక వర్గమునకు నాయకుడివి, నేను ఒక వర్గమునకు నాయకుడిని. మన ఇరువురిలో ఎవరు దైవం నుండి పంపబడినారో అనే అంశం బహిర్గతమవుటకు మనలో నుండి ప్రతి ఒక్కరం తమ దేవునితో ప్రార్ధించవలెను. ప్రార్ధన స్వీకరించబడిన వారు సత్యమైన దేవుని నుండి అని స్వీకరించబడని వారు అంగీకరించాలి. ఆ ప్రార్ధన ఏమనగా మా ఇరువురిలో బూటకస్తుడిని దేవుడు ముందుగా అంతం చేయును. నిశ్చయముగా ఇది ఒక వివేకవంతమైన, న్యాయసమ్మతమైన ప్రతిపాదన"

(హఖీ ఖతుల్ వహీ, పుట 71. అనుబంధము హయాతే తయ్యిబా పుట 334)

ఈ చాలెంజ్‌కు డూయి నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఫలితముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏకధాటిగా డూయిని చాలెంజ్ స్వీకరింపజేయుటకు లేఖలు, ప్రతులు వ్రాస్తు అతని శ్రద్ధను చాలెంజ్ వైపునకు మరల్చుటకు ప్రయత్నించిరి. అంతేగాకా వారు(అ) ఆ ప్రతులను అమెరికాకు చెందిన అనేక పత్రికల వారికి కూడ పంపేవారు. అందువలన అమెరికా పత్రికలు 1903 లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చాలెంజ్‌ను గూర్చి మరియు వారి(అ) ప్రకటనలను గూర్చి విస్తృత స్థాయిలో ప్రచురించడం జరిగినది. 32 పత్రికల సారంశమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో పొందుపర్చినారు.

పలు మార్లు ఒత్తిడి తెచ్చినను ఈ చాలెంజ్‌కు సమాధానం ఇవ్వలేదు. చివరికి అతడు సెప్టంబర్ మరియు డిసెంబర్ పత్రికలలో ఇలా ప్రకటించాడు:

" భారతదేశములో ఒక మూర్ఖుడు ముహమ్మదీ మసీహ్ ఉన్నాడు. అతడు నాకు పలు మార్లు ఏసు క్రీస్తు సమాది కాశ్మీర్‌లో ఉన్నదని వ్రాసినాడు. ఆ వ్యక్తికి నీవు సమాధానం ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు నన్ను ప్రశ్నిస్తున్నారు. కాని నేను ఈగలకు, దోమలకు సమాధానం ఇస్తానని మీరు భావిస్తున్నారా?. ఒకవేళ నేను వాటిపై నా కాళు మోపినచో నేను వాటిని నలిపి వేయుదును.

(తతిమ్మ హఖీఖతుల్ వహీ పేజి 73, హయాతే తయ్యిబా 335)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అతడి నిర్భయంను గూర్చి తెలియగానే ఈ వ్యాజ్యములో సఫలీకృత మయ్యేందుకు దైవ న్యాయస్థానములో తమ ఉద్వేగ భరితమైన ప్రార్ధనలను అధికము చేసిరి. ఆ కాలంలో డాక్టర్ డూయి అమెరికా, యూరప్ మరియు ఆస్ట్రియా వంటి దేశాలలో చాలా కీర్తిని

సంపాదించుకున్నాడు. డూయి తన ఆరోగ్యము, శక్తి మరియు గౌరవములను చూసుకొని చాలా గర్వపడేవాడు. నేడు అతడే ఉన్నత స్థాయిలో ఉన్నాడని భావించుకొంటూ, తన కీర్తి ప్రతిష్టలు చాలా దూరం వరకు చేరుకున్నావని భావించేవాడు. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగష్టు23, 1903 నాటి పత్రికలో ఇలా ప్రచురించెను.

"నేటి వరకు డూయి నా ముబాహిలా విజ్ఞాపనకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. పైగా తన పత్రికలో ఈ విషయంపై కొంచెం సంజ్ఞ కూడ చేయలేదు. కావున ఈ రోజు తేది ఆగష్టు 1903 నుండి అతడికి పూర్తి ఏడు మాసముల వ్యవధి ఇవ్వడం జరుగుతుంది. కావున నేను నిర్ణయించిన వ్యవధిలో ఒకవేళ నాతో తలపడుచున్నచో, ఆ ప్రతిపాదనను ఆమోదించినట్లు తన పత్రికలో ప్రచురించవలెను. అప్పుడు ప్రపంచము ఈ పోటి యొక్క అంతిమ దశ ఏ విధముగా ఉండునో వీక్షించును. ఒకవేళ డూయి ఈ పోటి నుండి పారిపోయినచో గుర్తుంచుకొనుము!. ఈ రోజు యూరప్ మరియు అమెరికా ప్రజలు అతడు అపజయం పొందినాడని సాక్షమిచ్చుటకు నిలుపుచున్నాను. అంతేగాకా అతని సేహూన్ పట్టణముపై ఒక ఘోర విపత్తు సంభవించునని నిశ్చయముగా తెలుసుకొనుము. ఎందుకనగా ఆ రెండు స్థితులలో ఒక స్థితి అతడి పరాజయాన్ని బహిర్గమొనర్చును.

(రివ్యూవ్ ఆఫ్ రిలీజియన్ ఎప్రిల్ 1907. తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 252)

హజ్రత్ అక్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ప్రకటణలను గూర్చి అమెరికా పత్రికలలో ఎంతో గొప్పగా చర్చించడం జరిగినది. ఈ ప్రకటణలకు సమాధానం ఇస్తూనే డూయి పరోక్షముగా ఈ పోటిలో పాల్గొన్నాడు. ఆ విధముగా అతడు తన డిసెంబర్ 27 వ తేది, 1903 నాటి పత్రికలో ఇలా ప్రచురించాడు.

"భారతదేశములో ఒక మూర్ఖుడు తనకు తానుగా ముహమ్మదీయుల మసీహ్‌గా వాగ్దానము చేసినాడు. అంతేగాకా ఏసు క్రీస్తు సమాధి కాశ్మీర్‌లో ఉన్నదని, ఆ సమాధిని చూడవచ్చునని నన్ను ఆహ్వానిస్తున్నాడు. కాని అతడు స్వయముగా ఆ సమాదిని సందర్శించినట్లు ఎక్కడా చెప్పుకోవడం లేదు. కాని పాపం అతడు వెర్రివాడైనను, అజ్ఞాని అయినను ఏసుక్రీస్తు భారతదేశములో మరణించినాడని ఆరోపనలు చేయుచున్నాడు. వాస్తవం ఏమిటనగా దైవ ఏసు గియాహ్ ప్రదేశము వద్ద నింగికి లేపబడినాడు. అతడు తన పరలోక శరీరముతో అక్కడే ఉన్నాడు. "

మరల జనవరి 23, 1904 నాటి తన పత్రికలో ముస్లిం వినాశనమును గూర్చి జోస్యం చెప్పుచు ఇలా వ్రాసెను.

"వందలాది ముస్లిములు నేడు ఒక భూటకపు ప్రవక్త ఆధినములో ఉన్నారు. వారు దేవుడి వార్తను వినాలి. లేనిచో నాశనమగుదురు. "

( తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 246)

ఎందుకనగా డూయి ఒక ప్రాపంచిక భోగ పరాయణుడు మరియు అశ్లీలుడు. అతడు ప్రజల వద్ద ఋణాలు వసూలు చేసి సేహాన్ పట్టనమును నిర్మించెను. అతడి భోగభాగ్యాల వలన అతడి స్థాయి క్రమ క్రమముగా తగ్గిపోవడం జరిగినది. ఆర్థిక సంక్షోభము ఎదురైనది. డూయి తన ఆర్థిక సంక్షోభమును దూరము చేసుకొనుటకు వేరే ప్రదేశానికి తమ నివాసమును మార్చుకొనుటకు ప్రయత్నించెను. కాని దైవ నిర్ణయము అతడిని అందులో సఫలీకృతము చేయలేదు. ఎందుకనగా అతడు సమయ సంస్కర్తతో పోటి పడినాడు. ప్రపంచములో ముఖ్యముగా, అమెరికా మరియు యూరప్‌లో అభివృద్ధి చెందిన తరువాత ఇస్లాం యొక్క నిజ స్వరూపము బహిర్గతమయ్యే సమయం వచ్చినది. కావున అక్టోబర్1 1905న అతడు పక్షపాతమునకు గురి అయినాడు. మరల 19 డిసెంబర్ నాడు రెండవ సారి పక్షపాతమునకు గురి అయినాడు. అతడి బంధువులు అతడిని వదిలి వేసిరి. ప్రతీష్ట క్షీణించినది. సేహూన్ పట్టణ వాసులు తమ నూతన నాయకుడిని ఎన్నుకొనిరి. డూయి అనారోగ్యము వలన నీరసమునకు గురి అయ్యెను. ఒక చోట నుండి మరొక చోటు వెళ్ళుటకు మరియు తన సంసరక్షణ బాధ్యతలను చూచుటకు ఒక అభిసీనియా వ్యక్తిని పాలేరుగా నియమించుకున్నాడు. కొన్ని సార్లు నిర్జీవ శిల వలె చేతుల నుండి నేల మీద పడిపోయేవాడు. తుదకు సమయ సంస్కర్త హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణి ప్రకారం మార్చి 9, 1907న ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోయెను. అతడి భార్య పిల్లలు మరియు బందువులు అతడి అంతిమ సంస్కారములో కూడ పాల్గొనలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం డూయి మరణం కన్న ముందే 20 ఫిబ్రవరి 1907న ఒక ప్రకటణ ద్వారా ఈ చిహ్నము పూర్తి అయినదని ప్రజలకు తెలియపర్చారు.

కావున దేవుడు ఏవిధముగా తన ప్రచారమును భూమి తీరముల వరకు చేరవేయు ఏర్పాటు చేసినాడో ఒక్క సారి గమనించుము. ఒకవేళ యూరప్ మరియు అమెరికాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశమును వ్యాపింప జేయుటకు వేల సంఖ్యలో తమ అనుచరులను పంపించిన కూడ ఇంత స్థాయిలో అనగా ఈ భవిష్యవాణి మరియు చిహ్నము ద్వారా యూరప్ మరియు అమెరికాలో అహ్మదియ్యత్ సందేశము చేరిన విధముగా, మరియు ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క గొప్ప చిహ్నము బహిర్గతమైన విధముగా ఆ ప్రచారము, ఆ సందేశము బహుషా చేరి ఉండేది కాదు. ఈ విషయమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వివరించిరి:

"ఇంతటి గొప్ప విజయ చిహ్నం ప్రపంచమంత ఆసియా, యూరప్ మరియు హిందుస్థాన్ కొరకు ఒక స్పష్టమైన చిహ్నము ఉందని భావించినచో అది డూయి యొక్క మరణ చిహ్నమే. ఎందుకనగా నా భవిష్యవాణిల ద్వారా బహిర్గతమైన ఇతర చిహ్నములు పంజాబ్ మరియు భారతదేశ ఇతర ప్రాంతాల వరకే పరిమితమై యుండేవి. అమెరికా మరియు యూరప్‌లో ఏ వ్యక్తికి కూడ వాటి బహిర్గతము గూర్చి తెలియదు. కాని ఈ చిహ్నం పంజాబ్ నుండి భవిష్యవాణి రూపంలో వెలువడి, అమెరికాలో ప్రవేశించి, అమెరికా మరియు యూరప్‌లోని ప్రతి ఒక్క వ్యక్తి తెలియుటకు వీలుగా ఈ భవిష్యవాణి పూర్తి అయినది."

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 250. ప్రకటణ 17 ఎప్రిల్ 1907)

డూయి మరణంతో సిలువ ఖండనపు చిహ్నము కూడ పూర్తి గావించబడినది. ఇస్లాం యొక్క సత్యత నిరూపించబడినది. అంతేగాకా యూరప్ మరియు అమెరికాలో ఇస్లాం పునర్జీవనమునకు పునాది ఏర్పడినది. అంతేగాకా అల్లాహ్ తాలా నీతి మంతుల హృదయాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రేమను కల్గించాడు. డూయి మరణంతో అమెరికా మరియు యూరప్ పత్రికలలో చాలా సమీక్షలు ప్రచురించబడినవి. ఉదా॥ అమెరికన్

పత్రిక ట్రూత్ సీకర్ తన 15 జూన్ 1901 నాటి ప్రచురణలో ముర్జలీన్‌కి జంగ్ అనే శీర్షికపై ఒక సుదీర్ఘమైన సంపాదకీయమునే వ్రాసిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణిని చాలా వివరముగా ప్రస్తావించెను. అదే విధముగా బోస్టన్ హెరాల్డ్ అను పత్రిక 23 జూన్ 1907లో తన ఆదివారపు ఎడిషన్‌లో ఒక పేజి మొత్తము ఈ భవిష్యవాణి పూర్తి గావించబడిన విధానముతో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక నిలువు చిత్రమును కూడ ప్రచురించినది. అంతేగాకా " మిర్జా గులామ్ అహ్మద్ అల్ మసీహ్ ఒక గొప్ప వ్యక్తి " అనే శీర్షికతో తన వ్యాసమును ప్రచురించినది.

ఈ చిహ్నము వెలవడక ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉత్తర ప్రత్యుత్తర ముల ద్వారా మిస్టర్ వెబ్ ఇస్లాంను స్వీకరించెను. వారి ద్వారా మిస్టర్ అందరసన్, హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిక్ రజియల్లాహ్ అనుహ్ గారితో ఉత్తర ప్రత్యుత్తరములు చేసి సెప్టెంబర్ 26, 1904లో ఇస్లాంను స్వీకరించెను. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిహ్నం బహిర్గతమైన పిదప అమెరికా మరియు యూరప్‌లో అహ్మదియ్యత్ వైపు ప్రజలు దృష్టి మళ్ళించారు. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మరణం తరువాత ప్రథమ ఖలీఫా గారు, యూరప్‌లో ఇస్లాం మరియు అహ్మదియ్యత్ ప్రచారం కొరకు ప్రప్రథమముగా హరజత్ చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ ర॥ను జూన్ 28, 1912న క్రైస్తవ మత కేంద్రమైన ఇంగ్లాండ్‌కు పంపించినారు. ఆ తరువాత పరిస్థితులు యూరప్ మరియు అమెరికా వంటి పశ్చిమ దేశాలలోని ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క పునరుజ్జీవనము, పురోగతి మరియు విజయము కొరకు ఇంగ్లాండ్‌యే కేంద్రముగా మారుటను నిరూపించాయి. అనగా ఈ చిహ్నము తరువాత యూరప్ మరియు అమెరికాలో ఇస్లాం యొక్క పునరుద్ధరణ సత్కార్యము ఎంతో పటిష్టమైన పద్ధతిలో ఆరంభమైనది. మరల రెండవ ఖలీఫా గారి సమయంలో హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ (ర) గారిని జనవరి 26, 1920న అమెరికాకు సాగనంపిరి. కాని ఆయా దేశ ప్రభుత్వాలు వీరిని తమ దేశములో ప్రవేశించకుండా నిలువరించి, దిగ్బంధించారు. ఈ విషయం తెలిసిన వెంటనే రెండవ ఖలీఫా గారు ఇలా ఉపదేశించిరి:

"అమెరికా తనకు తాను ప్రపంచములో శక్తివంతమైన దేశమని ప్రగాఢముగా నమ్ముకుంటుంది. నేటి వరకు అది ద్రవ్య రాజ్యాలతో పోటి పడినది. వాటిని ఓడించినది కాబోలు. కాని అది ఆధ్యాత్మిక ప్రభుత్వంతో పోటిపడి చూడలేదు. ఒకవేళ అది ఇప్పుడు మాతో పోటి పడదల్చినచో మమ్ములను ఓడించలేరనే విషయం వారికి తెలియదు. ఎందుకనగా దేవుడు మాతో ఉన్నాడు. మేమందరము కలసి దాని చుట్టు ప్రక్కల దేశాలలో ప్రచారం చేసి అక్కడి ముస్లింలను అమెరికా పంపెదము. అమెరికా వారిని ఆపలేదు. అమెరికాలో ఒకరోజు లా యిలాహా ఇల్లల్లాహ్ ముహమ్మద్ రసూలుల్లాహ్ యొక్క శబ్దము ప్రతి ధ్వనించును. ఖచ్చితముగా ప్రతిధ్వనించును. (అల్ ఫజల్ 15 ఎప్రిల్ 1920)

హజ్రత్ రెండవ ఖలీఫా గారు తన ఇంగ్లాండ్ మొదటి పర్యటణ సందర్భముగా 19 అక్టోబర్ 1924 న మస్జిద్ ఫజల్ లండన్‌కు పునాది వేసిరి. ఈ విధముగా యురోపియన్ దేశాలలో మరియు క్రైస్తవ ధర్మ కేంద్రమైన ఇంగ్లాండ్‌లో ఏకేశ్వరోపాసనం నకు పునాది పడడమే గాకా, ఏకేశ్వరోపాసన పిలుపు ఉన్నతమవడం ప్రారంభించినది. ఆ తరువాత 1984లో నాలుగవ ఖలీఫా గారు లండన్‌లో ఖిలాపత్ వ్యవస్థను స్థిరపర్చినప్పుడు ఈ మస్జిద్ ఫజల్ యురోపియన్ దేశాలలో ఇస్లామ్ ప్రచారము కొరకు కేంద్ర బింధువుగా నిలిచినది. యురోపియన్ దేశాలలో వర్తమాన ఖలీఫాగారి సమక్షంలో మరియు పర్యటణల ఫలితముగా అల్లాహ్ తాలా దయ వలప అమెరికా మరియు యూరప్ లలో అహ్మదియ్యత్ యొక్క విజయ దృశ్యాలు మనము రోజు మన కనులతో వీక్షిస్తున్నాము. ఈ విజయములు ఫిరంగులు, మందు గుండ్లు, తుపాకులు మరియు ఖడ్గములతో కాకుండా కేవలం సాక్షాధారాలు, నిదర్శనాలు, ఇస్లాం సౌందర్యము, ఉన్నత బోధనల వలన కల్గుచున్నది. ఈ దేశాల మార్గ దర్శకులకు, రాజకీయ వేత్తలు మరియు మేదావుల దృష్టిలో నేటి అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం "మానవసేవ మరియు" "అందరిని ప్రేమించు ఎవ్వరిని ద్వేషించకు" అనే నినాదాల ద్వారా గుర్తించబడుచున్నది. నేడు ఈ మార్గదర్శకులకు, మేధావులకు వాస్తవముగా ఇస్లాం ధర్మము తీవ్రవాద ధర్మము కాదని తెలుస్తున్నది. ఈ రోజులలో కేవలం ఇస్లాం, అహ్మదియ్యత్‌ల అందమైన మరియు హృదయాహ్లాదకరమైన బోధనల ఫలితముగానే ఈ దేశాల యొక్క మార్గ దర్శకులు అహ్మదియ్య జమాఅత్ యొక్క నాయకుడితో సలహాలు తీసుకొనుచున్నారు. అంతేగాకా కాంతి ప్రపూర్ణులైన హుజూర్ గారితో వారి పార్లమెంట్‌లో ఉపన్యాసములు ఇప్పించుకుంటున్నారు. మేము ఇస్లాంను అంతం చేయుదుమని, ఇస్లాం ఉనికే ప్రపంచములో లేకుండ కనుమరుగు చేయుదుమని ప్రగాల్భాలు పలికిన నాటి ఆ డూయి ఎక్కడ?. నేడు యురోపియన్ దేశాలలో రాజ సౌదములలో ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క జయకేతనములు జరుగుచున్న దెక్కడా?. నేడు అహ్మదియ్యత్ యొక్క పురోగతి మరియు విజయము ఒక బహిరంగ పుస్తకముగా మారింది.

## అమెరికా భూటకపు ప్రవక్త డాక్టర్ జాన్ అలెగ్జాండర్ డూయి నా భవిష్యవాణి ప్రకారమే మరిణించెను.

సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన హఖీఖతుల్ వహీ పుస్తకములో పైన సూచించిన శీర్షికన ఇలా ఉపదేశించారు:

"(చిహ్న సంఖ్య 196) శీర్షికలో పేరు సూచించినట్లుగా ఆ వ్యక్తి ఇస్లాంకు బద్ధ శత్రువు అని తెలుసుకొనుము. అంతేగాకా అతడు ప్రవక్తనను భూటకపు వాగ్దానము చేసినాడు. అంతేగాకా హజ్రత్ సయ్యద్‌నా ఖాతమున్ నబియ్యీన్ వ అస్‌దకుస్సాదికీన్ వ ఖైరుల్ ముర్సలీన్ వ ఇమామ్ తయ్యబీన్ తకద్దుస్ మ ఆబ్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ను అబద్ధీకుడిగా మరియు ఆరోపకుడు అని భావించేవాడు. మరియు ప్రవక్త గారిని తన అపవిత్రతో దుర్భాషలాడుచు, వ్యంగముగా తలచుకునే వాడు. మొత్తమునకు ద్వేషము మరియు ధర్మ గంభీరము వలన అతడిలో చాలా అపవిత్రత చోటు చేసుకునెను. ఏ విధముగానైతే ముత్యముల ముందు పందులకు విలువ ఉండదో అలాగే ఏకేశ్వరోపాసానం కల్గిన ఇస్లాంను కూడ అంతే హీనంగా చూడసాగెను. అంతేగాకా దానిని నిర్మూలించుటకు ప్రయత్నించేవాడు. కేవలం క్రీస్తునే దేవుడిగా భావించేవాడు. త్రైత సిద్ధాంతాలను సమస్త ప్రపంచములో వ్యాపింపజేయాలని భావించేవాడు. నేను క్రైస్తవ పండితుల వందాలది పుస్తకాలను చూసాను గాని ఇంత ఉత్సాహం ఎవ్వరు చూపించలేదు. అతడి పత్రిక రిల్యూజ్ ఆఫ్ హీలింగ్ తేది డిసెంబర్ 19, 1903

మరియు పిబ్రవరి 1907లో ఈ వాక్యములు గలవు.

"ప్రపంచము నుండి ఇస్లాం కనుమరుగయ్యే రోజు తొందరలో రావాలని నేను దేవుడితో ప్రార్థిస్తున్నాను. ఓ దేవుడా! నీవు అలాగే చేయుము. ఓ దేవుడా! నీవు ఇస్లామును నాశనము చేయుము."

ఇవియేగాకా డిసెంబర్ 12, 1903 పత్రికలో తనకు తాను సత్యమైన ప్రవక్తగా నిర్ణయించుకొని, "ఒకవేళ నేను సత్యమైన ప్రవక్తను కానిచో ఈ భూమండలంలో మరే వ్యక్తి కూడ సత్యమైన ప్రవక్త కాదు" అని ప్రకటించెను. అతడు బహుదైవారాధకుడు. ఏసు క్రీస్తు 25 సంవత్సరాలలో ఆకాశం నుండి తిరిగి వచ్చునని తనకు దైవవాణి అందినదని కూడ ప్రకటించాడు. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను దేవుడిగా భావించేవాడు. ఇవియే గాకా నా మనస్సుకు బాధ కల్గించే మరో విషయం ఏమిటనగా నేను ముందు తెల్పినట్లుగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అధికముగా శత్రుత్వమును కనబర్చేవాడు. నేను అతడి పత్రిక రిల్యాజ్ ఆఫ్ హీలింగ్‌ను చదువేవాడిని. అతడి దుర్భాషలు ఎప్పటికప్పుడు తెలుస్తుండేవి. అతడి దుష్టత్వము మితిమీరినప్పుడు నేను అతడికి ఆంగ్లములో ఒక లేఖ వ్రాసాను. మరియు ముబాహిలా కొరకు విజ్ఞాపణ చేసాను. అదేమనగా దేవుడు అసత్యవంతుడి నాశనంను సత్యవంతుడి జీవితంలోనే త్వరగా చూపవలెనని వేడుకోవాలని వ్రాసినాను. ఈ విజ్ఞాపనను రెండు సార్లు అనగా 1902లో మరియు 1903 లో అతడికి పంపినాను. ఫలితముగా అమెరికాలోని కొన్ని ముఖ్యమైన పత్రికలు ఈ విషయమును అక్కడ ప్రచురించినవి.

ఈ ముబాహిలా వ్యాసములో నేను అల్లాహ్ తాలాతో అసత్యవంతుడికి వ్యతిరేకముగా అతడి నానశనము కొరకు దుఆ కూడ చేసాను. నా ఈ ముబాహిలా వ్యాసము ఇప్పుడు నేను చెప్పినట్లుగా అమెరికాకు చెందిన కొన్ని ప్రముఖ పత్రికలలో చాలా గొప్పగా ప్రచురించారు. ఈ పత్రికలు అమెరికాకు చెందిన క్రైస్తవ వ్యక్తులవి. వారికి నాతో ఎలాంటి పరిచయం కూడ లేకుండెను. భూటకపు ప్రవక్త డాక్టర్ డూయి నాకు నేరుగా సమాధానం ఇవ్వలేని కారణంగా ప్రపంచములోనే అత్యంత ప్రాముఖ్యత గల, అధిక సంఖ్యలో ప్రచురితమయ్యే పత్రికలలో నా ముబాహిలా వ్యాసమును ప్రచురించవలసి వచ్చినది. ఇది దేవుని కృపవలెనే విజయవంతమైనది. ఎందుకనగా ఆంగ్ల పత్రికల సంపాదకులందరు క్రైస్తవులు, ఇస్లాం కు వ్యతిరేకులు. అయినను వారు ఆకర్షణీయముగా నా ముబాహిలా వ్యాసమును అమెరికా, యూరప్ లో మారు మ్రోగేలా ప్రచురించారు. ఆ వార్తలు భారతదేశము వరకు కూడ చేరుకున్నవి. నా ముబాహిలా వ్యాసపు సారంశమేమనగా, ఇస్లాం సత్యమైన ధర్మము. క్రైస్తవ ధర్మ సిద్ధాంతాలు భూటకమైనవి. నేను దైవం నుండి చివరి కాలములో అవతరించబడిన మసీహ్ మౌవూద్‌ను. నా అవతరణ గూర్చి గత ప్రవక్తలు తమ కాలములలో వాగ్దానాలు చేసిరి. అంతేగాకా డాక్టర్ డూయి తాను ప్రవక్తనని చేసిన వాగ్దానము, మరియు త్రైత సిద్ధాంతములో కూడ అసత్యుడు. ఒకవేళ నాతో ముబాహిలాకు సిద్ధమైనచో అతడు నా జీవితంలోనే ఎంతో అసూయ చెందుచు, బాధను అనుభవించుతు మరణించును. ఒకవేళ ముబాహిలకు సిద్దము గాకున్నను అతడు దేవుని శిక్ష నుండి తప్పించుకోలేడు. అందుకు సమాదానముగా డాక్టర్ డూయి తన దురదృష్టము కొద్ది డిసెంబర్ 1903 నాటి మరియు డిసెంబర్ 26, 1903 నాటి మొ॥ పత్రికలలో తన వైపు నుండి కొన్ని వాక్యలు ఆంగ్లములో ప్రచురించెను. దాని అనువాదము ఇట్లు గలదు.

"భారతదేశములో ఒక ముహమ్మదీ మసీహ్ అనే మూర్ఖుడు ఉన్నాడు. అతడు ఏసు క్రీస్తు సమాది కాశ్మీర్‌లో ఉన్నదని పదే పదే వ్రాస్తున్నాడు. నీవు అతనికి సమాధానం ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు నాపై ఒత్తిడి తెస్తున్నారు. కాని నేను ఈగలకు, దోమలకు సమాధానము ఇచ్చునని మీరు భావిస్తున్నారా? ఒకవేళ నేను వాటిపై నా పాదమును మోపినచో వాటిని నలిపి చంపి వేయుదును."

మరల డిసెంబర్ 19, 1902 పత్రికలో ఇలా వ్రాసినాడు:

"తూర్పు, పడమర మరియు ఉత్తరము, దక్షణముల నుండి ప్రజలను ఏకం చేయుట, మరియు ముహమ్మదియ్య ధర్మమును ప్రపంచము నుండి అంతము చేయుటకు క్రైస్తవులను ఈ పట్టణములో మరియు చుట్టు ప్రక్కల పట్టణములలో స్థిరపర్చుటయే నా ప్రథమ కర్తవ్యము. ఓ దేవుడా! మాకు ఆ సమయంను చూపించుము."

మొత్తమునకు నా ముబాహిలా వ్యాసము యూరప్ మరియు అమెరికాలతో పాటు ఇతర దేశాలలో ప్రచురించబడిన తరువాత ఈ వ్యక్తి తన దుష్టత్వములో రోజు రోజుకు పెరిగిపోయెను. మరోవైపు నేను నా గురించి, అతని గూర్చి దేవుని నుండి తీర్మాణం కొరకు చేసిన దుఆలను స్వీకరించి, తాను వెలువడించే స్వచ్ఛమైన తీర్మాణము కొరకు నేను వేచియున్నాను. దేవుని తీర్మాణం సత్యుడిని, అసత్యుడిని వేరు చేసి చూపును.

నేను దీనిని గూర్చి ఎల్లప్పుడు దేవుడితో ప్రార్థించే వాడిని. అసత్యుడి మరణంను వేడుకున్నాను. ఫలితముగా ఈ విషయంలో నాకు విజయమును చేకూర్చెదనని, శత్రువును తుద ముట్టించెదనని దేవుడు ఎన్నోసార్లు నాకు వాణిని అందించెను. మరల డూయి మరణం కన్న 15 రోజుల ముందే అల్లాహ్ తాలా తన వాణి ద్వారా నాకు నా విజయమును గూర్చిన సందేశమును అందించెను. ఆ సందేశమును నేను "ఖాదియాన్ ఆర్యులు మరియు మేము" అనే శీర్షికతో నా సంచికలో టైటిల్ కాపి కి చెందిన రెండవ పుటలో డూయి మరణం ను గూర్చి సుమారు రెండు వారముల ముందే ప్రచురించాను. ఆ ప్రచురణ ఈ విధముగా గలదు.

నూతన చిహ్నము గూర్చి భవిష్యవాణి.

నేను ఒక నూతన చిహ్నమును ప్రదర్శించెదను. అందులో గొప్ప విజయము ఉండును. అది ప్రపంచమంతటి కొరకు ఒక చిహ్నముగా మారునని దేవుడు నాకు సువార్త ద్వార తెలిపెను. (అనగా ఆ నిదర్శనము కేవలం భారతదేశము వరకే పరిమితము కాదు.) మరియు దేవుని హస్తముల ద్వారా, దైవ శక్తితోనే బహిర్గతమగును. ప్రతి నేత్రము దానిని గూర్చి వేచి ఉండవలెను. ఎందుకనగా దేవుడు దానిని అతి త్వరలో ప్రదర్శించును. తద్వారా సర్వ జాతుల వారు, దుర్భాషలాడు వారు ఈ భవదీయుడిని దైవం నుండే పంపబడిన వాడినని సాక్ష్యమిచ్చును. వాటితో లబ్ది పొందిన వారికి శుభములు కలుగును గాకా!.

మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్

ప్రకటన ఫిబ్రవరి 20, 1907.

(రూహాని ఖజాయిన్ సంపుటి 22, హఖీఖతుల్ వహీ పుట 504-510)

✡✡

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా వివిధ ధర్మాలపై ఇస్లాం విజయము.

(లయీక్ అహ్మద్ డార్ మురబ్బి సిల్‌సిలా నఫ్రో ఇషాఅత్ ఖాదియాన్)

సృష్టి ప్రారంభమైన నాటి నుండి దైవ గ్రంధములో మరియు అల్లాహ్ తాలా ముఖ్య విధి పత్రములో ప్రస్తావించిన విధముగా ఇస్లాం మరియు అవిశ్వాసం ఇతర పదాలలో సత్యం మరియు అసత్యంనకు అన్నిటికన్న పెద్దదైయిన, చివరిదైన యుద్ధం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలోనే జరుగునని, మరియు మసీహ్ మౌవూద్ గారితోనే ఇస్లాంకు విజయము చేకూరునని నిశ్చయించబడినది.

మన ప్రియ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఔదార్యము నిరంతరము కొనసాగును. తమరు (సల్లల్లాహు అలైహి వసల్లం) 63 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. కాని దానితో తమరి ఔదార్యము నిలిచిపోకుండా వారి సల్లల్లాహు అలైహి వసల్లం మరణాంతరం ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా 30 సంవత్సరముల వరకు కొనసాగినది. ఆ తరువాత ఇస్లాం సమాజ సంస్కరణ కోసం ప్రతి శతాబ్దం అల్లాహ్ తాలా సత్పురుషులను అవతరింప జేస్తునే ఉన్నాడు. అలా చివరికి 14 శతాబ్దపు మధ్య కాలంలో అల్లాహ్ తాలా తన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఛాయ చిత్రములో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని భారతదేశములోని పంజాబ్ రాష్టములోని ఒక చిన్న కుగ్రామమైన ఖాదియాన్ లో అవతరింపజేసెను. వారితోనే ఇస్లాం విజయానికి పునాది వేసిరి. ధార్మిక పండితుల విశ్వాసమేమనగా ఇస్లాం యొక్క విజయము ప్రపంచ జాతుల వాగ్దాతగా పేరుగాంచిన మసీహ్ మౌవూద్‌తోనే సాధ్యం.

అల్లాహ్ తాలా అవతారపురుషులు చివరికి విజయము సాధించుదురని, అతడి శత్రువులు అపజయము పొందెదరనే సాంప్రదాయము అనాథిగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సాంప్రదాయమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విరోదులతో కొనసాగును అనునది ఒక నిర్ణయిత విధి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు నిదర్శనముల మైదానంలో విజయం చేకూరినది. ప్రపంచ వ్యాప్తముగా స్వీకరణల పరంపర కూడ స్పష్టముగా బహిర్గతమయినాయి.

పాఠకులారా! నా వ్యాసపు శీర్షిక ఏమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా వివిధ ధర్మాలపై ఇస్లాంకు విజయము. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు రచించిన దావతుల్ అమీర్ పుస్తకం ఆధారముగా నేను మీ ముందు ఈ వ్యాసమును ప్రస్తావిస్తున్నాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఈ విధముగా ఉపదేశించిరి:

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతతకు నాలుగవ నిదర్శనము లేదా నాలుగవ రకమైన ఆధారము ఏమిటనగా, వారి అలైహిస్సలాం హస్తముల ద్వారా అల్లాహ్ తాలా ఒక గొప్ప భవిష్యవాణిని పూర్తి చేసెను. పవిత్ర ఖుర్‌ఆన్ ఆ కార్యమును కేవలం మసీహ్ మౌవూద్ ప్రత్యేక కార్యముగా పేర్కొన్నది. ఆ కార్యము ఏమనగా తమరి అలైహిస్సలాం ద్వారా ఇతర ధర్మాలపై ఇస్లాం ఘనతను నిరూపించి చూపడం. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. "హువల్లజి అర్‌సల రసూలవు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అలద్దీని కుల్లిహి " (ఫతహ్: 19) అనగా దైవమే తన అవతారునికి సన్మార్గంను, సత్య ధర్మమును ఇచ్చి పంపినాడు. తద్వారా అల్లాహ్ తాలా తన ధర్మమునకు ఇతర ధర్మములపై ఆధిక్యతను చేకూర్చి చూపును. అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనముల ద్వారా తెలియు విషయం ఏమిటనగా ఆ వాగ్దానం మసీహ్ మౌవూద్ కాలంలో పూర్తి గావించబడును. ఎందుకనగా దజ్జాల్ సృష్టించే విపత్తిని నివృత్తి చేయు కార్యమును, యాజూజ్ మాజూజ్ శక్తులను పటాపంచలు చేయు కార్యము, క్రైస్తవ ధర్మ తప్పడు సిద్ధాంతాలను ఖండించు కార్యము వారు సల్లల్లాహు అలైహి వసల్లం మసీహ్‌కే అప్పగించెను. అంతేగాకా క్రైస్తవ ధర్మమును విశ్వసించు వారు ఆ కాలంలో ఆధిక్యతలో ఉండెదరని కూడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. కావున వారిని జయించినచో ఇతర ధర్మములన్నింటిపై ఇస్లాం విజయము సాధించిన ధర్మమగును.

కావున మనకు తెలిసినదేమనగా "లి యుజ్‌హిర్ అలా దీని కుల్లిహి" అనగా మసీహ్ మౌవూద్ గారి కాలము. ఈ భావముపై ముస్లిం పండితులందరు ఏకాభిప్రాయమును కల్గి యున్నారు. కావున తాఫ్సీర్ జామి ఉల్ బయాన్ ససంపుటి 28 లో ఈ సూక్తి విశ్లేషణలో "వ జాలిక ఇన్‌ద నుజులి ఈసా ఇబ్నే మరియమ్" అని వ్రాయబడినది. ఈ ధార్మిక విజయము ఈసా ఇబ్నే మరియమ్ కాలములో లభించును. ప్రాపంచిక విశ్లేషకులు కూడా ఈ విషయాన్ని బలపర్చుచున్నారు. ఎందుకనగా ఈ కాలంలో ధర్మాలన్ని బహిర్గతము అయినట్టు మరే కాలంలో కాలేదు. పరస్పరం కలుసుకోవడం వలన, ప్రెస్‌ను కనుగొన్నందున, పుస్తకాలను అధిక సంఖ్యలో ప్రచురించి పంపిణి చేయడం వలన ధర్మాలను అనుసరించు వారిలో ఒక ఉత్తేజం జనించినది. నేటి కాలంలో ధర్మాలు విచ్చల విడిగా ఉన్నట్లు మరే కాలంలో లేవు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కేవలం నాలుగు ధర్మాల వారే వారి సల్లల్లాహు అలైహి వసల్లం

తో పోటి పడిరి. అనగా ఒకరు మక్కా పట్టణపు అన్యారాధుల ధర్మము, నసార ప్రాంతమునకు చెందిన వారి ధర్మము, యూదుల ధర్మము, రాశిఫలాలు చూసే వారి ధర్మము. కావున వారి సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఈ భవిష్యవాణికి సమయమే రాకుండెను. ఆ సమయం నేడు వచ్చినది. ఎందుకనగా నేడు ధర్మాలన్ని బహిర్గతమైనాయి. నూతన సాధానల అన్వేషణ, ప్రయాణ సాధనాలు, టెలిగ్రామ్, ప్రెస్ మొ॥ ఆవిష్కరణల వలన కూడ ధార్మిక పోటిలో తీవ్రత నెలకొన్నది.

మొత్తానికి పవిత్ర ఖుర్ఆన్, హదీస్‌లు మరియు అనుభవజ్ఞుల ద్వారా తెలియునది ఏమనగా, ఇతర ధర్మాలపై ఇస్లాం విజయం సాధించు సమయం మసీహ్ మౌవూద్ కాలములోనే అని నిర్ధారించబడినది. అంతేగాకా మసీహ్ మౌవూద్ యొక్క ముఖ్య కార్యము కూడ ఇదియే. ఈ కార్యమును వారు కాకుండ మరొకరు చేయలేరు. ఈ కార్యములో సఫలీకృతలైన వారిని మసీహ్ మౌవూద్ గా విశ్వసించటలో అనుమానంను వ్యక్త పర్చకూడదు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారి హస్తముల ద్వారనే ఈ కార్యము సఫలీకృతమైనట్లుగా సంఘటనలు సాక్ష్యమిస్తున్నాయి. కావున వీరినే మసీహ్ మౌవూద్ అని విశ్వసించవలెను.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం గారి వాగ్దానము కన్న పూర్వము ఇస్లాం యొక్క పరిస్థితి చాలా దయనీయముగా ఉండేది. మరి కొన్ని సంవత్సరాలలో ఇస్లాం అంతరించి పోవునని ముసల్మానులలోని వివేక వంతులు, ప్రపంచ పరిస్థితుల పట్ల అవగాహన కల్గిన వారందరు భావిస్తుండిరి. వారు ఈ విషయము వైపు కూడ సంజ్ఞలు చేయసాగిరి. ఎందుకనగా క్రైస్తవులు చాలా వేగముగా ముస్లింలను మత భ్రష్టులను చేయుచుండిరి. ఒక శతాబ్ధంలోనే ఇస్లాం పూర్తిగా అంతరించి పోయేది. క్రైస్తవులతో ధార్మికముగా తలపడుటకు ముస్లిం సమాజం భయ బ్రాంతులకు గురి అవుచుండెను. నూతన ముస్లింల స్థితిని ప్రక్కకు పెట్టినను, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశస్తులమని చెప్పకునే సాదాత్ వర్గంలోని వేలాది మంది ఇస్లాంను వీడి క్రైస్తవ ధర్మమును స్వీకరించిరి. కేవలం వారు క్రైస్తవ ధర్మమును స్వీకరించడమే కాకుండా ఇస్లాంను గూర్చి , ఇస్లాంను స్థాపించిన ప్రవక్తకు వ్యతిరేకముగా ఎన్నో దుర్భర పదాలను వారి కర పత్రములో ప్రచురించ సాగిరి. అంతేగాకా ముసల్మానుల హృదయాలు నీరుగారునట్లు వేదికలపై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితంపై ఎంతో ధారుణంగా నిందలు వేయుచుండిరి. ప్రచార మైదానంలో ఎల్లప్పడు అపజయం చెందుతూ, చివరికి తన ధర్మమునైన కాపాడుకోవలెనని ప్రయత్నము చేస్తు, అందులో కూడ అపజయము పొంది ఒక నిర్జీవ ధర్మముగా చెప్పకోబడే హైందవ ధర్మము వారికి కూడ ధైర్యము వచ్చునంతగా ముసల్మానులు బలహీనులైనారు. అంతేగాకా వారిలోని ఒక వర్గముగా చెప్పకునే ఆర్యులు కేవలం ముసల్మానులను హిందువులుగా మార్చుటయే తమ లక్ష్యముగా ఎంచుకొని ముసల్మానులతో పోటి పడసాగిరి. అందుకు వారు ఒక ప్రణాళికను రూపొందించుకొని అందుకనుగుణంగా వారు నడుచుకోవడం ప్రారంభించిరి. ఈ దృశ్యం ఒక అనాధ శవాన్ని గ్రద్దలు పొడుచుకు తింటున్నట్లుగా, వాటికి భయపడుచూ వీరు ఆ శవం వద్దకు చేరుకోలేక పోవుచున్నట్లుగా, కాని ఆ గ్రద్దలు ఆ శవాన్ని ముక్కులతో పొడుస్తు, వెముకలపై కూర్చొని మాంసంను తింటున్నట్లుగా తలపిస్తున్నది. కొందరు ముస్లిం రచయితలు ఇస్లాం బోధనల వాస్తవికతను వెల్లడిస్తూ, ఇస్లాంకు సహాయంగా నిలుచుండుటకు బదులు, ఇస్లాం ధర్మములోని ఆదేశాలు ప్రాచీన కాలమునకు అనుగుణంగా ఉన్నాయని, కావున నేటి కాలానికి అనుగుణంగా లేనందున వాటిపై విమర్శలు చేయకూడదని అంగీకరించడం ప్రారంభించారు.

ఒకవైపు ఈ అంతర్గత నిరాశ, నిస్పృహలు ఉండగా, మరోవైపు బాహ్యముగా ఇతర ధర్మాల వారు దాడులు చేయుచున్న కాలంలో హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం ఇస్లాంను రక్షించుటకు కంకణం కట్టుకొనిరి. వారు చేసిన మొదటి దాడికే వ్యతిరేకుల తెలివి తేటలన్ని మటు మాయమైనవి. వారు అలైహిస్సలాం "బరాహీనే అహ్మదియ్య" అనే ఒక గ్రంధమును వ్రాసిరి. అందులో ఇస్లాం వైభవమును, సత్యతను ఆధారాలతో నిరూపించిరి. అంతేగాకుండా ఎవరైనా తమ ధర్మము నుండి కేవలం 5వ వంతు సత్య నిదర్శనాలను చూపినచో 10 వేల రూపాయల నగదు బహుమానము చెల్లించెదనని ఇస్లాం వ్యతిరేకులకు చాలెంజ్ కూడ చేసిరి. తమ శక్తి సామర్థ్యాలన్నింటిని కూడగట్టుకొన్ని ప్రయత్నించిన కూడ ఏ ఒక్క ఇస్లాం వ్యతిరేకి వారు అలైహిస్సలాం రచించిన గ్రంధమునకు సమాధానం ఇవ్వలేకపోయిరి. భారతదేశపు ఒక చివరి నుండి, మరో చివరి వరకు ఈ గ్రంధమును మించిన గ్రంధమును మరెవ్వరు రచించలేక పోయారని ప్రచారం కొనసాగెను. శత్రువులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయిరి. వాస్తముగా వారు ఇస్లాంతో పోటి పడుటకు ముందుకు రావడానికే కంపించు చుండిరి. లేకా ఈ వీరుని వీరత్వం ముందుకు అసత్య ధర్మములు వచ్చినచో ఎక్కడ ఆ వీరుడి ఖడ్గమునకు బలి అయిపోయెదమో అనే భయం వలన కూడ ఎవరు సాహసించ లేకపోయిరి.

అప్పటి వరకు వారు అలైహిస్సలాం మసీహ్‌గా ప్రకటన ఏమి చేయలేదు. ముస్లిం ప్రజలు వారి(అ) పట్ల విద్వేశంతో ఉండేవారు కాదు, అసుయా చెందేవారు కాదు. ఫలితముగా వేలది ముస్లింలు ఈ వ్యక్తే ఆ శతాబ్ధపు ధర్మ సంస్కర్తయని బహిరంగముగానే ప్రకటన చేయసాగిరి. అంతేగాకా ఆ కాలంలో దైవ జనుడిగా గుర్తింపు పొందిన లుధియానకు చెందిన ఒక పావనుడు వారి అలైహిస్సలాం ని గూర్చి ఈ విధముగా వ్రాసిరి:

హం మరీజోఁకి హై తుం హీ పూ నజర్
తుం మసీహా బనో ఖుదా కే లియే

అనగా మా అనారోగ్యుల దృష్టియంతయు నీవైపే గలదు- దైవ ప్రీతిని పొందుటకై నీవు మా కొరకు వైద్యుడివి కాగలవు.

ఈ గ్రంధమును రచించిన తరువాత వారు అలైహిస్సలాం ఇస్లాంను రక్షించుట కొరకు చేసిన ప్రయత్నమును చూసి శత్రువులు కూడ ఇస్లాం నిర్జీవమైన ధర్మము కాదని, సజీవమైన ధర్మమేనని స్వీకరించక తప్పలేదు. అంతేగాకా ఇస్లాం ధర్మము ముందు మన ధర్మము ఏ విధముగా పోటి పడగలదని వారు ఆవేధనను వ్యక్తం చేయుచుండిరి. అంతేగాకా ఆ కాలంలో ఇస్లాం ధర్మమే వారి వేటగా భావించిన ధార్మిక పండితులందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శిష్యులను చూసి పులులను చూసి గాడిదలు పారిపోయినట్లుగా వారి ధార్మిక పండితులు, అధికారులు పారి పో సాగిరి. అహ్మదీయులతో పోటి పడుటకు ఎవరికి కూడ ధైర్యం చాలేది కాదు. నేడు వారి అలైహిస్సలాం కృషి ఫలితముగానే ఇస్లాం ధర్మము ఇతర ధర్మాలపై విజయం సాధించినది. ఎందుకనగా ఆధారలతో కూడిన ఖడ్గం ఎంతో పదునైనది. వాస్తవానికి దాని కోత ఆలస్యంగా పడినకూడ దాని ప్రభావం చెరిగిపోలేనిది.

క్రైస్తవ ధర్మము గతంలో ప్రపంచమునంత చుట్టు ముట్టినట్లు నేడు కూడ చుట్టు ముట్టుచున్నదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. అదే విధముగా గతంలో ఉన్నట్లే నేడు కూడ అనేక ధర్మాల వారు ఉన్నారు. కాని ఆయా ధర్మాల వారికి చివరి గడియలు దగ్గర పడ్డాయనుటలో, వారి వెన్నుముక విరిగినదనుటలో కూడ ఎలాంటి అనుమానం లేదు. సాంప్రదాయానుకూలంగా నేడు ప్రజలు ఇస్లాంను స్వీకరించి బాహ్యముగా ఆయా ధర్మాల అంతిమ గడియలను బహిర్గతము చేయకున్నను, వాటి ప్రభావములు మాత్రం బహిర్గత మవుచున్నాయి.

వివేక వంతుడు విత్తనపు గింజను చూసే అంచన వేయగలడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆయా ధర్మాల వారిపై వారు తప్పించుకోలేని విధముగా దాడి చేసిరి. త్వరగానైన లేక ఆలస్యముగానైన మొత్తానికి వారు తప్పక ఒక శవం వలే ఇస్లాం ధర్మపు పాదాలపై పడిపోవుదురు. ఇతర ధర్మాలపై వారు చేసిన దాడి వలన వారు తప్పక నాశనమగుదురు.

## క్రైస్తవ ధర్మముతో పోటి

హజ్రత్ మసీహ్ సిలువపై మరణించి ప్రజల మోక్షం కోసం తన రక్తంను ధారబోసెను. ఆ తరువాత సజీవుడై ఆకాశంనకు వెళ్లి దైవాస్థానమునకు కుడివైపు కూర్చున్నాడనే అంశమే క్రైస్తవుల విజయ రహస్యం. వారి మరణంను గూర్చి ప్రకటించగానే జనుల హృదయాలలో అభిమానపు అల ఉప్పొంగి పోతుంది. మరల అతడు సజీవుడు కావడం, ఆకాశంపై గల దైవాస్థానమునకు కుడి వైపు కూర్చోవడం వంటివి ఏసు క్రీస్తు కీర్తి ప్రతిష్టలను పెంచు చున్నాయి. వారు అలైహిస్సలాం ఈ రెండు విషయాలను వారి ధార్మిక గ్రంధము ద్వారనే ఖండించి, చరిత్రననుసరించి మసీహ్ సిలువపై మరణించలేదని నిరూపించిరి. ఎందుకనగా సిలువపై ప్రజలు మూడు రోజుల వరకు సజీవంగానే ఉండేవారు. అలాంటప్పడు మసీహ్‌ని వారి ధార్మిక గ్రంధము ఆధారముగా కేవలం మూడు నుండి నాలుగు గంటల వరకే సిలువపై ఉంచినప్పడు ఎలా మరణించగలడు?. అంతేగాకా మసీహ్‌ని సిలువపై నుండి దింపునప్పడు బల్లెముతో పొడవగా ఉడుకు రక్తం దారలుగా కారసాగినది. (యొహనా అధ్యాయం 19: వాక్య 31-34) అట్టి పరిస్థితిలో ఒక శవం నుండి ఉడుకు రక్తం ఎలా దారలుగా కారును?. ఇవియే గాకా మసీహ్ తనను గూర్చి నేను సజీవంగానే సిలువపై నుండి వచ్చెదనని భవిష్యవాణి కూడ చేసుకొనెను. ఆ భవిష్యవాణి నేడు కూడ వారి గ్రంధములో గలదు. మసీహ్ ఇలా భవిష్యవాణి చేసిరి. ఈ కాలపు ప్రజలకు యూనుస్ ప్రవక్త చూపిన మహత్యంనే నేను చూపెదను. ఏ విధముగా వారు మూడు రోజులు చేప నోటిలో ఉండిరో, అదే విధముగా ఆదామ్ కుమారుడు కూడ మూడు రాత్రింభవళ్ళు సమాధిలో ఉండును. (మత్తయ13, 39-40). యూనుస్ ప్రవక్త సజీవంగానే చేప నోటిలోనికి వెళ్లి సజీవంగానే బయటకు వచ్చినట్లు అందరు ఏకీభవించుదురు. అదే విధముగా మసీహ్ కూడ సజీవంగానే సమాదిలోకి వెళ్లెను, మరల సజీవంగానే సమాది నుండి బయటకు వచ్చెను. ఎందుకనగా ఆధారాలన్ని బైబిల్ ప్రకారముగానే ఉన్నవి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి చూపిన నిదర్శనాన్ని వారు ఖండించలేకపోయారు. నేడు కూడ వారు ఎలాంటి సమాధానం లేక దిక్కుతోచని స్థితిలోనే ఉన్నారు. అందువలన మసీహ్ సిలువపై మరణించడం, ఇతరుల కొరకు తన రక్తంను చిందించడం వంటి సిద్ధాంతాలతో ప్రజలు క్రైస్తవ ధర్మము పట్ల ఆసక్తి చూపడమనేది అసత్యమని తేలిపోయినది. ఆ విధముగా వారి ఒక కాలు విరిగిపోయినది.

వారి రెండవ విగ్రహము మసీహ్ సజీవంగా ఆకాశముపైకి వెళ్లడం, దైవాస్థానమునకు కుడి ప్రక్కన కూర్చోవడం. ఈ రెండవ కాలును కూడ వారు అలైహిస్సలాం బైబిల్‌ను ఆధారం చేసుకొని విరగొట్టిరి. ఎందుకనగా బైబిల్‌లో వ్రాసినట్లుగా, నేను తప్పిపోయిన బని ఇస్రాయిల్ గొర్రెల కోసం వచ్చాను. (నాకు మరి కొన్ని గొర్రెలు కలవు, అవి ఇంకా ఈ మందలో కలువలేదు, వాటిని నేను వీటితో కలపాలి.) (యోహనా10:16) అని తెల్పినట్లుగా మసీహ్ సిలువపై నుండి క్రిందికి దించబడిన తరువాత ఆకాశంపైకి వెళ్లకుండా ఇరాన్, అఫ్ఘనిస్థాన్ మార్గాల ద్వారా భారతదేశమునకు చేరుకున్నారని వారు అలైహిస్సలాం బైబిల్ ద్వారనే నిరూపించిరి. అంతేగాకా బాబిల్ చక్రవర్తి బక్తె నసర్ కాలంలో బని ఇస్రాయిల్‌కు చెందిన 12 జాతులను బంధించి, అందులో 10 జాతుల వారిని అఫ్ఘనిస్థాన్ వైపునకు వెళ్లగొట్టినట్లుగా చరిత్రను ఆధారం చేసుకోని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యాన్ని బహిర్గతము చేసిరి. అందుకే మసీహ్ తన వాక్యము ప్రకారము అఫ్ఘనిస్తాన్ నుండి

కాశ్మీర్‌కు చేరుకోవడం అనివార్యము. తద్వారా తప్పిపోయిన గొర్రెలకు దైవ వాక్యములు వినిపించవలసి యుండును. ఒకవేళ వారు ఈ ప్రాంతమునకు రానిచో వారు స్వీకరించిన వాక్యము ప్రకారం వారి అవతరణ వృధాగా, వ్యర్ధమైనదిగా యుండును.

వారు అలైహిస్సలాం బైబిల్ సాక్ష్యలతో గాకా చరిత్ర, భూగోళ శాస్త్రముల ఆధారములతో వారి ప్రకటణ సత్యవంతమైనదని నిరూపించిరి. అదే విధముగా పురాతన మసీహ్ చరిత్రలను అనుసరించి హజ్రత్ మసీహ్ అనుచరులు భారతదేశం వచ్చేవారని, టిబెట్‌లో ఒక గ్రంధము పూర్తిగా బైబిల్ బోధనలను పోలి యున్నదని కూడ నిరూపించిరి. అందులో ఈసా యొక్క జీవిత చరిత్రకు సంబంధించిన ఆధారాలు ఎన్నో గలవు. దీని ద్వారా తెలియునది ఏమనగా ఈసా అలైహిస్సలాం తప్పకుండా ఆయా ప్రాంతాలకు వచ్చెను. అదే విధముగా అఫ్ఘనిస్థాన్ మరియు కశ్మీర్ ప్రాంతముల పరిసరాలను, వారి జీవన శైలిని, వారి పట్టణపు పేర్లను పరిశీలించినచో యూదులను తీసుక వచ్చి ఆయా ప్రాంతాలలో స్థిరపర్చినట్లు, చారిత్రక ఆధారాలతో నిరూపించిరి. కావున నేడు కశ్మీర్‌గా పిలువబడుచున్న కశీర్ యొక్క పురాతన పేరును పరిశీలించినచో (వాస్తవ భాష ప్రియుల ద్వారా తెలుయును)నేటి సిరియా దేశముగా పిలువబడుచున్న శామ్‌కు సమానముగా యున్నది. వాస్తవానికి శీర్ నేటి సిరియానే అందురు. అదే విధముగా కాబుల్ వంటి అఫ్ఘనిస్తాన్‌కు చెందిన పట్టణాల పేర్లను పరిశీలించినను అవి కూడ సిరియా దేశపు పట్టణపు పేర్లతో సమానముగా ఉండును. అంతేగాకా అఫ్ఘనిస్తాన్ మరియు కశ్మీర్ ప్రాంతములో నివసించే వారి కాళ్ళ మడమలు మరియు వారి రూపు రేఖలు బని ఇస్రాయిల్ సంతతికి చెందిన వారి వలే కనిపించును. కాని వీటినన్నింటిని మించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరిత్రను ఆధారం చేసుకొని మసీహ్ యొక్క సమాదిని కశ్మీర్‌లోని శ్రీనగర్ పట్టణమునకు చెందిన ఖానియార్ కాలనిలో ఉన్నదని కనుగొనిరి. కశ్మీర్ యొక్క పురాతన చరిత్రను పరిశీలించినచో ఇక్కడ ఒక అవతారుని సమాది యున్నదని, వారిని రాజ పుత్ర ప్రవక్తగా పిలిచే వారని తెలిసినది. కాని కశ్మీర్‌కు చెందిన పురాతన కాలము వృద్ధులు మాత్రం వారిని ఈసాగా పిలిచే వారని చెప్పకుంటారు.

వెుత్తానికి వివిధ శాఖల ద్వారా లభించిన ఆధారాలను పరిశీలించిన పిదప హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఈ నేలపైనే మరణించి, కాశ్మీర్‌లో సమాది గావించబడినట్లు నిరూపించిరి. త ద్వారా వారిని గూర్చి అల్లాహ్ తాలా చేసిన వాగ్దానము "వ అవ్ హైన హుమా ఇలా రబ్వతిన్ జాతి ఖరారిన్ వ మ ఈయిన్ (మోమినీన్: 51) అనగా మేము మసీహ్ మరియు అతని తల్లికి ఒక ఎత్తైన ప్రదేశములో నివాసము ఏర్పర్చితిమి. అందులో మైదానములు గలవు, మరియు అనేక చెలిమలు వెలువడు చుండును." పూర్తి అయినది. ఈ భావము కాశ్మీర్ ప్రాంతమునకు అనుకూలముగా ఉండును.

ఏది ఏమైనప్పటికిని మసీహ్ జీవితపు వాస్తవ స్థితిగతులు వారి మరణం వరకు కనుగొని, వారి సమాదిని కూడ అన్వేషించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మసీహ్ దైవత్వంపై చేసిన దండయాత్ర వలన మసీహ్ సిద్ధాంతములన్నియు ప్రళయ కాలం వరకు ఒక నిర్జీవ సిద్ధాంతముగా మిగిలి పోయినది. మరల ఆ మసీహ్ సిద్ధాంతాలు ఏనాటికి చిగురించకుండా వాటిని అంతం చేసిరి.

## అన్ని ధర్మాల వారికి ఒకే ఆయుధం

క్రైస్తవ ధర్మము రాజకీయముగా, విస్తృతస్థాయి పరంగా, ప్రచార పరంగా, విజ్ఞాన పరంగా నేటి కాలంలో ఇతర ధర్మాలపై ఆధిక్యతను కల్గి యున్నది. అందుకే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక ప్రత్యేక ఆయుధంను అనుగ్రహించెను. ఇతర ధర్మాల వారందరిని ఎదుర్కొనుటకు ఒకే ఆయుధమును అనుగ్రహించడం జరిగినది. ఆ ఆయుధం నుండి ఎవరు కూడ బయటపడలేరు. ఫలితముగా అన్ని మతాలను అనుసరించేవారు ఇస్లాం ధర్మపు వేటలో చిక్కుకున్నారు. ఆ ఆయుధం ఏమిటనగా అన్ని ధర్మాల అవతార పురుషలు చివరి కాలపు అవతార పురుషుని గూర్చి వారి వారి ధర్మ గ్రంధాలను కొన్ని సూచనలను పొందుపర్చారు. అందువలన ఆయా ధర్మాల వారందరు ఒక అవతార పురుషుని కొరకు లేదా సంస్కర్త కొరకు లేదా వారి వారి గ్రంధాలలో ఏ నామమున వారిని పిలువడం జరిగినదో వారందరు వారి కోసం ఎదురు చూడడం ప్రారంభించిరి. అంతేగాకా వారి అభివృద్ధి యంతయు వారితోనే ముడిబడి యున్నదని భావించసాగిరి. హిందువులలో కూడ భవిష్యవాణి గలదు. జర్తిష్ వారిలో కూడ భవిష్యవాణి గలదు. అదే విధముగా చిన్న చిన్న ఇతర ధర్మాల వారిలో కూడ భవిష్యవాణి గలదు. ఆ భవిష్యవాణిలో ఆ సంస్కర్త యొక్క కాలము కూడ తెలుపబడినది. అనగా ఆ కాలంలో వెలువడు కొన్ని చిహ్నాలను సూచన ప్రాయంగా తెలుపడమైనది. అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఆ భవిష్యవాణిలో ఉన్నవన్ని ఇంచు మించు ఒకే రకమైన పోలికలని తెలుపెను. ఒకవేళ కొన్ని భవిష్యవాణులలో ఇరత భవిష్యవాణుల కన్న అధిక సూచనలు ఉన్నచో అవి కూడ ఆ కాలముతోనే ముడిబడి యున్నవి. ఈ విధముగా ఆ అవతారులందరు, ప్రవక్తలందరు ఒకే కాలంలో రావలసి యుండెను.

కాని ఆ భవిష్యవాణులన్ని కొన్ని వేల సంవత్సరాల తరువాత నేటి కాలంలో పూర్తిగావడం, అవి మానవుని లేదా దెయ్యం కల్పితం కావని, అవన్నియు అల్లాహ్ తాలా నుండే విజ్ఞానమును పొంది తెలుపబడినవని నిర్ధారించడము జరిగినది. ఎందుకనగా ఫలా యుజ్‌హిర్ ఘైబిహి అహదా, ఇల్లా మనిర్తజా మిన్ రసూలిన్. (జిన్: 27-28) అని పవిత్ర ఖుర్‌ఆన్ తీర్మాణం చేస్తున్నది.

అంతేగాకుండా మరోవైపు వివిధ ధర్మాలకు చెందిన అవతారులు లేదా ప్రవక్తలు, సందేశహరులు ఒకే సమయంలో అవతరించి తమ, తమ ధర్మము వారిని ఇతర ధర్మాల వారిపై విజయము నొసంగునని విశ్వసించడం కూడ మన వివేకం నమ్మని సత్యము. ఈ విధానములో ఒక ధర్మమునకు మరొక ధర్మముపై విజయము చేకూర్చుటకు ప్రవక్తలందరు ఒకరితో మరొకరు పోరాడుతుంటారు. అదే విధముగా ఒకే సమయంలో ఒక ధర్మము మరో ధర్మముపై విజయం సాధించుట కూడ అసాధ్యం. కావున ఒకవైపు భవిష్యవాణులు దేవుని నుండే వెలువడినాయని, మరో వైపు వాటిని అనేకుల ఉనికితో అనుసంధానం చేస్తూ ఒత్తిడి, పీడనము జరుగుటకు కారణం చేస్తారనడం మానవ వివేకం అంగీకరించని విషయం. అందుకే వీటి ద్వారా తెలియు వాస్తవం ఏమిటనగా ఆ భవిష్యవాణులన్ని ఒకే వ్యక్తిని గూర్చి తెలుపబడినవని నిర్ధారణ అవుతుంది. ఇందులో దేవుని కోరిక ఏమిటనగా ముందుగా వివిధ ధర్మాల వారందరిని ఒక సంస్కర్త కోసం వేచిఉంచి, అతని అవతరణ తరువాత అతని నుండి ఇస్లాం ఘనతను, వైభవమును బహిర్గతపర్చి, ఆయా ధర్మాలను అనుసరించే వారందిరిని ఇస్లాంలో చేర్చి, ఇస్లాంకు ఇతర ధర్మాలపై విజయము చేకూర్చును. కావున మహ్దీ ఎవరో కాదు, అతడు కేవలం మసీహ్‌యే, కృష్ణుడు ఎవరో గారు, అతడు కూడ మసీహ్‌యే, అదే విధముగా జర్తిష్ వారి మేసోదర్ బహమి ఎవరో కాదు, అతడు మసీహ్, మహ్దీ మరియు శ్రీ కృష్ణుడు. అదే విధముగా ఇతర ధర్మాల వారు ఎదురు చూస్తున్న వాగ్దాత కూడ ఒక్కడే. మొత్తానికి అనేక నామములతో భవిష్యవాణి చేయడంలో గల అంతర్యము తమ ప్రవక్తల ద్వారా ఆ సంస్కర్త యొక్క నామమును ఆలకించి, వారి మాతృభాషలోనే అతని నామమును చూసి, రాబోవు వారు కూడ మన వాడేనని విశ్వసించాలి గాని, మరొకరని భావించకూడదు. చివరికి ఆ వాగ్దాత సంస్కర్త అవతరించిన పిదప, వారి కాలంలో ఈ భవిష్యవాణులన్ని పూర్తి కావడంను చూసి, ప్రకటణ చేసిన సంస్కర్తను విశ్వసిస్తూ, అతని సాక్ష్యము ప్రకారం ఇస్లాంను స్వీకరించాలి.

ఈ వివేక వంతమైన కార్యమునకు ఉదా॥ ఒక వ్యక్తి అనేక జాతుల వారిని పరస్పరం తగువు లాడుకోవడంను చూసి, వారందరు ఒక మూడవ వ్యక్తి ద్వార వారి తగువును పరిష్కరించుకోవాలని తన అభిప్రాయమును వెల్లడించగా, వారు తన మధ్యవర్తిని ఎన్నుకున్న తరువాత వారు ఎన్నుకున్న వ్యక్తులందరు ఒకే వ్యక్తి అని తెలిసినచో అతని తీర్మాణముతో అందరు శాంతింప బడుదురు.

మొత్తానికి అనేక ఇతర ధర్మాలలో చివరి కాలంలో రావలసిన వాగ్దాతను గూర్చి చేసిన భవిష్యవాణులన్ని ఈ కాలంలో పూర్తి అయినట్లుగా నిరూపించినచో, అదే విధముగా ఒకే సమయంలో ఎందరో వాగ్దాతలను గూర్చి, అది కూడ వారు సత్యాన్ని వ్యాపింపజేస్తూ, తన ధర్మము వారికి ఇతర ధర్మాల వారిపై విజయమును చేకూర్చుటకు ప్రయత్నించుట అసాధ్యం కాదని నిరూపించినచో, అదే విధముగా వాస్తవానికి వివిధ ధర్మాల వారందరు అనేక పేర్లతో ఒకే సంస్కర్త కోసం ఎదురు చూస్తున్నారని నిరూపించినచో, ఆ సంస్కర్త హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అని స్వీకరించెదరు. ఎందుకనగా ప్రవక్త ఒక జాతికోసం కేటాయించబడడు. దైవం కొరకు అతనిని అనుసరించే వారి కొరకు ప్రవక్త అవతరింపబడును. అందుకే అతనిని విశ్వసించే వివిధ జాతుల వారందరికి అతడు స్వంతం. వారితోనే అన్ని శుభములు గలవు. అన్ని ఎదుగుదలలు గలవు. వారిని అనుసరించడ మనగా ఇస్లాంను స్వీకరించడం లేదా మరో పదాలలో తెల్పినచో దాని భావము "భవిష్యవాణులను పూర్తి చేయుటకు అవతరించు వాగ్దాత కేవలం "లి యుజ్‌హిరహు అలా ద్దీని కుల్లిహీ" కొరకే అవతరించును. వారి ద్వారనే అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మమునకు ఇతర ధర్మాలపై విజయమును చేకూర్చును.

ఈ విధానం ఎంత ఉన్నతముగా ఉన్నదనగా దీనిని మించిన మరో మార్గమే లేదు. అన్ని ధర్మాలలో ఒక సంస్కర్తను గూర్చిన భవిష్యవాణి గలదు. వారి కోసం సూచించిన చిహ్నాలన్ని నేటి కాలంలో పూర్తి అయినాయి. అయినా కూడ ప్రకటణ చేసిన వారు ఒక్కరు కాకుండా మరెవరు ప్రకటణ చేసుకోలేదు. కావున తమ ధర్మములను వారు అసత్యమైనవిగా భావించుకొనుము. లేదా ఇస్లాం కొరకు వాగ్దానం చేయబడిన వాగ్దాత గూర్చియే మా గ్రంథాలలో కూడ తెలుపబడినదని అంగీకరించుము. వారిని విశ్వసించుము. ఈ రెండు మార్గాలు కాకుండ మరో మార్గము వివిధ ధర్మాలను అనుసరించు వారి కొరకు ఎక్కడ కనిపించడం లేదు. ఈ రెండు మార్గాల వలన ఇస్లాంకు విజయమే చేకూరును. ఎందుకనగా ఒకవేళ వారి ధర్మము అసత్యమైనదని ఆ ధర్మమును అనుసరించు వారు దానిని వీడిన యెడల కూడ ఇస్లాంకు విజయము చేకూరును. ఒకవేళ వారి ధర్మమును సత్యమైనదని నిరూపించుకోవడం కోసం అందులో పేర్కొనబడిన భవిష్యవాణుల ప్రకారం ఈ కాలంలో అవతరించిన వాగ్దాతను విశ్వసించినా కూడ ఇస్లాంయే విజయపథంలో ఉండును.

ఈ విధానం ఇతర ధార్మికులపైన ప్రభావం చూపడం ప్రారంభించగానే వారు ఇస్లాంను స్వీకరించకుండా ఉండలేరు. చివరికి ఇస్లాంయే ప్రపంచ నలుమూలలో కనిపించును. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవక్తల సాంప్రదాయం ప్రకారం విత్తనాలు విత్తడం జరిగినది. అవి వృక్షములుగా ఎదిగి తమ సమయంలోనే ఫలములను ఇచ్చును. ప్రపంచము ఆ వృక్షపు తీయని ఫలముల సువాసనను చూసి ఆరగించుటకు, మరియు చల్లని గాలిలో సేద తీరుటకు ఆ వృక్షము క్రిందికే చెరుకొనును. దాని నుండే ప్రయోజనమును పొందును. (దావతుల్ అమీర్, అన్వారుల్ ఉలూమ్, పుట 431-439)

✡✡

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

### ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాంతి

"మహోజ్వలమైన కాంతి మానవునికి ప్రసాదించబడినా మానవులందరిలో సర్వశ్రేష్టుడైన ముహమ్మద్‌కే ఆ కాంతి విశేషంగా అనుగ్రహింపబడింది. ఆ కాంతిని దేవదూతలు పంచుకోలేరు. నక్షత్రాలు పంచుకోలేవు. చంద్రునిలోను ఆ కాంతి లేదు. సూర్యునిలోనూ లేదు. సముద్రాలలోనూ లేదు. పద్మరాగాల్లో లేదు. నవకతాల్లో లేదు. ఇంద్రనీలాల్లో లేదు. మౌక్తికాల్లో లేదు. ఆకాశంలో, వేదభూమిలో వున్న పదార్థంలోనూ లేదు. అది సమగ్ర మానవునిలోనే వుంది. సమగ్రమైన రూపంలో వున్న ఆ మహా వ్యక్తిలో వుంది. ఆయన మన గురువు, యజమాని ముహమ్మద్. దేవునికి ప్రీతి పాత్రుడు. ప్రవక్తలందరిలో ప్రముఖుడు. అల్లాహ్ దృష్టిలో వున్నవాళ్ళందరికి నాయకుడు. అందుకే ఆ మహా కాంతి అతనికి ప్రసాదించబడినది. అదే విధంగా కొంత వరకు అతనితో పోలిన వారికి ఆ కాంతి దట్టమైనది. మన గురువు, యజమాని, నిరక్షరుడైన ప్రవక్త. సత్య స్వరూపుడు, సర్వ పరీక్షలలో నెగ్గిన ముహమ్మద్. (అతనికి శాంతి లభించుగాక)"

(రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 160,162 ఆయిన కమాలాతె ఇస్లాం)

### గర్వించదగ్గ విజయము ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు లభించినది

"నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎప్పుడు చూచినా వారి కంటే ఎక్కువ అదృష్టవంతులు, గర్వించదగ్గ వ్యక్తి మరెవరు లేరని నిరూపితమగును. ఎందుకనగా వారికి లభించినటువంటి విజయము మరెవరికి లభించలేదు. ప్రపంచ స్థితి నాశనమైన కాలంలో వారు అవతరించిరి. కుష్టు రోగి వలె ప్రపంచ స్థితి చెడిపోయి యుండెను. లక్షలాది మానవులను అల్లాహ్ ఆస్థానములో సాష్టాంగము చేయునట్లు చేసి, దైవ ఏకత్వముపై నిలిపిన తర్వాత వారు వీడ్కోలు పలికిరి. వారి పవిత్ర శక్తితో ఏ సందేశహరుని పవిత్ర శక్తి పోటీ పడే అవకాశము లేదు."

(అల్‌హకమ్ 24 ఫిబ్రవరి 1904)

### ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత శుభములు

"ఇమాముర్రసుల్‌ను అనుసరించనిదే గొప్ప స్థానములు లభించుననుట అటుంచితే నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తప్ప సన్మార్గపు అల్ప స్థానము కూడ మానవునికి లభించదని మా విశ్వాసము. మన నబీ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన, సంపూర్ణ ఆచరణ లేనిదే గర్వకారణమైన, పరిపూర్ణమైన ఏ గౌరవము, సామీప్యము లభించదు. మనకు లభించునది ప్రతిది ఛాయ, ఆధారముగా లభించును".

(ఇజాలయె ఔహామ్ భాగము ఒకటి సంపుటి 3 పుట 170)

"సహృదయముతో అల్లాహ్‌ను విశ్వసించి, అతని పవిత్ర గ్రంథమును ఆచారించి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత వహించిన వ్యక్తికి అల్లాహ్ అనంత శుభముల నుండి భాగము ప్రసాదించును. ఈ ప్రాపంచిక వరముల కంటే ఎంతో గొప్ప వరములు అతనికి అనుగ్రహించబడును. వాటిలో ఒకటి పాపముల క్షమాపణ కూడ గలదు. అతడు తిరిగి వచ్చి పశ్చాత్తాప పడినచో దేవుడు అతని పాపములను క్షమించును."

(అల్‌హకమ్ 22 సెప్టెంబర్ 1904)

### ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తమ అభిమానము

"ముస్లిం జాతి తమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ప్రాణాలర్పించుటకు సదా సిద్ధముగా నుండును. హజ్రత్ ముహమ్మద్ సల్లంను రేయింబవళ్ళు దూషించుచు తమ పత్రికలు, పుస్తకములు, కరపత్రాలలో కించపరిచే విధంగా వారి నామమును అతి దారుణమైన పదాలతో గుర్తించుచున్న వ్యక్తులతో కలిసియుండుట లేదా వారికి మిత్రులుగా నుండుట కంటే మరణించుటయే మేలని ముస్లిములు భావిస్తారు. ఇటువంటి వారు తమ జాతి పట్ల కూడ శ్రేయోభిలాషులు కారని గుర్తుంచుకొనుము. ఎందుకనగా వారు వారి మార్గములో ఆటకంము కలిగించెదరు. మేము విశపూరిత సర్పాలు, వన జంతువులతో సయోధ్య కుదుర్చుకొనగలము కాని దైవ ప్రవక్తల గౌరవముకు భంగము కలిగించే వారితో మేము సయోధ్య కుదర్చుకోలేము. దూషణ, అసభ్యపదాలతో విజయము లభించునని వారు భావించెదరు కాని విజయము ఆకాశము నుండి లభించును".

(వ్యాసము లాహౌర్ సభ,చశ్మ మారిఫత్ పేజి 14)

"మా సంస్థ సంక్షిప్త మూలము **లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహి**". మా అధినేత, మా మార్గదర్శకులు **హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం** ప్రవక్తల నాయకులు, దైవదూతలలో ఉత్తములు, ప్రపంచము కొరకు దయాసాగరునిగా ప్రభవించిరి. వారి స్వహస్తముతో ధర్మము సంపూర్ణమైనది. ఆ అనుగ్రహము పరిపూర్ణ దశకు చేరుకున్నది. ఈ మార్గమును అనుసరించి మానవుడు అల్లాహ్ తాలాను (దైవాన్ని) పొందవచ్చును."

(ఇజాలయె ఔహామ్)

✡✡✡

# పది బైఅత్ నిబంధనలు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**1.** సమాధి అయ్యే వరకు 'షిర్క్' (అల్లాహ్‌కు భాగస్వాములు చేయుట) నుండి దూరముగా నుందునని బైఅత్ చేసిన వాడు ప్రతిజ్ఞ చేయవలెను.

**2.** అబద్ధము, వ్యభిచారము, చెడుచూపు, ప్రతి దుష్కార్యము, దౌర్జన్యము, అన్యాయము, అవినీతి, ఉపద్రవము, ఎదురు తిరుగుదనము, ప్రతి వ్యసనము మొదలగు దుష్కార్యములకు దూరముండి కామోద్రేకాలకు లొంగక వుందును.

**3.** అల్లాహ్ అతని ప్రవక్త ఆదేశాల మేరకు క్రమబద్ధముగా ఐదు సమయముల ప్రార్థనలు (నమాజ్) సలుపును. సాధ్యమైనంత వరకు తహజ్జుద్ ప్రార్థన సలుపుటకు, నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ పంపుటకు, ప్రతి రోజు తమ పాపముల క్షమాపణ యాచించుటకు, సంసిద్ధుడై సహృదయముతో అల్లాహ్ వరములను స్మరించుచు, ప్రశంసించుచు, స్తుతించుచు ప్రతి రోజును గడుపును.

**4.** అల్లాహ్ ప్రాణులకు సాధారణముగా, ముస్లిములను ప్రత్యేకముగా కామోద్రేకములకు లోనై నాలుకతో గాని, చేతులతో గాని, మరే విధముగా గాని పీడించడు.

**5.** సుఃఖ దుఃఖములలో, ఇబ్బందులలో, సౌభాగ్యములో ఆపదలలో గాని, జీవిత ఒడుదొడుకులలో గాని, అల్లాహ్‌నే నమ్ముకొని అతని ఇష్టానుసారము జీవించును. అతని మార్గము నందు అవమానము, కష్ట నష్టములకు సిద్ధమైవుండి, ఆపదలు సంభవించినపుడు వెనుకాడక ముందుకు సాగును.

**6.** ఇస్లాం విరుద్ధ ఆచార వ్యవహారములకు దూరముగా నుండి పవిత్ర ఖురాన్ ఆదేశాలను పూర్తిగా పాటించును. అల్లాహ్ ప్రవక్త ఆదేశాలను తమ జీవిత సూత్రాలుగా చేసికొనును.

**7.** అహంకారము, గర్వమును పూర్తిగా వీడి, వినయ విధేయత, సత్ప్రవర్తన, సహనము దీనత్వమునవలంభించి జీవించును.

**8.** తమ ప్రాణము, సంతతి, సంపత్తి, ప్రీతి పాత్రుల కంటే ధర్మమును, ధర్మ గౌరవ మర్యాదలను ఎక్కువగా అభిమానించును.

**9.** అల్లాహ్ ప్రీతి కొరకు, అల్లాహ్ సృష్టించిన ప్రాణుల ఎడల సానుభూతి కలిగి వుండును. అల్లాహ్ ప్రసాదించిన బహుమతుల, శక్తుల ద్వారా సాధ్యమైనంత వరకు మానవాళికి లాభము చేకూర్చును.

**10.** కేవలము అల్లాహ్ ప్రీతి కొరకు నాతో సోదర భావము కలిగి మరణించు వరకు వినయ విధేయతను ప్రదర్శించును. ఈ బాంధవ్యము ఇతర బంధాలలో కానరాని విధముగా ఉన్నత స్థాయి నందుకొని వుండును.

**(ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్ – 12 జనవరి 1889 క్రీ.శ.)**